శ్రీ కె. వి. రెడ్డి (బోధన్):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తున్నాను. 1952 మొదటి ఎన్నికలలో పాల్గొని, బోధన్ కాన్‌స్టిట్యుయన్సీ నుండి అసెంబ్లీ సభ్యులుగా ఉన్న శాస్త్రిగారు, నిజామాబాదు కాన్‌స్టిట్యుయన్సీనుండి ఎన్నికైన దావర్ హుసేన్‌గారు మరణించటం నిజామాబాదు జిల్లాకు తీరని లోటని మనవిచేస్తున్నాను. దావర్ హుసేన్‌గారు కొన్ని మాసాల క్రిందట చనిపోయారు. శాస్త్రిగారు 4 రోజుల క్రిందట చనిపోయారు. వారి మరణం వల్ల నిజామాబాద్‌లో సాంఘిక సేవ కుంటుపడుతుంది. వారు ఇరువురు గత 20 సంవత్సరాలుగా నిజమాబాద్ జిల్లాలో కార్యకర్తలుగా ఉండి ఎంతో సంఘసేవ చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ సంస్థలో ఉండి కాంగ్రెస్ ఉద్యమాన్ని పైకి తీసుకువచ్చారు. శ్రీ చౌటపల్లి హనుమంతరెడ్డి, రుక్మారెడ్డి గారు, శాస్త్రిగారు 46,47 నుండి ఆ ప్రాంతంలో రాత్రింబగళ్ళు పనిచేసి రజాకార్ మూవ్‌మెంటు సమయంలో ప్రజలు భీతావహంచెందకుండా ప్రతివారం వారు జిల్లా అంతా పర్యటించేవారు. అటువంటి సేవచేసినటువంటి యోధులు యీ రోజు మన ఎదుట లేకపోవటంవల్ల ముఖ్యంగా నిజామాబాద్‌జిల్లాకు ఎంతో లోటని చెబుతున్నాను. శ్రీ దావర్ హుసేన్‌గారు 1962 లో వోడి పోయినప్పటికి వారి జీవితం చాలా నిరాడంబరమైనది. వారు పిల్లలను పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నప్పుడు—(వారు అంతకు ముందు నిజాంసుగర్ ఫాక్టరీకి లీగల్ ఎడ్వయిజర్‌గా ఉండేవారు) మన చీఫ్‌మినిస్టర్‌గారు మరల వారికి ఆ పోస్టు ఇప్పించి, కాంగ్రెస్ సంస్థలోనే పనిచేయవలసిందని ధైర్యం చెప్పారు. వారు పదేపదే చీఫ్‌మినిస్టర్‌ను కలిసి జిల్లా విషయాలు చెబుతూ ఎంతో ఉద్రేకంగా, సంస్థపైకి రావాలి, రాజకీయపరిస్థితులు చక్కపడాలి, అక్కడ ఉన్న కార్యకర్తలు కలిసిపనిచేయాలి అని చెబుతూ, మమ్ములను కలిసి సలహాలు ఇచ్చేవారు. వారు యీ రోజు మన సంస్థకు లేకుండా పోవటం దేశానికి, ఆ జిల్లాకు ఎంతో లోటని మనవిచేస్తున్నాను. శ్రీ శాస్త్రిగారు ఆ జిల్లాలో ఎంతో సేవ చేసినవారు. చాలా ఉత్సాహవంతులు. పట్టుదల గలవారు. 65 వ సంవత్సరముల వృద్ధాప్యంలోకూడ వారు చాలా ఉత్సాహంగా కార్యకర్తలనందరిని కలుసుకొనేవారు. కొన్ని సంవత్సరాలుగా సర్వోదయ ఉద్యమంలో ఉండి. ఇటీవల వారి ఆరోగ్యం సరిగా లేకపోవటంవల్ల ఇన్‌యాక్టివ్‌గా ఉన్నారు. వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తూ నేను చీఫ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Mr. Deputy Speaker:—I associate myself with the resolutions moved by the Leader of the House and the sentiments expressed by members. Sri Dawar Hussain had placed all his services at the disposal of the Congress at a time when the erstwhile Hyderabad State was in a disturbed condition and in distress. At a time when the name of the Congress could not be voiced amongst the people, these were the stalwarts who just came forward and without fear or favour worked for the upliftment of the masses through Congress organization. One can imagine the fate of these people during that Razakar period. With boldness they came forward and worked for the national cause. Had they not worked for Congress, anybody could imagine that their economic condition would have been hundred times better. As mentioned by my friend, the economic condition of Sri Dawar Hussain was such that he wanted some support of the Government even after his tenure as M.L.A. That was the condition. Stalwarts like him did not look for the economic progress of theirs, but looked more for the national upliftment of the country. His death was really a surprise to me. A few days before, I was with him at the National Relief to Unemployment Committee. He was quite hale and healthy. There was no sign of any such bad news coming overnight. As I said, a day or two before his death, he was associating with us in the delibrations of a committee of relief to unemployed and so sudden was the news which came to us one fine morning that he passed away by heart attack that we could not come to his rescue nor couldmedical aid save him. Any way, big stalwarts like this have left us just not to moan their loss but to think twice as to how we should emulate the line that they have left for us. So, along with others, I associate myself with the resolutions moved regarding Sri Dawar Hussain and Sri S.L. Sastri. I wish peace for their souls and request the members to stand for two minutes in silence in their memory.

The question is

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Dawar Hussain, foremr member of Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sorrow to the members of the bereaved family."

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri S.L. Shastri, ex-member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sorrow to the members of the bereaved family."

The resolutions were adopted *nem con* all members standing.

POINT OF INFORMATION

re: ENHACEMENT OF GENERAL PROVIDENT FUND CONTRIBUTION BY THE N.G. GOS.

(శ్రీ) పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, ఇప్పుడు గవర్నమెంటు ఒక G. O. Ms. No. 1089 Finance dated 24-7-65లో Provident fund at the rate of 9¼ % of the emoluments అన్నది ఇష్యూ చేసింది. ఇప్పుడు ఎన్.జి.ఓస్ కు

పెంచ్చించిన పే 8 రు. కంటె ఎక్కువ లేదు. కాని మొత్తం జీతంలో తొమ్మిది న్నర పర్సెంటు కంపల్సరీగా జి. పి. ఎఫ్ క్రింద కట్ చేస్తున్నారు. దానివల్ల ఇది బెనిఫిటుగా లేదని ఎన్. జి. ఒ లు ఆందోళన చేస్తున్నారు. దానిని గురించి ముఖ్యమంత్రిగారు ఏమైనా చెబుతారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారు ఆలోచిస్తారు; మీరు వారి ఎటెన్షనుకు తెండి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఈ విధంగా 8 రు. పెంచ్చించటంవల్ల 10,12 రు. కట్ చేస్తున్నారట. అందువల్ల అది వారికి చాలా కష్టంగా ఉంది.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Supply of English Text Books for IV, V and VI Classes

శ్రీ యన్. మోహనరావు (ఘనాపూర్) :— అధ్యక్షా, గవర్నమెంటు వారిచే **nationalize** చేయబడిన **text books** యింతవరకు వరంగల్ జిల్లాలో ముఖ్యంగా నరసంపేటలో అందించబడలేదు. **Schools** తెరిచి మూడు మాసాలు అయినప్పటికి అందించబడలేదు అంటే ఆ విద్యార్థుల యొక్క పరిస్థితి ఎంత దుర్భరంగా ఉన్నదో దీనిని బట్టి అర్థం అవుతున్నది. ఇప్పటికి 5,6 సార్లు హైదరాబాదు చుట్టూ తిరగడం, వారానికి 15 రోజులకు రమ్మని చెప్పడం జరుగుతున్నది గాని పుస్తకాలు supply కావడం జరగలేదు. వాళ్ళకు 10 % కమిషన్ యిస్తారట. ఈ 10 % 4,5 తడవలు తిరగడం వల్ల ఏరకంగాను సరిపోదు. Printing ఆలస్యం ఎందుకు జరుగుతోందో ప్రభుత్వం యిప్పటికైనా పరిశీలనచేసి ఆ press లో print కావడం సాధ్యం కాకపోయినట్లయితే వేరే press లో నైనా printing ఏర్పాట్లు చేసి సత్వరం అందించే ఏర్పాటుచేయడం కొరకు ప్రభుత్వం పూనుకోవలసి ఉంది. ఇప్పటికైనా జరిగినటువంటి ఆలస్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే వాళ్ళకు అందించేదానికి ఏర్పాటుచేస్తారని మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

Sri K. Brahmananda Reddy :—The English reader for class IV could not be finalize on account of certain doubts with reference to the language and the peculiar situation shown in the pictures to suit the graded vocabulary system adopted as the basis of book therein. Its publication has therefore been postponed. Instructions have been issued that the arrangements made for instruction for class IV during the year 1964-65 be continued for the year 1965-66 also. The schools have all been allowed to choose the material which they consider suitable for covering the syllabus prescribed by the department for class IV for the year 1965-66 also. On 27th July 1964 it was decided to nationalize inter alia English readers for classes V and VI in the year 1965-66. One year's time is required for preparation of manuscript together with illustrations and one year's time is necessary

for printing. The time is hardly sufficient for the purpose. The manuscripts were however supplied to the Text Book Press on 10th March 1965. It was estimated that about Rs. 23 lakhs of books English and Hindi, for classes V to VI have to be printed. The capacity of the press did not permit printing of these books. With a view to avoiding delay, the Directorate, Text Book Press, was permitted to get them printed in local outside presses. A part supply of the books ordered has been received and as the indents received are far in excess of the books received in the Text Book Press, it is proposed to release the books by 7-8-1965 and effect equitable distribution. As soon as the remaining copies are received, the indents will be complied with in full by the Andhra Pradesh Text Book Press.

re: RELEASE OF SRI P. SUNDARAYYA, M.L.A., ON HEALTH GROUNDS.

శ్రీ యన్. ప్రసాదరావు (ఖమ్మం) :— అధ్యక్షా, Defence of India Rules క్రింద సికింద్రాబాద్ జైలులో పెట్టబడిన సుందరయ్యగారు జులై నెల 23 తారీఖున blood vomitting జరగడం తరువాత వారిని Osmania General Hospital కు ఆ రోజు ఉదయమే తీసుకురావడము జరిగింది. ఆ మధ్యాహ్నం కొంత బాగానే ఉన్నప్పటికీ మళ్ళీ సాయంత్రం 7,8 గంటల సమయంలో vomitting జరగడం, పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో డాక్టర్లు, అక్కడ ఉన్న నిపుణులు అంతా ఎంతో శ్రద్ధతో దానిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని తెలిసిన తరువాత ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రిగారు బెంగుళూరులో ఉన్న సమయంలో ఆ రోజు రాత్రి మేము telegram కూడ పంపించాము. ఈ దృష్ట్యా వారికి తగు వైద్య సహాయం అందించడం కోసం వారిని వదలి పెట్టమని కోరాము. తెల్లవారి 15 రోజుల పెరోల్ మీద వదలి పెడుతున్నట్లుగా orders వచ్చినాయి. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత దానిపైన తుదినిర్ణయము చేస్తారని తెలుసుకోవడం జరిగింది. గతంలో gastnic ulcer తో బాధపడినందువల్ల మద్రాసులో ఒకసారి మాస్కోలో ఒకసారి operation జరిగిందని, ఈ సారి కూడ operation జరగవలసిన అవసరం ఉంటుందని తెలుస్తున్నది. ఈ పరిస్థితులలో ఆయనకు తగు వైద్య సహాయం అందాలి అంటే జైలులో నిర్బంధించబడి ఉన్న సమయంలో అది సాధ్యం కాకపోవచ్చు. ఆయనకు యిష్టం వచ్చినది గాని, లేకపోతే ఆయన స్నేహితులు, వారి పార్టీవారు ఏర్పాటుచేసేది అందుకోడానికి గాని సాధ్యం కాకపోవచ్చు. తరువాత మానసికంగా కూడ నిర్బంధంలో ఉండి అంత పెద్ద జబ్బును నయం చేయించుకోవడం గాని, operation చేయించుకోవడంగాని సరైనదికాదు. ఆరోగ్య కారణాల దృష్ట్యాను, సహజంగానే మానవత్వం దృష్ట్యా కూడ ఆయనను పూర్తి స్వేచ్ఛాపౌరుడిగా వదలిపెట్టి ఆయన జబ్బును నయం చేసుకోడానికి, operation తన యిష్టంవచ్చిన పద్ధతిలో చేయించుకోడానికి వైద్య నిపుణులు యిచ్చే సలహాలను పాటించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి వారిని వదలిపెట్టాలని

కోరుతున్నాము. ఈ సమయంలో ముఖ్యమంత్రిగారు దీనిని తగు సానుభూతితో ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా, తమకు తెలుసు. సుందరయ్యగారిని కేరళలో Tirchur District లో 30th December, 1964 న arrest చేయడం జరిగింది. తరువాత సికింద్రాబాద్ జైలుకు March 11 వ తేదీన తరలించడం జరిగింది. దురదృష్ట వశాత్తు మిత్రులు చెప్పినట్లు 23-7-1965 న కడుపులో నొప్పి, ఎబ్డొమిన్‌లో burning sensation తరువాత blood vomitting కారణాల వల్ల ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చేర్చడం జరిగింది. వారితో ఉన్నటువంటి శేషారెడ్డిగారిని—వారి బంధువు అనుకుంటాను, సుందరయ్యగారి వెంబడి ఉండి తగు జాగ్రత్త తీసుకోవలసిందనికూడ కోరినారు. వారు యిప్పుడు చెప్పినట్లు నేను బెంగుళూరులో ఉన్నరోజున ఉదయం 8, 8½ గంటలకు telegram వచ్చినది. వెంటనే మా Chief Secretary కి telephone లో చెప్పి పెరోల్ పైన విడుదలచేయమని నేను చెప్పడం జరిగింది. విడుదల చేసినారు. అదృష్ట వశాత్తు మన డాక్టర్లు, సూపరింటెంట్ పాయ్‌గారు అయితే ఏమి, నాయక్‌గారు అయితే ఏమి యింకా యితర స్నేహితులు మంచి శ్రద్ధ తీసుకోవడంవల్ల యిప్పుడు ఆరోగ్యం బాగానే ఉన్నది. నేను బెంగుళూరు నుంచి రాగానే చూచాను. మళ్ళీ నిన్న ఢిల్లీనుంచి రాగానే చూచాను. వారు కూడ మన డాక్టర్లు యిచ్చిన treatment తో చాల సంతృప్తి పడ్డారు. వారిలోకూడ చాల confidence ఉన్నదని మనవిచేశారు. ఇదివరకు చరిత్రనుబట్టి చూస్తే—యిదివరకు ఒకసారి ఏదో జరగడం, మాస్కో వెళ్ళడం, 5, 6 మాసాలు అక్కడ ఉండడం, treatment జరగడం మీ అందరికి తెలిసినటువంటి విషయం. అందుకని వారు ఎక్కడికిపోవాలన్నా అవకాశం యివ్వాలని మేము అనుకుంటున్నాము. ఏదో ఒకటి రెండుదేశాలు తప్ప మాస్కో వెళ్ళనివ్వండి, ఇంగ్లండు వెళ్ళనివ్వండి మాకేమి ఆక్షేపణ లేదు. అదే నేను వారికి మనవి చేసినాను. దానికి సదుపాయాలు కలుగజేస్తాము అని కూడ మనవిచేసినాను. నిన్ననే నేను హోమ్‌మినిష్టర్ నందాగారితోకూడ మాట్లాడినాను. వారి ఆరోగ్యం కోలుకొనేంతవరకు, ఎంతవరకు పెరోల్ యివ్వాలన్నా ఆక్షేపణలేదు. వేరే release అనేది ఆలోచించదగిన విషయం. బహుశః 5, 6 రోజులలో ఏదైన తీర్మానం చేయడానికి అవకాశం ఉంటుందేమో అనుకుంటున్నాను. ఏమైనప్పటికీ వారి ఆరోగ్యాన్ని. పరిస్థితిని బాగుచేసుకోడానికి, వారు ఎక్కడికి వెళ్ళి చికిత్సపొందాలన్నా ఏమీ ఆటంకాలు లేవనికూడ నేను మనవిచేస్తున్నాను. వారి పార్టీవారు మాస్కో వెళ్ళాలని నిర్ణయించినట్లు నాతో సుందరయ్యగారు మనవి చేశారు. చాల సంతోషం. కేంద్రప్రభుత్వంవారు Russian Embassy వారితోకూడ మాట్లాడవలసిన అవసరం ఉంటుంది. తగు శ్రద్ధ తీసుకుంటున్నామని నేను మనవిచేస్తున్నాను.

Re:—PLIGHT OF DISTRICT CENTRAL LIBRARIANS.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అధ్యక్షా, ఇప్పుడు డిస్ట్రిక్టు సెంట్రల్ లైబ్రరీస్ వున్నవి. లైబ్రేరియన్స్ వున్నారు. రీజినల్ లైబ్రేరియన్స్ వున్నారు. మిగిలిన కాలేజి లైబ్రేరియన్స్ వున్నారు. వీరందరికి కావలసిన క్వాలిఫికేషన్స్ ఒకటే. ఆ మోస్తరుగానే రిక్రూట్‌మెంటు కూడా జరుగుతున్నది. కాని, ఏ కారణంచేతనో డిస్ట్రిక్టు లైబ్రేరియన్స్ గవర్నమెంటు సర్వెంట్సుగా ట్రీట్ చేయబడడంలేదు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ వీరినికూడా గవర్నమెంటు సర్వెంట్సుగా ట్రీట్ చేసి, వీరికి సవ్యంగా రావలసిన ప్రమోషన్స్ యివ్వాలని రికమెండ్ చేసివున్నాడు. కాని, గవర్నమెంటు నెగటివ్‌గా చేసినది. డిస్కషన్ వచ్చినప్పుడు, మంత్రిగారు, వారు తప్పకుండా గవర్నమెంటు సర్వెంట్సు అని హౌస్‌లో చెప్పారు. కాని, గవర్నమెంటు ఆర్డర్‌లో మాత్రం 'లేదు' అన్నారు. ఆ కారణంచేత, వారికి ఆరేడు ఏళ్లు జూనియర్స్‌గా వున్న కాలేజి లైబ్రేరియన్స్ గాని, రీజినల్ లైబ్రేరియన్స్‌గాని హెచ్చు ప్రమోషన్స్ వస్తున్నవి. వీరు వారి కంటే సీనియర్సు అయినప్పటికి, గవర్నమెంటు సర్వెంట్సు క్రింద ట్రీట్ చేయబడకపోవడంచేత వారికి ప్రమోషన్స్‌యేగాక, మెడికల్ ఫెసిలిటీస్‌గాని, ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్‌గాని ఏమి పొందలేకపోతున్నారు. ఇదివరకు మంత్రిగారు వారు గవర్నమెంటు సర్వెంట్సు అని చెప్పారు. కాని ఆర్డర్‌లో మాత్రం లేదు అన్నారు. అందుచేత, యీ అసందిగ్ధపరిస్థితి సందిగ్ధావస్థను తొలగించి, వారిని కూడా గవర్నమెంటు సర్వెంట్సుగా ట్రీట్‌చేసి, వారికి రావలసిన ప్రమోషన్స్ నిమిత్తం వారి సీనియారిటీ ఫిక్స్‌చేసి, వారికి న్యాయంగా రావలసిన ఫెసిలిటీస్ కల్పించే నిమిత్తం యీ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ఈ కాల్ఎటెన్షన్ మోషన్ రూపంగా తీసుకువస్తున్నాను. వారి గ్రేడ్సుకూడా మార్చేశారు. కాలేజి లైబ్రేరియన్స్‌కు 200 నుండి 500 వరకు వుంటే, వీరికి 125 నుండి 200 వరకు మాత్రమే వున్నది. రెస్పాన్సిబులిటీస్ వారికంటే వీరికే హెచ్చు. డిస్ట్రిక్టులో అనేకమైన లైబ్రరీస్ వుంటాయి. 300, 400 వరకు వుంటాయి. వాటన్నింటిని చూడవలసి ఉంటుంది. రీజినల్ లైబ్రరీస్, కాలేజి లైబ్రరీస్‌లో ఆ లైబ్రేరియన్స్ అక్కడ కూర్చునే పని చేయవలసివుంటుంది. వారికి అలాగాక, వీరికంటే రెస్పాన్సిబులిటీస్ హెచ్చుగా ఉంటాయి. అందువలన, ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలోకి తీసుకుని, వీరినికూడా గవర్నమెంటు సర్వెంట్సుగా, లైబ్రరీ సర్వీస్ క్రియేట్‌చేసి, వారికి రావలసిన ప్రమోషన్స్ యివ్వవలసినదిగా కోరుతున్నాను. లైబ్రరీ సర్వీస్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఒక డైరెక్టర్‌ను వేయాలని ఆక్టులో వుంది. ఇప్పుడు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌ను ఎక్స్‌అఫిషియో డైరెక్టర్‌గా వేశారు. వారు వీరిని గవర్నమెంటు సర్వెంట్సుగా ట్రీట్ చేయాలని రికమెండ్ చేశారు. కాని, గవర్నమెంటు ఏ కారణంచేతనో దానిని నెగటివ్ చేశారు. హౌస్‌లో మంత్రిగారు చెప్పినదానికి వ్యతిరేకంగా జరుగుతున్నది. కనుక, యీ విషయాన్ని పునఃపరిశీలన చేయవలసినదిగా, వారికి రావలసిన ప్రమోషన్స్, స్కేల్సు రెస్టోర్ చేయవలసినదిగా నా ప్రార్థన.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ సందర్భంలో తమ నోటీసుకు ఒక విషయం తీసుకురావాలి. ఈ బిల్లు చర్చకు వచ్చినప్పుడు వీరిని తప్పకుండా గవర్నమెంటు సర్వెంట్సుగా ట్రీట్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. కాగితంలో వుండడమేగాని, ఆచరణలోకి రావడంలేదు. అప్పుడు పి. వి. నరసింహారావుగారు ఉన్నారు. "They will be treated as Government Servants" అని అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌లో చూస్తే ఉంటుంది. అందువలన, వారిని గవర్నమెంటు సర్వెంట్సుగా ట్రీట్ చేసి, తక్కిన ఫెసిలిటీస్ యివ్వవలసినదిగా తమదృష్టికి తీసుకువస్తున్నాను.

Sri K. Brahmananda Reddy :—Under section 10 (2) (*b*) of the A.P.P.L. Act, 1960, the District Central Librarian has become the Secretary of the L.L.A. concerned. Similarly, under Section 10 (1) (*e*) of the Act, the City Central Librarian has become the Secretary of the L.L.A. of the twin cities of Hyderabad and Secunderabad. The staff under L.L.A. including the Distirct Central Librarians are the employees of the L.L.As., and they are not Government servants. There is no provision in the A.P.P.L. Act of 1960 to treat the District Central Librarians as Government servants. Hence, there is no point to state that juniors in Government libraries have been promoted to higher posts. The scale of 125-5-160-7½-220 was sanctioned for the librarians to work in libraries of Government colleges, in G.O. Ms 426, Education, dated 15-11-1961. That is the D.A. merged scale. The same scale of pay was adopted to the District Central librarians also. It may be mentioned that there are no separate posts of secretaries to L.L.As. in the State. By virtue of Section 10 (2) (*f*) of the Act, the District Central Librarians have become Secretaries o the L.L.As. concerned. The scale of pay of librarians in Government Colleges have been revised from 125-220 to 200-500 just a week back in G.O. Ms. 2031, Education, dated 22-7-1965 subject to the following :

(1) The existing graduate librarians in the scale of pay of 125-220 be allowed the scale of 200-500, prescribing a minimum period of 5 years as approved probationers or permanent libarians whose services are regularised or who have been recruited for regular appointments so far as Government channels are concerned.

(2) For future persons, 200-500 who possess the qualifications prescribed for the post of librarians in the Lecturer's grade of University Grants Commission. This revision is done on the proposal of the University Grants Commission as the Commission shall bear 60 per cent of the increased expenditure. The revised scale of pay is brought into effect from the date of the G.O. The question of revision of scales of pay to the District Central Librarians and Deputy Librarians from 125-200 to 250-500 and from 125-220 to 180-400 as proposed by the D.P.L. have been examined in consultation with the Financial Adviser. In November 1964, the Financial Adviser suggested among others that it would be premature to take up the pay revision question o this category of employees alone by piecemeal and he advised to tak

up the issue after constituting the Pay Commission by the Government. It was examined again and the aboe file was sent to the F.A. (Education) to agree to the proposal. F.P. (Education), after discussing has agreed with him that unless the nature of the service of the employees is decided it is not desirable to consider the qeustion ofbringing. them on par with Government servants in regard to the scales of pay Since the Act of 1960 has been amended suitably enabling the Government to frame service rules to the employees under L.L.As. the Financial Adviser suggested that action may be taken to finalise the rules before considering the revision of scales of pay. The question of revision of scales to the District Central Librarians may be taken up after finalising the rules for them. The D.P.L. has submitted draft rules in June for the District Central Librariams and Deputy Libraians proposing to treat them as Government servants and further staff in L.L.As. as the employees of the L.L.As. As already mentione dabove, there is no provision in the Act to treat the employees of L.L.As. as Government servants. The draft rules received from D.P.L. for the librarians under L.L.As. are separately under consideratin and it is proposed to treat them as employees of L.L.As. The Act as amended empowers the Go ernment only to constitute library service for L.L.As. in the Stace and frame service rules as laid down in the Act. The entire cost of the staff is no doubut of the concerned L.L.A. but as the financial resources of the District L.L.As. in Telangana are not sound, special grant of Rs. 2 lakhsis sanctioued for them for maintenance of libraries.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అధ్యక్షా, వారి అటెన్షన్ డ్రా చేస్తాను. వాదించడంకోసం కాదు. వారు తమ డిపార్టుమెంటు వ్రాసినదిచెప్పారు. నేను పునఃపరిశీలన చేయమన్నాను. 4 జులై 64 ప్రొసీడింగ్సు పేజి 541 చూస్తే మంత్రిగారు ఏమిచెప్పారో తెలుస్తుంది. '....లైబ్రరి సర్వీస్ అయినప్పటికి, గవర్నమెంటు క్రిందకు వస్తుంది....వావిలాల గోపాలకృష్ణయ్యగారు యిప్పుడు రైజ్ చేసినట్లుగానే అప్పుడుకూడా రైజ్ చేశారు. మంత్రిగారు లైబ్రరి సర్వీస్ అయినప్పటికి, గవర్నమెంటు సర్వీస్ క్రిందకు వస్తుందని చెప్పారు. డిపార్టుమెంటు వచ్చి మినిస్టర్‌గారిని ఓవర్‌రూల్ చేస్తే ఎలా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అదికూడా ఒకసారి తనిఖీచేస్తాం. వారు ఏ ప్రశ్నకు, ఏ సందర్భంలో చెప్పారో చూస్తాం. They are taking down. They will examine it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు చదివినదానిని తరువాత అమెండు చేశారు.

Section 19-A. "Notwithstanding anything in this Act., Government may, by notification, constitute a library service for the Local Library Authorities for the State and appoint to the service such category of librarians as may be prescribed...." రూల్సు ప్రిస్క్రయిబ్ చేయునుని అన్నారు. అందువలన గవర్నమెంటు సర్వెంట్సుకాదు అనడానికి వీల్లేదు. ఆ విషయంకూడా గుర్తుంచుకోవలసినదిగా చెబుతున్నాను.

re : Granting of Stipends and free Boarding and Lodging Arrangements to Students from Burma.

శ్రీ పి. శ్యామసుందర రావు (ఆచంట) :— అధ్యక్షా, బర్మానుంచి వచ్చిన కాందిశీకులు, యితరచోట్లనుండి వచ్చిన కాందిశీకుల బిడ్డలు, స్కూల్సులో చేర్చుకున్నవారికి, అక్కడ చదువుకొనడానికిగాని, వుంచడానికి గాని తగిన ఏర్పాట్లులేక చాలా యిబ్బందులకు లోనవుతున్నారు. ఇక్కడ మన హైదరాబాదులోని ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్‌లో చదువుతున్నారు. ఇతర దేశాలనుండి వచ్చిన వారవడంవలన వారికి యిక్కడ యిళ్లులేవు, పోషించేవారులేరు. ఈ యిన్‌స్టిట్యూట్‌లో చదువుతున్న మిలిటరీవారియొక్క బిడ్డలకుగాని, లేక స్వర్ణకారుల బిడ్డలకుగాని ప్రత్యేకమైన భృతి యిచ్చి సదుపాయం చేయడం జరిగింది.

ఈ దేశంలోవున్నటువంటి మిలిటరీవారి బిడ్డలకు, స్వర్ణకారుల బిడ్డలకు ప్రత్యేకమైన సదుపాయం చేసినప్పుడు ఏ దేశంనుంచోవచ్చి నిరాధారులుగావున్న కాందిశీకుల బిడ్డలకు ప్రత్యేక భృతి అయినా యివ్వాలి, లేదా వారు వుండడం కోసం హాస్టలు, భోజనసదుపాయం మున్నగు ఏర్పాట్లయినా చేయాలి. మల్లేపల్లిలో ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్ వున్నది. అక్కడ హాస్టలు, భోజన సదుపాయం ఏమీలేదు. బర్మానుంచి ఎవేక్యూస్‌గా వచ్చి అందులో చదువుతున్నవారున్నారు. వారికి హాస్టలు, భోజనవసతులుగాని లేక ప్రత్యేక భృతికాని యివ్వకపోతే ఒకటిన్నర సంవత్సరాల కోర్సు ఎట్లా పూర్తిచేయగలుగుతారు ? ప్రభుత్వం దీనినిగురించి ప్రత్యేకంగా పరిశీలించాలని కోరుతున్నాను.

Sri P. V. Narasimha Rao :—Free accommodation and stipend is provided for 33½ per cent of the I. T. I. trainees on poverty cum merit basis but the trainees in the hostel have to make their own arrangements for food. As far as the Government is aware, there is only one Burmese evacuee undergoing training in I. T. I. He was admitted to the I. T. I. Hyderabad for the session commencing on 1-2-65 and was provided with free lodging; on the poverty cum merit basis, he has also been admitted to stipend.

re : Non-admission of student evacuees from Burma in the schools of the State.

శ్రీ పి. వి. రమణ (కొండకర్ల) :— అధ్యక్షా, బర్మానుంచి మనదేశం చాలమంది కాందిశీకులు వస్తున్నారు. వారిలో స్టూడెంట్స్‌కూడ వున్నారు. బర్మాదేశంలో వారు చదువుతున్న స్కూల్‌నుంచి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్స్ తెస్తున్నారు. ఆ సర్టిఫికేట్స్‌మీద యిక్కడ దానికి యీక్వలెంట్ ఏ క్లాసు అవుతుందో, ఏ క్లాసులో చేర్చుకోవాలో ప్రభుత్వం ఇంతవరకు ఇన్‌స్ట్రక్షన్స్ జారీ చేయలేదు. ప్రతి స్టూడెంటుకూడ డి. ఇ. ఒ. దగ్గరకు వెళ్ళి వ్రాయించుకోవలసి వస్తోంది. వారిని ఎగ్జామిన్ చేసిమాత్రమే జాయిన్ చేసుకుంటున్నారు, బాగానే వుంది. తగిన జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్ లేకపోవడంవల్ల ప్రతి స్టూడెంటుకూడ

డి. ఇ. ఒ. దగ్గరకు వెళ్ళి తెస్తేనేకాని హెడ్‌మాస్టర్స్ ఎగ్జామిన్‌చేసి జాయిన్ చేసుకోడానికి వీలులేకపోతోంది. అందుచేత ప్రత్యేకంగా ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వవలసిన అవసరం వుంది,

Sri P. V. Narasimha Rao :—Sir, the Director of Public Instruction has issued general instuctions to all the inspecting officers of the Department in his Proceedings R. C. 336 dated 30-7-65 to permit admission of such children in primary and secondary schools in the State into classes to which they are found fit after conducting a suitable test, without insisting on the production of transfer certificates etc., for getting them evaluated by the D. P. I.

re : Condition of the Chalivagu Project.

శ్రీ ఎన్. మోహనరావు :— అధ్యక్షా, ఈ ప్రాజెక్టు 1960 లో ప్రారంభించబడి 1963 లో పూర్తిచేయడం జరిగింది. దీనికి దాదాపు 60 లక్షలు ఎస్టిమేటుచేస్తే 40 లక్షలే ఖర్చుచేశారు, వరంగల్ జిల్లాలో యిది ఒకేఒక ప్రాజెక్టు. దీనిని యిద్దరు కాంట్రాక్టరులకు యిచ్చారు. ఒకరు 20 చైన్స్ ఇంకొకరు 30 చైన్స్ కంప్లీట్‌చేశారు. ఒకరికి 33 పర్సెంట్ పర్ యూనిట్ యిచ్చారు, రెండవ కంట్రాక్టరుకు వంద పర్సెంటు యిచ్చారు. వంద పర్సెంటు యిచ్చి కట్టించినది ఇప్పుడు తెగిపోతున్నది, మొన్నటి ఖారీవర్షాలకు తెగే ప్రమాదంవస్తే గండిపెట్టారు. ఇప్పుడు వర్షాలు లేవు కాబట్టి ఆగింది. రేపు పెద్ద వర్షాలువస్తే పూర్తిగా తెగిపోయే ప్రమాదం వుంది. తెగితే, నాలుగు గ్రామాలు పూర్తిగా ధ్వంసం అవుతాయి కాబట్టి మంత్రిగారు వెంటనే ఆ గ్రామాలను కాపాడడంతోపాటు యిది కట్టినవారిని—ఆ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు గురించి యీ సభా సభ్యులు యతిరాజారావుగారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తేకూడ—వారిని ఎస్. ఇ. గా ప్రమోట్ చేశారు. ఇంత సీరియస్ కంప్లయింట్ వున్నప్పుడు, ఆ ప్రాజెక్టు యింత దుర్దశలో వున్నప్పుడు విచారించి తగినచర్య తీసుకొని క్రింది ప్రజానీకానికి తగిన రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ సి. వాసుదేవరెడ్డి (హసన్‌పర్తి) :— అధ్యక్షా ఈ ప్రాజెక్టు రెండు మూడు సంవత్సరాలకంటె ఎక్కువ వుండదని నేను జనరల్ డిస్కషనులోకూడ చెప్పాను. అసలు ఆ ప్రాజెక్టు కట్టడంలోనే పొరపాటు జరుగుతున్నాయని, ఆ కంట్రాక్టరుకు పని కల్పించడంకోసం ఈ ప్రాజెక్టు కట్టబడ్డదా అని అనుమానం కూడ వుంది. ఇది పొలిటికల్ ప్రాజెక్టు అని అప్పుడే చెప్పబడింది. దీనిక్రింద దాదాపు మూడువేల ఎకరాలు మునిగితే మూడువేల ఎకరాలకంటె పారేదిలేదు. పోనీ ప్రాజెక్టు పేరుతో మూడువేల ఎకరాలు సాగవుతాయి అంటే ఆ ప్రాజెక్టు కూడ యీసారి వుండే పరిస్థితిలేదు. మొన్న ఇంకొక 25 నిమిషాలు వర్షం పడితే ఆ ప్రాజెక్టుతోసహా 5-6 ఊళ్ళు నామరూపాలులేకుండా ధ్వంసం

అయిపోయేవి. ఆ ప్రాజెక్టు డిజైనుకోసం—18 అంగుళాల రాళ్లు పెట్టాలంటే 9 అంగుళాల రాళ్లే వేశారు. ఇప్పుడు మొత్తం ప్రాజెక్టు త్రవ్వినా 18 అంగుళాల రాళ్లు కనపడవు. సిమెంటుతో కట్టినట్లు బిల్ రికార్డు చేసి పైసలు తీసుకున్నారు కాని ఎక్కడా సిమెంటులేదు, సున్నం ఉపయోగించబడింది. పూర్తిగా ఎంక్వయిరీ చేయించి ఆ ప్రాజెక్టు స్థిరంగా వుండేటట్లు చేయాలని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, మన ప్రాజెక్టుల చరిత్ర యీవిధంగానే వస్తున్నది. డెంకాడ ప్రాజెక్టు లక్షల రూపాయల ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయింది. ఇది, 1963లో పూర్తిచేశారు. కొంత ప్రభుత్వం కట్టింది, మిగిలినది ఇద్దరు కంట్రాక్టరులకు యిచ్చారు. ఒకరికి ఒకటిన్నర అడుగుల రాళ్లువేయాలంటే 9 అంగుళాల రాళ్లేవేశారు. ప్రవాహం వచ్చి కొట్టుకుపోతుంటే యిసుకబస్తాలుతెచ్చి ప్రొటెక్ట్ చేయడంవల్ల అది రక్షింపబడింది. ఇక ఏమాత్రం ఎక్కువ వర్షం వచ్చినా అది కొట్టుకుపోతుంది. ఇప్పుడు చెప్పడమే కాదు, అక్కడివారంతాకూడ చెబుతున్నారు. అంతమంది నోటీసుకు తెచ్చారు. ఎస్. ఇ. కి. సి. ఇ. కి కూడ చెప్పారు. అప్పటి ఎస్. ఇ., ఇప్పుడు ఛీఫ్ ఇంజనీర్ అయ్యారు. అప్పుడు ఎందువల్ల శ్రద్ధతీసుకోలేదు? క్రింద పదివేల జనాభాకు సంబంధించిన 5 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదంవుంది. 2 వేల ఎకరాలు సాగు కావాలి. ఆ కంట్రాక్టరుకు వందపర్సంట్ యిచ్చారు. అతనిమీద చర్యతీసుకుంటారా? ఆ ఆఫీసరులమీద చర్యతీసుకుంటారా? లేకపోతే ప్రత్యేకంగా ఒక ఇంజనీరుచు ఎంక్వయిరీ చేయడానికి, మొత్తం డిఫెక్ట్సు తెలుసుకోడానికి ఆలోచన చేస్తారా? ఏమైనా రాబోయే ప్రమాదంనుంచి రక్షించడానికి ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—అధ్యక్షా, చాలివాగు ప్రాజెక్టు 33.4 లక్షల ఖర్చుతో 1960 లో శాంక్షను చేయబడి 1963 వ సంవత్సరంలో పూర్తికాబడింది. హానుమకొండ రోడ్డులో 16 వ మైలులో తూర్పున మూడు మైళ్ల దూరంలో వుంది. దీనిక్రింద 2,100 ఎకరాల ఆబి, 750 ఎకరాల తాబి సాగవుతుంది. కాచ్ మెంట్ ఏరియాలో 14 నుంచి 19 వ తేదివరకు కుంభవర్షం కురిసింది. 14 వ తేదీన 4 అంగుళాలు, 15 వ తేదీన 5 అంగుళాలు, 16 వ తేదీన ఐదున్నర అంగుళాలు వర్షం కురిసి. 16 వ తేదీనుంచి 19 వరకు జాస్తిగా లేకపోయినా వర్షం కురుస్తూనేవుంది. ఆ వర్షంవల్ల 20 వ తారీఖు వేకువజామున 5.30 గంటలకు అమితవేగంగా ప్రవాహం వచ్చింది. ఆ ప్రాజెక్టుయొక్క 'వియర్' 48,300 క్యూసెక్కులకు తయారుచేయబడి కట్టింది. ఆ దినం 58,600 క్యూసెక్కులు నాలుగు అడుగుల ఎత్తున ప్రవహించింది. అందువల్ల పైన rivetment జారడం, కట్టక్రింద కోసుకోడం జరిగింది. దైవవశాత్తు వర్షము నిలిచిపోబట్టి ఆపగలిగాము. Rivetment అంతా చక్క చేసారు. కోసుకుపోయిన భాగాలలో sand bags వేశాము. వియర్ కు maximum water 58,800 క్యూసెక్కులు వచ్చింది

కాబట్టి about 60,000 క్యూసెక్కులు పట్టేటట్లు 'వియర్' shutter పెట్టి వెడల్పుచేయడానికి ప్రయత్నంచేస్తున్నారు. దానినిగురించి తగుశ్రద్ధ ప్రభుత్వం తీసుకుంటోంది అని మనవిచేస్తున్నాను.

re:—Witholding of certain percent of loan amount by the cooperative Central Bank, Vizianagaram and the difficulties of ryots to obtain loans.

శ్రీ పి. వి. రమణ:—అధ్యక్షా, కో ఆపరేటివ్ బ్యాంకులు ఇచ్చే లోన్సు విషయంలో time కు ఇవ్వాలని కూడా గవర్నమెంటు instructions ఇచ్చారు. విజయనగరం సెంట్రల్ బ్యాంకు వారు 1—10—64 నుంచి 7—10—64 వరకు implement చేశారు. fertilizers distribution విషయంలో వచ్చే అనేక చిక్కులు ఆధారం చేసుకుని రిజిస్ట్రార్ గారిని పర్మిషన్ అడిగారు. 16—4—65న స్టాక్సు సొసైటీలో లేకపోయినా full loans ఇవ్వవచునని instructions ఇచ్చారు. ఆ విధంగా అమలు చేశారు. తరువాత fertilizers కు సంబంధించి experts committee opinion మీద ప్రభుత్వం ఇచ్చిన instructions ప్రకారం 13-6-65 తారీఖున సెంట్రల్ బ్యాంకు వారు మీటింగుపెట్టి 17—7—65 వరకు వచ్చిన అప్లికేషన్లకు 30 %, 15 % irrigated, non irrigated అనుసరించి చేయాలని executive committee లో తీర్మానం పాస్‌చేసి ఆ విధంగా చేస్తున్నారు. fertilizers ఇవ్వడంలేదు. లోను పూర్తిగా ఇవ్వడంలేదు. రెండవది, fertilizars సొసైటీ వద్ద అమ్మకానికి ఉన్న రైతులకు పర్మిటుఇచ్చే అధికారం V. L. W. కు సర్‌పంచ్‌కు ఇచ్చారు. లోడ్ దొరికిన వానికి పర్మిట్ ఇవ్వకపోతే loan writh hold అవుతుంది. fertilizers రాకుండా ఉంటున్నాయి. ఈ విషయమై clarify చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—అధ్యక్షా, రిజర్వ్ బ్యాంక్ వారు వత్తిడి చేస్తున్నారని, మేము చెప్పడంలేదని, ఇట్లా అయితేనే గ్యారంటీ ఇచ్చి అప్పు ఇస్తామని చెబుతున్నారని అందువల్ల ఇటువంటి చర్య తీసుకోవలసి వస్తుందని సెంట్రల్ బ్యాంకు వారు చెబుతున్నారు. రైతులకు కావలసిన లోన్సు రావడంలేదు. ఎరువులు లేవు. ఎరువులులేవనే కారణంచేత ప్రస్తుతానికి ఆపివేయాలని అందుకు వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

Sri T. Ramaswamy: Mr. Speaker, Sir, I beg to make the following statement:

In order to facilitate the smooth flow of chemical fertilizers and to ensure proper utilisation of manure, Government sanctioned a comprehensive scheme in March 1964 providing credit facilities to the farmers. Seasonal agricultural operational loans are usually sanctioned to members of co-operative credit societies for financing their agricultural operations. Under the scheme sanctioned by Government,

a portion of the loan equivalent to 30% in irrigated areas and 15% in dry areas will be disbursed to farmers in kind. Thus a part of the loan is being disbursed in the form of fertilizers with a view to induce the farmers to make larger use of manures.

With reference to the instructions issued by the Government in March 1964, deductions are being made by the co-operative central banks in respect of S.A.O. loans to the extent of fertilizer content of the loans. So long as the fertilizers were available in adequate quantities, no difficulty was experienced in disbursing the fertilizer content of loans, but on account of the acute supply position of fertilizers this year it has been found difficult to disburse the fertilizer part of some loans. On representations made against the existing procedure, the Registrar of Co-operative Societies issued instructions recently, *i.e.* on 16-4-1935, liberalising the procedure relating to disbursement of loans in kind. According to these instructions, co-operative societies are empowered to disburse the fertilizer portion of the S.A.O. loans to members in cash to enable them to purchase other manures elsewhere in cases where there are no stocks with the disbursing societies on the strength of a certificate issued by the Registrar of Fertilizers to the effect that stocks are not available.

Government have approved the liberalised procedure introduced by the Registrar. According to the existing procedure, the pattern of distribution by a society to cultivators in the villages attached to it will be decided by the Block Level Committee consisting of the President of the Panchayat Samithi, Block Development Officer, the Extension Officer (Agriculture) and the Extension Officer (Co-operation). This will ensure co-ordination between the Co-operation and Panchayat Raj Wings of the administration. At the conference of the District Collectors and the Chairmen of the Zilla Parishads held from 16th to 18th July, this subject was discussed. It was agreed that the societies should sell fertilizers on the permits issued by the Village Level Workers based on the acreage, irrigation, crops etc. in order to ensure equitable distribtuion of fertilizers within the Blocks. With the issue of these instructions, co-ordination between the two wings, Co-operation and Panchayat Raj, will be more effective.

MOTION OF THANKS TO THE GOVERNOR'S ADDRESS.

శ్రీ వి. రామచంద్రరావు (మేడ్ చల్):— అధ్యక్షా, నిన్న నేను మాట్లాడుతూ సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్ గారు ఒకప్పుడు చెప్పిన మాటలను ఉదహరించాను. ఆవిషయంలో కొంత మంది మీరు చెప్పిన మాటలలో సత్యంలేదని వాదించిడం జరిగింది. నేను డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు India Divided అనే పుస్తకంలో సర్ సయ్యద్ అహమ్మదు ఖాన్ గారి స్టేటుమెంట్సులో కొన్ని excerpts చెప్పి నేను చెప్పిన దానిలో సత్యం ఉందని నిరూపించడానికి ప్రయత్నం చేస్తాను.

'The word nation (Qaum) applies to people who inhabit a country . . . . . Remember that Hindu and Musalman are religious words; otherwise, Hindus, Musalmans and even Christians who inhabit this country--all constitute, on this account, one nation. When all these groups are one nation, then whatever benefits the country, which

is the country of all of them, should benefit all . . . Now the time is gone when only on account of difference in re igion the inhabitants of a country should be regarded as of two different nations.'

Further he says ; 'just as the Aryan people are called Hindus, even so are also Musalmans Hindus, that is to say, inhabitants of Hindustan.'

దానిని విస్తరించి చెప్పి సమయాన్ని వృథా చేయదలచుకోలేదు. ఒకమాట ప్రభుత్వంతో మనవి చేయదలచుకున్నాను. ప్రణాళికలకొరకు ప్రాపగాండా చేస్తున్నారు. డబ్బు ఖర్చు ఎంతో అవుతున్నది. మినిష్టర్లకు కూడా personal propaganda జరుగుతూంటుంది. ఎన్నో రకాల ప్రాపగాండా గురించి వ్యయం చేస్తుంటే ఇటువంటి మంచి ప్రాపగాండా నిమిత్తం ప్రభుత్వం ఎందుకు చూపించ కూడదు. దానికి డబ్బు ఎందుకు ఖర్చు చేయకూడదని నా ప్రార్థన. Incidentally Home Minister గారు కూడా ఇక్కడ ఉన్నారు. నిన్న చెప్పిన విషయాలు వారు తెలుసుకున్నారో లేదో కాని ఈ twincities లో ఒక gang operate చేస్తున్నది.

मैं कुछ बातें हिन्दी में कहूंगा। इस ग्यांग के संबंध में पोलिस में रिप्रेजेन्टेशन हुवा है। मैं समझता हूं पोलिस वाले जितनी दिलचस्पी लेना चाहिये था नहीं लिये हैं। आपके पास शायद कांग्रेस के सरगर्म कारकुन भी आकर नुमाइंदगी किये हैं लेकिन इसपर भी आपने कुछ किया या नहीं मालूम नहीं होता। दिन बदिन यहां गडबडी फैलती जारही है। चाकूबाजी चलरही है। चाहे यह किसी फिरके की तरफ से हो मैं यह नहीं कहता कि यह अमुक फिरके की ओर से ही होरही है। लेकिन मैं यह जरूर कहता हूं कि वातावरण विशार्थ होचुका है। इस सिलसिले में कुछ न कुछ कारवाओ और वह भी ठोस एकशन लेना चाहिये। यही आपसे मेरा निवेदन है।

దీని అనంతరం ఒక విషయం...

شری صلاح الدین اویسی (پتھرگٹی)— آپ نے جسوقت دورہ کیا میں بھی اسوقت تھا - آپ کانگریس ممبر . . . .

Sri V. Ramachandra Rao:—I am not going to yield.

Mr. Deputy Speaker:—Please do not interrupt.

شری صلاح الدین اویسی — آپ نے آکر دورہ کیا - آپ نے دیکھا ہے -

श्री वि. रामचन्द्रराव :– मैंने अैसा नहीं कहा था। मेरा यह कहना था कि सर सैयद अहमद खां ने जो कहा है उसका प्रचार करना चाहिये। दूसरी बात यह कि जो वाकेआत गुजर रहे हैं चाहे वह महबूब शरीफ की तरफ से हो या किसी और की तरफ से यह जहेर शहरों में नहीं फैलना चाहिये। इसके खिलाफ ठोस एकदाम होना चाहिये। अगर मेरी तकरीर को वह सुनते और समझते तो शायद इस तरह की रीति वह यहां रेज नहीं करते। खैर अब वह चीज गई है.

(Interruption from Sri Salahuddin Owaisi)

Mr. Deputy Speaker:—Please resume your seat.

شری صلاح الدین اویسی — میں یہ بول رہا ہوں کہ کسطریقہ سے مسلمانوں سے یہ کہا جاتا ھے کہ تم ھماری اولاد ھو۔ اسپر آپ نے کیا ایکشن لیا ھے۔ کسطریقہ سے اشتعال انگریز تقاریر ھوتی ھیں ....

(Interruptions)

Mr. Deputy Speaker:—I have requested you to resume your seat.

(Interruption from Sri Salahuddin Owaisi)

Sri Ramachandra Rao Deshpande: – Point of order, Sir. I would like to know whether there can be two Members on their legs at the same time.

मिस्टर डिप्टी स्पीकर :—उवैसी साहब आप जो कररहे हैं ठीक नहीं है। अगर आपको बिठाया जाता है तो आपका फर्ज है कि आप बैठ जायें। जब तक कि वह ईल्ड न करें आप नहीं कहसकते।

Sri V. Ramachandra Rao:—I have said that I am not going to yield.

मैं कह रहा था कि यह सर सैयद अहमद साहब के स्टेटमेंटके (excerpts) हैं और इनको डाक्टर राजेन्द्र प्रसाद जो हमारे राष्ट्रपति रहचुके हैं अैसी एथारिटी ने अपनी किताब में लिखा है उसी से मैं पढ़रहा हूं।

తరువాత Fruit Co-operative Society గురించి చెబుతున్నాను, పది లక్షలు ఇరవై లక్షలు అప్పుగా తీసుకొని తద్వారా growers కి లాభం కలుగుతుందా లేదా స్వార్థం గురించి తీసుకుంటున్నారేమో అనే సందేహానికి ఆస్కారం ఉంది. మంత్రిగారు ఈ సందర్భంలో administration లో ఎలాంటి కండిషన్సు చేయాలో ఆలోచించి చేస్తే బాగుంటుంది. కొంతమంది discriminatory attitude Water Works, P. W. D. Electricity Department కి సంబంధించిన వర్కర్లపట్ల చూపిస్తున్నారనే విషయం సర్వవిధితమైనమాట. పైవైతే facilities యితర N. G. Os కి తదితరులకే extend చేస్తున్నారో. ఆ facilities వారికి ప్రభుత్వం extend చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. వారు గత సంవత్సరం కూడా strike చేశారు. Strike చేయకపూర్వం memorandum submit చేశారు. చేసిన తరువాత కూడా దానిపైన విచారించలేము. Strike అయినది. Strike ముగించక పూర్వంకూడా వారందరు memorandum కి answer యిస్తే మేము తప్పకుండా విచారిస్తామని చెప్పారు. ఆశ్వాసనలు యిచ్చారు. ఒకసారి కాదు, పలుసార్లు వాయిదాలువేస్తూ ఆశ్వాసనలు యిచ్చారు. ఇది ఎట్లా ఉందంటే It is just a doleful tale of making promises and breaking them. ఇట్లా ఉంది. ఎక్కువ సమయం తీసుకోదలచుకోలేదు. Electricity P. W. D. Workshops workers మీద discriminatry attirude ప్రభుత్వంవారు వహించడం బాగులేదని మనవిచేస్తున్నాను. వారు strike notice submit చేసినారు. Strike బహుశః materialze కావచ్చు. ఇప్పు

కైనా అవకాశం ఉంది. ప్రభుత్వం విచారించి వారి డిమాండ్సు discriminatory attitude దూరం చేయాలనే డిమాండును మన్నించాలని కోరుతూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు కృతజ్ఞత చెబుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంమీద మాట్లాడాలంటే వారు తను ప్రసంగంలో ఒక లిస్టు యిచ్చారు. మన ప్రభుత్వం సాధించినవి క్రొత్త రైల్వే జోను, రోడ్డు-రైల్వేవంతెన భద్రాచలంవద్ద గోదావరి మీద వంతెన అంటూ లిస్టు యిచ్చారు. మన రాష్ట్రంలో ఈనాడున్న పరిస్థితులు ఏమిటి? రాష్ట్ర ప్రజల సమస్యలు ఏమిటి అనే విషయాలు ఆ ప్రసంగంలో ఎక్కడా లేదు. పరిస్థితులతో సంతృప్తిచెంది మాట్లాడారు. రాష్ట్ర పరిస్థితుల గురించి ఒకమాట చెప్పినట్లులేదు. అదంతా చదివితే నీరో చక్రవర్తి గుర్తుకు వస్తున్నాడు. రోము నగరం తగలపడిపోతూఉంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించాడట. ఆ విధముగా పరిస్థితులు నానాటికీ దిగజారిపోతూంటే గవర్నమెంటుకి పట్టినట్లులేదు. రాష్ట్ర ప్రజల పరిస్థితులు చూస్తే ఈనాడు మంత్రులను కోరేది ఒకటే. ఒకసారి తమయొక్క హంగు తమ దర్పం తెచ్చుకోకుండా ప్రజల పరిస్థితులు ఆలోచించాలి. బజారుకి వెళితే బియ్యం దొరుకుతుందా అంటే బియ్యం దొరకదు. కిరసనాయిలు దొరుకుతుందా అంటే దొరకదు. నిర్మాణానికి సిమెంటు దొరుకుతుందా అంటే దొరకదు. పంటలు పండించడానికి ఎరువులున్నాయా అంటే లేవు. దేశంలో ప్రతివస్తువుకీ కరువున్నది. కరువులేనిది దేనికయ్యాంటే ఒకటిమాత్రం కనిపిస్తున్నది. ప్రజలమీద వేసే పన్నులకు కొరతలేదు. ప్రభుత్వంచేసే అప్పులకు కొరత లేదు. అప్పులు చేయవలసినదే. కొరతలేనిది యివి మాత్రం కనిపిస్తున్నవి. నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం ప్రజలను బాధించే సమస్యలమైన ఆలోచిస్తారనుకుంటే ఒక ఆలోచనకూడా లేదుఅని విచారపడవలసి వస్తున్నది. ఆహారసమస్య విషయంలోకూడా ప్రభుత్వానికి పట్టణ ప్రజలమధ్య గ్రామ సీమ ప్రజలమధ్య విచక్షణ ఉంది. ఏ ఉపన్యాసం చేసినా పట్టణాల సంగతి ఆలోచించడం జరుగు తున్నది. పల్లెలలో వ్యవసాయ కార్మికుల జీవిక స్థితి ఎలాఉంది, కూలి రేటుకి కొనుక్కునే వస్తువులు దొరుకుతున్నాయా అని ప్రభుత్వ ఆలోచన లేదు. కిరసనాయిలు విషయం మంత్రిగారునిన్న చెప్పారు. హైదరాబాదులో కొన్ని tanks వచ్చాయి. హైదరాబాదు సిటీలో కిరసనాయిలుకి పరవాలేదు అన్నారు. హైదరాబాదు చుట్టుప్రక్కల ఉన్నపల్లెల విషయం ఆలోచించారా? కృష్ణా జిల్లా బాగా పండేప్రాంతం. అక్కడకూడా పట్టణాలకు సరిపోయే. బియ్యం ఉన్నాయని చెప్పడం జరిగింది. పల్లెలలో పండించే రైతులు ఉన్నారు. వ్యవసాయ కూలీలకు యిస్తారు అనే ఆత్మసంతృప్తితో ప్రభుత్వం ఉండదని అర్థమవుతుంది. కృష్ణా జిల్లా లెక్కలు చూడండి 1,28,569 టన్నులు యితర ప్రాంతాలకు ఎగుమతి చేసినట్లు చెప్పారు. 1,19,862 టన్నులు పంపవలసి ఉన్నదనీ లెక్క చెప్పారు. ఇందులో ఒక లక్షటన్నులు దాళవాపంట. మిగిలింది మొదటి రకం పంటఅని చెప్పారు. విశేషం ఏమంటే ప్రభుత్వానికి ఏ బియ్యం అవసరం అనే ఆలోచన లేదు, కృష్ణా జిల్లాలోని వచ్చి బియ్యం మైసూరుకి, మద్రాసుకి, కేరళకి పంపించడం జరిగింది. కృష్ణా జిల్లాలో అలవాటులేని

దాళవా బియ్యం తినమని సప్లయి చేయడం జరిగింది, యిదికూడా పట్టణాలలోనే యిది సరియైన విధానమా? అని అడుగుతున్నాను. ఎగుమతి చేయవచ్చును, మనఅవసరాలకంటే అధనంగా ఉన్నదానిని పంపిస్తే బాగానేఉంది. ఎక్కడ ఏ అవసరాలున్నాయని ఆలోచించకుండా చేతికి దొరికిన బియ్యం తీసుకొనిపోతూ ప్రజలస్థితి ఆలోచించలేదని చెప్పక తప్పడంలేదు. గ్రామాలలో చౌక డిపోలు అవసరం లేదని తాత్సారం చాలా ఎక్కువగా కనిపిస్తున్నది, అందువల్ల కృష్ణా జిల్లా విషయం చూసినప్పటికి దాళవా పంట ఎప్పుడూ అలవాటులేని కృష్ణాజిల్లా ప్రజానీకానికి అందజేయడం చాలా శోచనీయం. అందువల్ల ప్రజలలో ప్రభుత్వం అనవసర భీభత్సం create చేసే పరిస్థితి ఇప్పుడే ఉంటే రాబోయే మూడు నెలలు ఏ బియ్యం యిస్తారనే అనుమానాలు కలుగుతున్నవి. కొన్ని సందర్భాలలో ప్రభుత్వ చర్యలు ఆందోళన కలిగిస్తున్నవి. మెట్టప్రాంతాలలో అనేక చోట్ల పంటలు పండడం లేదు. ఆహారపదార్థాలు లేవని చూస్తున్నాం. ఎక్కడైనా సరే ప్రజానీకం ఏదొంగమార్కెట్టులోనో యితర చోట్లనో కడుపుకాలి ధాన్యం అడిగితే ప్రభుత్వం కాల్పులు సాగిస్తారనే అనుమానం లేకపోలేదు. పరిస్థితులు ఈ సంవత్సరం కంటే బాగా ఉన్నాయన్న క్రిందటి సంవత్సరమే ఆ విధముగా జరిగితే ఈ సంవత్సరము ఎటువంటిపరిస్థితులు తీసుకొని వస్తారోఅని అనుమానం కలుగుతున్నది. నిత్యజీతావసర వస్తువులగురించి వెంటనే ఎక్కువ శ్రద్ధతీసుకొని పని చేయాలి. ఎరువుల విషయము. గత 10 సంవత్సరాలుగా చూసినపుడు ఎక్కువ ఎరువులు ఉపయోగించిన రాష్ట్రాలలో మన రాష్ట్రము ఒకటి ప్రతి సందర్భములో ఆందోళన చేస్తున్నాము. ప్రభుత్వాన్ని అడగడము జరుగుతోంది. కాని రాష్ట్రప్రభుత్వము మాత్రము తన బాధ్యతను తీర్చుకొంటున్నది" మాకు 2 లక్షల 40 వేల టన్నుల ఎరువులు కావాలని కేంద్రాన్ని అడిగాము. కేంద్రమువారు మాకు ఇవ్వడములేదు ఏమిచేయమంటారు అని నిస్సహాయతను ప్రకటిస్తున్నారు. కాని తగిన పరిష్కార మార్గమాలోచించడానికి ప్రయత్నము చేయడములేదు. ఎరువుల ఫ్యాక్టరీ కావాలని ఎప్పుడో ఆందోళన చేశాము. పెద్ద చర్చల అనంతరము కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగములో పెట్టాలని తీర్మానించారు. బహుశా 2 లక్షల వరకు ఖర్చు పెట్టారు. భూమి సేకరణచేశారు. Plans తయారుచేశారు. Estimates వేశారు. ఏ మంత్రిగారికి ఏ బుద్ధి పుట్టినదో అది ప్రైవేటు రంగానికి మార్చారు. 4 సంవత్సరాలైనది. Production లేదు. మన రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీవుంటే కొంత అయినా సమస్య పరిష్కారమయ్యేదానికి అవకాశము వుంటుంది. ప్రభుత్వమెందుకు ఎరువుల ఫ్యాక్టరీ సాధించడానికి ప్రయత్నము చేయలేదు. విశాఖ పట్టణము కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీలో యూరియా తయారు చేయడానికి అవకాశమువుంది. అక్కడ gas అంతా వృధా అవుతోంది. అక్కడ ఎరువులు ఉత్పత్తి చేయడానికి అవకాశమువుంది. ఎందువల్ల ప్రభుత్వము శ్రద్ధ తీసుకొనడములేదు. ఈ ఫ్యాక్టరీకి లైసెన్సు తీసుకొని 4 సంవత్సరాలైనది. 4 సంవత్సరాలనుంచి ఉత్పత్తిలోకివస్తే కొంత కొరత తీరేది. ఆ పని చేయలేదు. ప్రభుత్వము అశ్రద్ధచేస్తూ విడిచిపెట్టడము జరుగుతోంది. అధికాహారోత్పత్తికి కొన్ని స్కీములు వేస్తామని, ఈ సంవత్సరము lift irrigation కి ప్రాముఖ్యత

ఇస్తున్నట్లు గవర్నరుగారి ఉపన్యాసములో చెప్పారు. చాల lift irrigation works తీసుకొని అదనముగా భూమిని సాగులోకి తీసుకొని రావడానికి ప్రయత్నము చేస్తామని మార్చి సెషన్‌లో మంత్రిగారు మాట్లాడుతూ చెప్పారు. కేంద్రానికి 109 స్కీములు పంపించామని, అందులో 79 స్కీమ్సు sanction అయినవని, దానికి 101 లక్షలు sanction యిచ్చినదని చెప్పారు. జిల్లాకు ఒక స్కీము మాత్రమే తీసుకొంటున్నారు. ఏనుగుపేదో పెద్ద ఇది చేస్తుందనుకొంటే చివరకు తుస్సుమన్నట్లు 1965 జూన్ నాటికి నీరు ఇస్తామన్న ప్రభుత్వము చేసిన వాగ్దానము ఈ విధముగా వెనుకకు పడ్డ అవస్థ ఏర్పడినది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కదలి దీనికి కావలసిన డబ్బు కేంద్రము నుంచి రాబట్టుకోడానికి ప్రయత్నము చేయాలి. ఆంధ్ర దేశములో ధాన్యము అదనముగా వుంది. కాని కరువు మాత్రము వుంది. ఆంధ్ర దేశములో కావలసినంత పంచదార వుంది. కాని కరువు మాత్రము వుంది. సిమెంటు తయారు చేస్తున్నాము. ఆంధ్ర దేశానికి వచ్చేటప్పటికి కరువే. ఎరువుల ఫ్యాక్టరీ లేదు. ఆంధ్ర రాష్ట్రములో వున్నవి ఏమిటి? ఏ సందర్భము వచ్చినప్పటికి కేంద్రము మనలను సవతి తల్లి ప్రేమతో చూస్తున్నది. మన రాష్ట్రములో ఉత్పత్తి అయ్యే సరుకులున్నప్పటికి central pool అని తీసుకొని పోయేదానికి వెనుకాడ్డము లేదు. ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చే సందర్భములో ముందుకు రావడము లేదు. ఆంధ్ర ప్రజలు తమ కోర్కెలను వెలిబుచ్చి చాటడానికి దిగినప్పుడే, రంగములోకి వచ్చినపుడే, ఏ సమస్యఅయినా పరిష్కారము చేసుకోగలిగారు. రాష్ట్ర ప్రభుత్వము కేంద్రముతో సంప్రతించి ఏ సమస్య పరిష్కరించ లేదు. ఆంధ్రరాష్ట్రము సంపాదించుకొన్నామంటే, విశాలాంధ్ర సంపాదించుకొన్నామంటే నాగార్జునసాగర్ సంపాదించు కొన్నామంటే, గోదావరి బ్రిడ్జి సంపాదించుకొన్నామంటే ప్రజలు ఆందోళన చేయడముద్వారా, ప్రజలు బజారులోకి రావడమువల్ల ఇది సాధ్యమైనది. ప్రజలు ముందుకువచ్చినపుడే సాధ్యమవుతుంది. అని మనవి చేస్తున్నాను.

ఇక detenues విషయము ఇప్పుడే సుందరయ్యగారి విషయము చెప్పారు జబ్బుగావుంది, పెరోల్ యిచ్చాము వారి విడుదల విషయములో ఆలోచించి 5, 6 రోజులలో చెబుతామని అన్నారు. భారతదేశములో అత్యయిక పరిస్థితి వున్నదని అనేకమందిని జైలులోపెట్టారు అత్యయిక పరిస్థితి మార్క్సిస్టు కమ్యూనిస్టులను జైలులోపెట్టి వుంచడానికా? అత్యయిక పరిస్థితులు దేశములో కన్పిస్తున్నపుడు దేనికిలేని పరిస్థితులు detenues ని జైలులో పెట్టడానికి? ప్రభుత్వము వెంటనే ఈ అత్యయిక పరిస్థితులను రద్దుచేసి detenues ని విడుదల చేయాలని కోరుతున్నాను. N.G.Os. సమస్యవుంది ఎన్నిసార్లు చెప్పినప్పటికి డబ్బులేదని అంటున్నారు. డబ్బు కావాలంటే అనేక మార్గాలలో తీసుకొని రావచ్చు మద్యనిషేధశాఖా మంత్రిగారు బిల్లును తీసుకొని వచ్చారు. ఆంధ్ర రాష్ట్రములో కల్లు గీయవచ్చు. అయితే అమ్మడానికికాదు కాని తెలంగాణాలో అమ్మడానికి కల్లు తీయవచ్చును అన్నారు అలాంటప్పుడు prestige కోసము ప్రాకులాడ్డముతప్ప మరేమీకాదు. Prohibition ని రద్దుచేయండి, 22 కోట్ల రూపాయల ఆదాయము రావడానికి అవకాశమువుంది అదనముగా పన్నులు వేయకుండా ప్రణాళికా కార్యక్రమాలకుగాని, ఉద్యోగుల జీతాలు పెంచడానికి గాని కావలసిన డబ్బువస్తుందని ప్రభుత్వదృష్టికి తెస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. సంజీవరెడ్డి (ఆత్మకూర్) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగములో ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారు వారి మంత్రివర్గ సభ్యులు రాష్ట్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి పరుస్తున్నారని అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని చెప్పిన దానికి మేమంతా హృదయపూర్వకముగా అభినందిస్తున్నాము. కేంద్రానికి చెప్పవలసిన విధంగాచెప్పి రైలు—రోడ్డువంతెన, విశాఖపట్టణములో ఉక్కుఫ్యాక్టరీ వస్తుందని నమ్మకము కల్గించే దానిలో, కొత్త రైల్వేమార్గాలు investigate చేయడానికి పాటిల్ గారికి నచ్చచెప్పడములో అందరికి సంతోషము కలిగేటట్లుగా ముఖ్యమంత్రిగారు కృషి చేయడం ప్రశంసించ తగినదే. ఒంగోలు నుంచి హైదరాబాదుకు నాగార్జునసాగర్ మీదుగా ఒక రైలుమార్గము అన్నప్పుడు నాగార్జునసాగర్ ప్రాంతము ఫలప్రదమైనపుడు పంటలు త్వరగా ముఖ్య నగరాలకు చేరవేసుకోడానికి బాగుంటుంది. అంతకు ముందు కొన్ని సంవత్సరాల నుంచి నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి, ఆత్మకూరు, కనిగిరి మీదుగా శ్రీశైలం గుంతకల్లు పోయేదానికి ఒక మార్గము investigation లో వుంది. దానిని కూడ ముఖ్యమంత్రిగారు కేంద్రం దృష్టికి తీసుకొని వస్తారని ఆశిస్తున్నాను. మద్రాసు నుంచి హైదరాబాదుకు నేరుగా రైలు మొన్న మొన్న వరకు వుంది. దానిని cancel చేశారు. అది పునరుద్ధరించాలి. నెల్లూరు నుంచి రావాలంటే 10,15 రోజులు ముందుగా రిజర్వు చేసుకుంటే గాని seat దొరకదు. అందువల్ల మద్రాసు నుంచి హైదరాబాదుకు నేరుగా రైలు వుంటే చాల సౌకర్యముగా వుంటుంది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత నెల్లూరు జిల్లాకు సంబంధించి పెద్దగా చెప్పుకోతగ్గ స్కీము ఒకటి కూడ కాంగ్రెసు ప్రభుత్వము చేయలేదని ప్రజలలో అభిప్రాయముగా వుంది విద్యా విషయకముగా మన ముఖ్యమంత్రిగారు ముందుకు తీసుకొని పోయారు. మా జిల్లాలో పెన్నానది ప్రవహిస్తోంది. దాని నీరు మేము ఉపయోగించుకొనడానికి వీలులేకుండ పోయింది. మా జిల్లాలో వర్షము తక్కువ. సగటున 30 అంగుళాల వర్షపాతము వుంటుంది. మెట్టప్రాంతము జాస్తి కోవూరు, నెల్లూరు ప్రాంతములోని ఒకటి రెండు తాలూకాలు తప్ప తక్కిన తాలూకాలన్నీ మెట్టప్రాంతములే. ఇప్పటివరకు వర్షాలులేవు. మెట్టప్రాంతాలలోని ఏచెరువు నిండలేదు. భూములు పదును అయ్యేవర్షము ఇంతవరకు కురవలేదు. ఒక నెలగడచిన తరువాత ఆహార పరిస్థితి ఎట్లా వుంటుందో అని చాల ఆందోళనగా వుంది. అందువల్ల సోమశిల ప్రాజక్టు మాజిల్లాకు రానిదే ప్రభుత్వమేమిచేసినా ప్రయోజనము లేదని అందరికి తెలుసు. కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ నాడార్, మన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు వచ్చి సోమశిల ప్రాజెక్టును కట్టే స్థలాన్ని చూశారు. మట్టితో ఈ ప్రాజెక్టును కట్ట వచ్చునని ఇంజనీర్లు చెప్పారు. ఆ dam ప్రక్కన 5,6 మైళ్ల దూరములో అనంతసాగరం అనే చెరువు వుంది. ఆ చెరువు మట్టి జిగురు జాస్తిగా వుంటుంది. ఆ మట్టితో కట్ట వచ్చునని డా. కె. యల్. రావుగారు చెప్పారు. ఆ స్కీమును తొందరగా తీసుకోవాలని కోరుతున్నాము. మా కోరిక మన్నించిమన స్టేటు నాల్గవప్రణాళికలో కేంద్రానికి పంపించినందులకు అభినందనలు తెల్పుతున్నాను. అది కేంద్రము ఆమోదము పొందేటట్లు చూడాలనికోరుతున్నాను.

సోమశిల ప్రాజెక్టు దాదాపు 11 కోట్ల వ్యయంతో జరిగేది. 110 అడుగుల ఎత్తు 960 అడుగుల పొడవుగల ఎర్తన్ డాము. ఈ ప్రాజెక్టు క్రింద కొత్తగా సదరన్ కెనాల్- అంటే అటు ఆత్మకూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి, గూడూరు మొదలైన ప్రాంతాలు- ఇవన్నీ దానిక్రింద సాగులోనికి వస్తాయి. దానిక్రింద 2½ లక్షల ఎకరాలు కొత్తగా భూమి సాగుఅవుతుంది. కావలి-కనుపూరు కెనాల్ క్రింద 1 లక్షా 30 వేల ఎకరాలు సాగుఅవుతుంది. అంతా మొత్తం 3 లక్షల 80 వేల ఎకరాలు కొత్తగా భూమి సాగులోనికి వస్తుంది. కోవ్వూరు తాలూకాలో కనిగిరి రిజర్వాయర్ క్రింద లక్షా 75 వేల ఎకరాలకు రెండో పంటకు కూడా అవకాశం వుంటుందని ఇంజనీర్లు చెప్పటం జరిగింది. దానినిచూచి మన ముఖ్యమంత్రిగారు, కామరాజ్ నాడార్ గారు చాలా ఇంప్రెస్ అయ్యారు. కావలి-కనుపూరు కెనాల్ శాంక్షన్ చేసినప్పుడు 40 వేల శతకోటి ఘనపుటడుగుల నీరు కృష్ణనుండి ఇస్తామని చెప్పారు. శ్రీశైలంవద్ద మెట్టుకొండల మీదుగా నిప్పు వాగులోనికి నీరు మళ్ళించే ఎడల పెన్నకు ఉపనది అయిన కుందులోకి నీరువస్తుంది, సోమశిలకు కుందు 7 మైళ్ళ దూరంవుంది. అందువల్ల సులభంగా కృష్ణనీరు పెన్నానదిలోనికి తీసుకురావటానికి అవకాశం వుందని ఇంజనీర్లు చెప్పటం జరిగింది. అంతేగాక అక్కడ 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందని తెలుస్తోంది. ఇది చిన్న ప్రాజెక్టు, తక్కువ ప్రాజెక్టుతో ఎక్కువ సాగు అవుతుంది. జిల్లా అంతా సస్యశ్యామలంగా అవటానికి అనువుగా వున్న ప్రాజెక్టు. 4వ ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వం వారు చేర్చివున్నారు, ముఖ్యమంత్రిగారు శ్రద్ధవహించినట్లయితే కేంద్ర ప్రభుత్వంనుండి ఖచ్చితంగా సాధిస్తారనే నమ్మకం నెల్లూరు ప్రజలకు వుంది. అందువల్ల మద్రాసువారికి మంచినీటికి అవకాశంకూడా వుంది. ఇటు మైసూరు, మహారాష్ట్రలు కూడా దీనికి అనుకూలంగా వున్నాయి. 17 కోట్ల ఘ. అ. నీరు వారు ఇవ్వటానికి సిద్ధంగా వున్నారు. మద్రాసువారు 20 లక్షల మంది జనాభాకు నీరు ఇవ్వటానికి పూనుకొన్నారు కాబట్టి ఆంధ్ర మద్రాసు జాయింట్ ప్రాజెక్టుగా దానిని పూర్తిచేయాలని కోరుతూ సెలవుతీసికొంటున్నాను.

(Mr. Speaker in the Chair.)

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం చాలా పాక్షికంగా వున్నట్లు స్పష్టం అయినది. అటు పాలక పక్షంకాని, ప్రతిపక్షంకాని, స్వతంత్రులుకాని పాక్షిక దృష్టితో లేకుండా వుండటానికి రెండో భాగాన్ని చక్కగా విమర్శించారు. ఒక్క తేడా మాత్రంవుంది. పార్టీ సాక్షిగా గవర్నరు గారిని అభినందిస్తున్నాము అని మాట కన్పించింది. మిగిలిన విషయాలు తీసికొంటే రెండు పక్షాలనుండి విమర్శలుకాని, లోటుపాట్లుకాని మొత్తం ఉపన్యాసాలు వింటే వాస్తవ చిత్రం బైటపడింది. గవర్నరుగారు కొన్ని విషయాలు చెప్పారు. గవర్నమెంటు చేసిన కార్యక్రమాలలో అతి ప్రమాదకరమైనది మునిసిపాలిటీల చట్టము అని ప్రతిపక్షాలవారు హెచ్చరించారు. మునిసిపాలిటీల పరిపాలనకు సంబంధించి ఎక్కువ వికేంద్రీకరణ ప్రవేశ పెడతామని, ప్రజాస్వామ్య పద్ధతులు ఏర్పాటు చేస్తామని, కొత్త న్యాయం దీనిలో దిగుమతి చేస్తామని, నూతన మార్గాన్ని ప్రవేశ పెడతామని ఆనాడు స్పష్టంగా చెప్పారు. అనేక అవకతవక క్లాజులను చేర్చి ప్రభుత్వం

అనేక అధికారాలు స్వీకరించింది. మొత్తం మునిసిపాలిటీ చట్టం చూస్తే మునిసిపాలిటీలు పుట్టినప్పటి నుండి గిట్టేవరకు దానిమీద సంపూర్ణమైన అధికారం ప్రభుత్వం హస్తగతం చేసుకొన్నట్లు కన్పిస్తున్నది. ఆ పద్ధతి మంచిది కాదు. ఎక్కువ అధికారాలు ప్రభుత్వం స్వీకరిస్తే ఎక్కువ కరప్షన్ ప్రజలను హింసిస్తుంది. అప్రజాస్వామిక పద్ధతులు ప్రవేశిస్తాయని తీవ్రంగా నిరశిస్తూ ఆనాడు ప్రతిపక్షాలన్ని walk out చేశాయి. ఆనాడు ప్రతిపక్షం చెప్పినమాటలు వాస్తవమని నేడు స్పష్టంగా తేలుతున్నది. ఎన్నికలకు సంబంధించి ప్రజాభిప్రాయానికి సంబంధం వున్నదా ? అలా ఆలోచిస్తున్నారా అంటే అలా కన్పించదు. మునిసిపల్ ఎన్నికలలో ప్రజల ప్రాతిపదికగా వార్డులు విభజించటం వల్ల చాలా ఘోరాలు జరిగాయి. వార్డులసంఖ్యనుబట్టి, స్థానాలనుబట్టి, ఉన్న ప్రజలనుబట్టి ఒక క్రమంలో శాశ్వతమైన పద్ధతిలో జరగాలని చర్చలలో వచ్చింది. అటువంటి చక్కని పద్ధతి పంచాయితీలలో ప్రవేశపెట్టారు. పంచాయితీలలో ప్రవేశపెట్టిన పద్ధతే యిక్కడకూడా ప్రవేశ పెట్టటం మంచిదని చెప్పినప్పటికి అప్రజాస్వామికవాదులు దానిని ఖాతరు చేయటం లేదు. అందువల్ల వాస్తవంలో అనేక యిబ్బందులను ఎదుర్కొంటున్నాము. వార్డుల విభజనలో ప్రజల భావాలకు, ఆలోచనలకు ఎక్కడా తావు వున్నట్లు కన్పించటం లేదు. వార్డుల విభజనలో ప్రతిపక్షంవారు ఏ భయం వ్యక్తం చేశారో, ఏ అధర్మాన్ని ఎత్తిచూపారో వాటినే ప్రభుత్వం అక్షరాల అమలు జరుపుతున్నది. వార్డుల విభజనలో స్థానం వుండాలి, పార్టీలకు స్థానం వుండాలి, వారి అభిప్రాయం గమనంలోనికి తీసికొని వార్డులు పునర్విభజన చేయాలనేది ప్రధానాంశము. కేవలం కన్వెన్షన్‌గా అయినా పెట్టుకోవచ్చు. అలా కాకుండా ప్రభుత్వం తమ పార్టీకి సంబంధించిన వారిని సలహా సంఘంగా వేసి వార్డుల విభజన సెక్రటేరియట్‌లోనో D.M.A. Office లోనో జరుపుతున్నారు. సలహా సంఘం యొక్క సూచనలు తీసికొని, వారి ప్రతిపాదనలు తీసికొని పైకి పంపించమని గవర్నమెంటు యిచ్చిన G.O. లో వుంది. వార్డుల సలహా సంఘంలో ఎవరున్నారంటే ఎక్స్‌పీరియన్స్‌డ్ చైర్‌మన్, కౌన్సిలర్స్ వుంటారని పేర్లు దానిలో ఉదహరించటం జరిగింది. నిజానికి ఎక్కడ చూసినా కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వారిని సలహా సంఘాలలో పెట్టటం, వారిచ్చిన సూచనలు నిర్ధారణ చేసేటట్లుగా సెక్రటేరియట్‌లోనో, D.M.R. లోని యంత్రాగాన్ని ఉపయోగించుకోవటం, ఈ వార్డుల విభజన చేయటం జరుగుతున్నది. ఈ విధంగా చేస్తే శాస్త్రీయమైన పద్ధతి, ఒక క్రమం లేకుండా చేస్తే ప్రజాస్వామికం దెబ్బ తింటుంది. అలాచేస్తే ఈ ప్రజాస్వామిక సంస్థలు నిలువవు. ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక పద్ధతులలో ఈ కలుపు మొక్కలను పెంచితే ఆ వృక్షం ధ్వంసం అవుతుంది. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. ఈ సలహా సంఘాలను విశాలపరచి ప్రజాభిప్రాయాన్ని గమనించండి. వివిధ పార్టీ మనుష్యులను మనుస్సులలో పెట్టుకొని పాత కౌన్సిలర్లను తీసికొని వారితో సంప్రదించి వారి సూచనలను అమలులో పెట్టటానికి తమ పార్టీవారిని దృష్టిలో పెట్టుకొని ఈ విధంగాచేస్తే అది చాలా చెడ్డపని. అలాచేస్తే ఉత్తరోత్రా చాలా కష్టనష్టాలకు దారితీసినవారం అవుతామని హెచ్చరిస్తున్నాను.

ఆంధ్రదేశంలో విద్యుచ్ఛక్తికి చాలా ప్రాముఖ్యమున్నదని, ఉపయోగమున్నదని కన్పిస్తున్నది. ఈ ప్రాముఖ్యతను ఎక్కువగా ఈ మధ్య గ్రహించటం సంభవించింది. దానిరీత్యా విద్యుచ్ఛక్తి వాడకంలోకాని, దానికి సంబంధించిన విద్యను నేర్పటానికికాని అభిలషించటం జరుగుతున్నది. చాలామంది యింకా నేర్చుకోబోతున్నారన్నమాట.

ముఖ్యముగా యీ Categories కు సంబంధించినవారిలో electricians, wiremen మరియు Supervisors ఉన్నారు. వారు ప్రభుత్వాన్ని ఉద్యోగాలు యివ్వమని అడగలేదు. ఉపాధికల్పించమని అగడలేదు. భత్యం యివ్వమని అడగలేదు. పెన్షను యివ్వమని అడగలేదు. వారికి యివేవీ అక్కరలేదు. వారిది ఒకే ఒక చిన్న కోరిక గురించి 4 సంవత్సరాలనుంచి అడుగుతున్నారు. మొన్న తెన్నేటి విశ్వనాథంగారు అన్నట్లు ఏ ప్రభుత్వం అయినా ప్రజలగోడు విన్నప్పుడే అది సరైన ప్రభుత్వం అవుతుందనీ, దాని మనస్సు మారినప్పుడే నూతన శకము ప్రారంభం అవుతుందనీ అన్నారు. గాని యీ ప్రభుత్వానికి ఆ లక్షణం ఏమీ వున్నట్లు కనుపించదు. 4 సంవత్సరాలనుంచి ఆందోళన చేస్తున్నారు. ఎక్కువ సంఖ్యలో ఉన్నవారు wireman గా పనిచేస్తున్నారు. వారికి యోగ్యతా పత్రాలు యివ్వవలసిన అవసరం వుంది. ఆయోగ్యతా పత్రాలు లభించితే వారు స్వేచ్ఛగా తమ వృత్తిసాధించుకోవడానికి అవకాశంవుంటుంది. దీనికి ఒక నియమం వుంది. 1955 లో దానిని మద్రాసు ప్రభుత్వం వారు మార్చినారు. యీ విధంగా మార్చడం వలన Licensing Board వారు ముఖ్యంగా wiremen కు Licenses యిచ్చినప్పుడు (A) and (B) అని రెండు తరగతులుగా విభజించి, యోగ్యతా పత్రాలు యిస్తున్నారు. ఉన్నత యోగ్యతా పత్రాలను పొందిన Electricians, supervisors High Tension Power మీద పనిచేయడానికి permission యిస్తున్నారు. గాని యీ wiremen విషయంలో Low Tension power మీద పనిచేయమని వారి వారి యోగ్యతా పత్రాలను అనుసరించి వారిని allow చేస్తున్నారు. యీ విధంగా 'A', 'B' తరగతులు పెట్టితె అసంఖ్యాకమైన wiremen గోడు తగ్గిపోతుంది. యీ చిన్న విషయాన్ని మార్చుమని 4 సంవత్సరాలనుంచి ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం ఖాతరు చేయడం లేదు. యీ విషయంలో ప్రభుత్వానికి అదనం డబ్బు ఖర్చు ఏమీకాదు. Licenses వల్ల ఆదాయం వస్తుంది. దీనిని బట్టి మనంచూస్తే ప్రజలుపడే బాధలుగాని, గోడుగాని ప్రభుత్వం శ్రద్ధాశక్తులతో వింటోందా, హృదయ పూర్వకంగా చలనం కలుగుతుందా లేదా అనేది మనకు స్పష్టంగా కనిపిస్తున్నది. ఇకనైనా, వారిగోడు ఆర్తనాదం ప్రభుత్వం వింటుందని, ఆశిస్తున్నాను. వారికి జీతాలు అక్కరలేదు. భత్యం అక్కరలేదు. పెన్షను అక్కరలేదు. చివరకు మంత్రివర్గంలో స్థానం అక్కరలేదు. మద్రాసు ప్రభుత్వం కలిగించిన ఉపాధి యిక్కడకూడా కలిగిస్తే బాగుంటుందని మనవిచేసుకుంటున్నాను. మరొక విషయం వుంది అధ్యక్షా. జైళ్ళల్లోవున్నవారి వుత్తరాలు చూడడం. ఇది ప్రత్యేకంగా చెప్పవలసిన విషయం. ఈ పద్ధతిని మొట్టమొదటిసారిగా బ్రిటిష్‌వారు అనుసరించారు. దానిలో ఉన్న ఆకర్షణ ఏమిటో గాని మన ప్రభుత్వంకూడా అదేపద్ధతి అనుసరిస్తోంది. ఈ స్పెషల్ బ్రాంచీవారు పోసు

ఆఫీసులో కూర్చొని యీ censorship చేస్తూ వుంటారు. గాని విచిత్ర మేమంటె ఒకరిపెళ్ళాం వ్రాసిన ఉత్తరం మరొకరికి పంపిస్తున్నారు. ఇటువంటి గందరగోళ పరిస్థితి ఉన్నది యీనాడు. ఇది నిజంగా వ్యక్తులకు సంభవించిన వ్యవహారం. మరొక విషయం అది పత్రికలకు సంబంధించినది. మనకు కొంత కాలం క్రిందట యీ విషయం యీ సభలోనే ప్రస్తావనకు వచ్చింది. విశాలాంధ్రకు పంపించిన వార్తలు సకాలంలో అందడంలేదు. అసెంబ్లీ Proceedings కూడా సకాలంలో రావడంలేదని late గా అందుతున్నాయన్న విషయంకూడా చర్చనీయాంశంలో వచ్చిందన్నమాట. ఆనాడు యీ సభ అభిప్రాయ పడిందేమంటే యీ వార్తలు విషయంలో ఆటంకం కలిగించరాదని దానివలన ప్రజలకు యిబ్బంది వస్తుందనీ, వార్తల యొక్క తాజాతనం పోతుందని, నిజంగా పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టడమే అవుతుందని. గాని అది యిప్పటికీ కొనసాగుతూ వుంది. Mofussil లో గాని యింకా మరెక్కడైనా గాని 4, 5 రోజులు (ఆదివారాలు మినహాయించినా) కు మించి ఆలస్యం చేయ రాదని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే ఆ పద్ధతినే ఆపుచేయాలని కోరుతున్నాను. ఇక ఆహారపరిస్థితిలో గాని, V.O's విషయంలో గాని, లేక N.G.O ల విషయంలో గాని యింకా అనేక యితర విషయాలలో ప్రభుత్వ వైఖరి ఏమిటి ? పద్ధతులు ఏమిటి అని మనం ఆలోచించినప్పుడు ఏవో చేస్తున్నారు అనిపిస్తున్నది. గాని వారి కోరికలు ఎంతవరకు నెరవేరాయి, ఎంతడబ్బు ఖర్చు పెట్టుతున్నాము, అది సార్థకం అవుతోందా లేదా ? అనే విషయాలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అసలు యీ ప్రభుత్వం యొక్క స్వభావం ఏమిటో నాకు అర్థంకావడం లేదు. ప్రజల గోడు పట్టించుకొనే నాధుడు లేడు. ప్రజలలో ఒక రకమైన నిరాశా, నిస్పృహాలు వ్యాపిస్తున్నాయి. యీ వైఖరి దేశకళ్యాణానికి గాని, దేశ బాగోగులకుగాని ఉపయోగపడదు. ఈ నిరాశా నిస్పృహాలవల్ల ప్రజలలో ఒక విధమైన విచికిచ dilemma లో పడ్డారనిమాత్రం మనకు తెలుస్తుంది. ఈ పరిస్థితిలో ఒకపాటకూడా ప్రచారం లోకి వచ్చింది. నాకు సంగీతం రాకపోయినా రెండుముక్కలు వినిపిస్తాను

'మూసీనది గట్టు వుంది, గట్టుమీద గవర్నమెంటు వుంది
ఆ గవర్నమెంటులో బ్రహ్మానందరెడ్డి వుండాడు
రెడ్డిమనసులో ఏమి వుంది ?

ఏమివుందో ?.........'అని యీ విధంగా ఒకపాట ప్రచారంలోకి వచ్చింది. యీ పాటను బట్టి నిజంగా యీనాటి పరిస్థితి ఏవిధంగా వుందో మనకు అర్థం అవుతుంది. ఇక సెలవు.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (వరంగల్):—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. వారి ప్రసంగంలో Steel Plant. Railway zone, Road-cum-Rail Bridge, Legislative Secretariat లను గురించి ప్రస్తావించారు. ఇవన్నీ ముఖ్యంగా అభినందించవలసిన విషయాలు. ఇకపోతే యీ రోజున ప్రజలు ఎదుర్కొంటున్న

సమస్యలలో రెండు విషయాలు మీముందు పెట్టదలచుకున్నాను. మొదటిది N.G.O ల సమస్య. N.G.O's సమస్యను ప్రభుత్వం పూర్తిగా ఆలోచించి తన కర్తవ్యాన్ని నెరవేరుస్తుందని చెప్పడానికి వీలులేదని చెప్పవలసివుంటుంది. వారి సంఖ్య ప్రతినిత్యము పెరుగుతూనే ఉన్నది. తగ్గడములేదు. అయితే వారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్యవుండి ప్రభుత్వ బాధ్యతలను నిర్వహించి పనిచేయవలసినవారు. వారి సమస్యలను మనం పరిష్కరించకుండా వారియందు ఒకరకమైన అసంతృప్తిని కలుగజేస్తే ప్రభుత్వంయొక్క కార్యకలాపాలు ఏమాత్రం కూడా ముందుకుపోవు అని చెప్పవలసివుంది. అంతేకాకుండా ఇంతవరకు కొంతమంది సభ్యులు మాట్లాడినట్లుగా వారిని ఉపయోగించుకొని దేశంలో అశాంతికలుగజేసే పరిస్థితులుకూడా ఏర్పడుతున్నాయి. మనం కొద్దిరోజుల పూర్వమే యీ N.G.O's యొక్క ఊరేగింపును చూచిఉన్నాము దానిని ప్రతి ఒక్కరు advantageousగా తీసుకోవడంవల్ల రాష్ట్రంలో అశాంతి ఏర్పడివున్నది. ప్రభుత్వోద్యోగులు పనిచేయడంలేదని చెప్పడం జరుగుతున్నది. N.G.O's ముఖ్యంగా మధ్యతరగతి, బీదకుటుంబాలనుంచి వచ్చిన ప్రజలు. వారి సమస్య ఏమంత పెద్దదికాదు. వారి ముఖ్యముగా ఆహారదినుసులు సులభంగా తక్కువధరలకు లభించడం ముఖ్యసమస్య. అందుచేత వారి నిత్యజీవితానికి కావలసిన వేతనాలను యివ్వడంలో ప్రభుత్వం ఆలస్యంచేస్తోంది. అది అంత మంచిదికాదని మనవిచేస్తూ యీ ప్రభుత్వోద్యోగులను ఉపయోగించుకొనే యితరపార్టీలకు అవకాశం యివ్వకుండా వారి కొద్దిసమస్యలను కొద్దికాలంలోనే, తగుశ్రద్ధతో పరిశీలించి కరువుభత్యం కొంత పెంచడం అవసరం. ఇదివరకే మనం 8 రూపాయలు యిచ్చాము. దీనివల్ల వారి సమస్య ఎంతవరకు పరిష్కరించబడింది అన్న విషయం మనకు తెలుసును. అందువల్ల ప్రభుత్వోద్యోగులపట్ల శ్రద్ధవహించాలని మనవిచేస్తున్నాను.

రెండవవిషయం విద్యనుగురించి మనవిచేయదలచుకున్నాను. హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ రాజధాని అయినతరువాత పట్టములో విద్యాఅవసరాలు ఎక్కువ అయిపోతున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న పద్ధతిఏమంటే, ఏ grant యిచ్చిన, కాలేజీయిచ్చినా, ఆంధ్రకు రెండు, తెలంగాణాకు ఒకటి అని పంచుతున్నది. కాని హైదరాబాదులో వున్న అవసరాన్ని గమనించలేకుండా పోతున్నాము. హైదరాబాదుకు, ధనికులయినవారు, అక్కడ చదువుకోడానికి వీలువున్నా, వస్తున్నారు, ఎందుచేతనంటే రాజధానిలో చదువుకోవాలనే కుతూహలంతో వస్తున్నారు. వారికి సీట్లు యివ్వడంలో, లేక వారికి విద్యాసౌకర్యాలు కలుగజేయడంలో చాలా యిబ్బందులు కలుగుతున్నమాట అందరికి తెలిసిన విషయమే. ఇది తెలిసినతరువాత సీట్లు యిచ్చేటప్పుడు హైదరాబాదుకు ప్రత్యేక జోనుగా ఏర్పాటు చేసివుంటె చాలా బాగుండును. యిది పద్ధతిలేక పోవడంవల్ల చాలా చోట్ల దొంగచాటుగా ముల్కి సర్టిఫికేట్లు సంపాదించడం పిల్లలకు చదువులు చెప్పించడం జరుగుతోంది. రెండు కేసులలో దొరికిపోవడం, వారిని ఆ Medical College నుండి వెనుకకు పంపడంకూడా జరిగింది. అందుచేత హైదరాబాదుకు ప్రత్యేక రీజియన్‌గా ఏర్పాటుచేసి కాలేజీలలో సీట్లు ఎక్కువచేయడం ద్వారా ప్రభుత్వోద్యోగస్థులకు సౌకర్యాలు కలుగజేయడం మంచిది అనిపిస్తుంది.

ఈ యిబ్బందులన్నీ ప్రభుత్వం గుర్తించాలని నేను మరొకసారి మనవిచేస్తున్నాను- పోతే మునిసిపాలిటీల గురించికూడా గవర్నరుగారి ప్రసంగములో ఉన్నది-ఎన్నిలు జరుగుతవని, పత్రికలలోని Statements చూస్తే తెలంగాణాలో జరుగుతున్నట్లు కనబడడములేదు, ఆ విషయములోకూడా ముఖ్యమంత్రిగారు ఏమైన చెప్పాలి- తరువాత యీ మున్సిపాలిటీల అభివృద్ధిలో కొంత కొరత కనబడుతుంది. పల్లెటూళ్ల మీద ఎంత శ్రద్ధ చూపుతున్నారో పట్టణాలమీద అంత చూపించడము లేదేమో అనిపిస్తున్నది-IV plan లో పట్టణాలకు[illegible] శ్రద్ధ చూపిస్తున్నట్లు కనబడుతుంది. ఒక వేళ అది నిజమైతే అదృష్టకరమైన [illegible]ము-పట్టణాలలో బీదవారి సంఖ్య చాలా వుంది. ఒక 20 % జనము privileges పొందుతున్నారు- కాని 80 % వరకు కడుబీద అవస్థలో వుంటున్నారు- Roads లేవు- Lights లేవు-నీటి సౌకర్యాలు లేవు-ముఖ్యంగా వరంగల్ పట్టణము విషయములో చెప్పాలంటే 40 వేల జనాభాకు నీరు అందజేసే ప్రణాళిక ఎప్పుడో 20 సంవత్సరాల క్రిందట వేశారు, అదే నీటిని యీ రోజున రెండు లక్షల జనాభాకు అందచేస్తున్నారు, వేసవి కాలములో ఉదయము అరగంట సాయంకాలము అరగంట నీరు వస్తుంది. ఆ పట్టణములో యీ మధ్యన మంత్రిగారు కొత్త రిజర్వాయర్ open చేశారు—దాని వల్ల అదనంగా 15 నిమిషాలు నీరు సప్లయి చేస్తున్నారు- పట్టణానికి కావలసినంత నీరు అక్కడ లేదు, పల్లెటూళ్లను అభివృద్ధి చేయాలని, రైతులను అభివృద్ధి లోకి తీసుకరావాలని కోరుతున్నారు, అదే మాదిరి యీ పట్టణాలను అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను-call attention notice లో చలివాగు ప్రాజెక్టు గురించి చెప్పారు. Original Estimate 20 లక్షలు-1961 లో ప్రారంభమై 1963లో పూర్తి అయింది. ఈ రెండు సంవత్సరాలలో దాని estimate 40 లక్షలకు పెరిగింది. పోతేపోయాయని 20 లక్షలు అదనంగా ఖర్చు పెట్టినా దానికి నీటి పారుదల 1000 ఎకరాలు. అంతకుముందు 1500 ఎకరాల పారుదల జరిగేంది. ఈ కొత్తగా ఖర్చుపెట్టిన 40 లక్షలతో అదనంగా 1000 ఎకరాల పారుదల జరుగుతుందన్నమాట, ఈ 1000 ఎకరాలకుకూడా పారుదల జరుగుతుందా లేదా అనే అనుమానము వస్తుంది. District సంబంధించిన నలుగురైదుగురు M. L. As. వెళ్ళి చూచి వచ్చాము. అది చాలా ప్రమాద స్థితిలో వుంది, వర్షాలు అధికంగా పడినాయని చెబుతున్నారు. ఈ సంవత్సరము పడిన వర్షాలే 5, 6 రోజులు, ఆ 5, 6 రోజులుకూడా వరంగల్‌లో వర్షాలులేవు. అసలు original plan లోనే తప్పు వుందని మొన్న డిస్ట్రిక్టు S. E. గారు చెప్పారు. ఆ ప్రాజక్టుమీద కొంత శ్రద్ధ వహించి సాంతం కట్ట తెగిపోకుండా వెంటనే కొంత డబ్బు ఖర్చుపెట్టి బాగుచేయించాలని లేకపోతే 40 లక్షల రూపాయలు మట్టిలో పోసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. పోతే Housing Co-operative Societies ఉన్నాయి. Loans ప్రతి సంవత్సరము మార్చి నెలలో యిస్తుంటారు. Central Government కొన్ని లక్షల రూపాయలు housing affairs కొరకు ఖర్చు పెట్టుమని grant చేస్తున్నది. ఈ డబ్బును ఉపయోగించడములో మన రాష్ట్రమే వెనుకబడి వుంది. ఫిబ్రవరి నెల 15 తారీఖునుండి Loan యిచ్చి మార్చి 30 తారీఖులోపల డబ్బునంతా ఖర్చు చేయమని కోరుతుంటారు. అది కాని పని. ఒక నెల రోజుల్లో యిల్లు కట్టడము అనేది జరగదు. అందుకని

Housing Co-operative Societys యిచ్చే Loans సెప్టెంబరు నెలలో యిచ్చి నట్లయితే యీ అయిదారు నెలలో కష్టపడి ఇల్లు కట్టుకోగలుగుతారు. ఆ Loans ఎత్తడం మనకు Central Government Sanction చేసిన డబ్బును వినియోగించు కోవడం జరుగుతుంది. ఎనిమిది సంవత్సరములనుండి మనవి చేస్తున్నాను. అదే పద్ధతిలో జరుగుతున్నది, దీనివల్ల ఎవరైతే ఇల్లు కట్టుకుంటున్నారో అతను ఆ ఇల్లు పూర్తి చేసేటప్పటికల్లా అదనంగా రూ. 1000/- ల వడ్డీ చెల్లించడం జరుగుతోంది, ఇల్లు పూర్తి కాక పూర్వమే రూ. 1000/- ల వడ్డి చెల్లిస్తున్నాడంటే అతను ఎంత అవస్థ పడుతున్నాడో మనము గమనించాలి. అది గమనించి సెప్టెంబరు నెలలో డబ్బు యివ్వడం మొదలెట్టినట్లయితే మార్చిలోపల వారు యిండ్లు కట్టుకొని వడ్డి తగ్గించుకొని తొందరగా గృహ ప్రవేశము కావడానికి అవకాశముంటుంది. ఇంకొక ముఖ్యవిషయము చెప్పి నా ఉపన్యాసం ముగిస్తాను. political sufferers కు భూములు యిస్తామని వాగ్దానము చేశారు. దాదాపు వరంగల్ జిల్లాలో 1000 మంది వున్నారు-ఇంతవరకు ఒక పది మందికి కూడా లభించలేదు. ఎన్నోసారులు మనవి చేశాను. నేను అసెంబ్లీకి వచ్చిన మూడు నాలుగు సంవత్సరముల నుండి యీ సభముందు పెడుతున్నాను. ఒక వేళ జిల్లాలో భూములు యిచ్చే అవకాశము లేకపోతే వారికి ఏదో grant యిచ్చి యీ సమస్య తీరిపోయిందని చెప్పవలసి వుంటుంది. ఒక వరంగల్ జిల్లాలో 800 మంది వున్నారు. ఈ 800 మంది political sufferers గా దాదాపు రెండు సంవత్సరాలు Jail లో వుండి నానా హింసలకు గురైనవారు. వారికి మనము ఏదైన చేయగలుగుతామా లేదా అనేది తేల్చి వేస్తే సరిపోతుంది. కాని ఆ సమస్య కూడా తేల్చలేకుండా వున్నాము. ఆహార సమస్య విషయములో కూడా ఒక మాట చెప్పి ఊరుకుంటాను. వరంగల్ పట్టణములో Central Co-oprative Stores అని వున్నాయి. Marketing Societies వున్నాయి. బియ్యానికి centre వరంగల్. అటువంటి చోట కూడా బియ్యము ఎక్కువ లభించడము లేదు. Central stores ప్రతి మున్సిపల్ ward కు ఒక్కొక్క దుకాణము పెట్టి బియ్యము అమ్మించినట్లయితే బాగుంటుంది. ఆ Central stores గుత్త వ్యాపారము చేస్తున్నది కనుక దీని ముఖ్య వుద్దేశము నెరవేరడము లేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు దీని మీద శ్రద్ధ తీసుకొని యీ stores కార్యక్రమము సక్రమంగా జరిగేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు (పెంటపాడు) :—అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగాన్ని బలపరుస్తూ కొన్ని సంగతులు మాత్రము మన ప్రభుత్వానికి అత్యవసరంగా చెప్పవలసి వుంది. అది ప్రత్యేకంగా మన విద్యా విధానము గురించి. ప్రస్తుతము మన దేశములో జరుగుతున్న విద్యా విధాన ములో ఎక్కువగా డబ్బు ఖర్చు పెడుతున్నారు. కాని దానిని ప్రజలందరికి అందు బాటులో వుండేట్లు చేసే విధానము అలవర్చుకోవలసిన అవసరము వుంది. ప్రతి విద్యార్థి చదువుకోడానికి compulsory విద్యావిధానము పెడుతున్నాము. దానికి సరైన ఉపాధ్యాయులను తయారు చేయలేకపోతున్నాము. దానికి గాను special training schools పెట్టి విద్యాధికులను పెద్దవారిని వేసి training చేయ వలసిన అవసరమున్నది. చిన్నవారు, పెద్దవారు అనకుండా విద్యార్థు

లందరికి ఉచిత విద్య వుంది. కాని ఆ ఉచిత విద్య వున్నప్పటికి స్కూల్స్‌కు వెళ్ళి చదువుకునే శక్తి - తిండి లేకనైతేనేమి, యితరత్రానైతేనేమి లేకపోతే మనము అందరికి భోజనముపెట్టి విద్యను సరైన మార్గములో జరిపించేట్లుయితేనే అందరు చదువుకోడానికి వీలు అవుతుంది. అంతేగాదు- సరైన విద్య రావాలంటే విద్యార్థులు ఎప్పుడుకూడా schools లో వుండి, చదువుకోవడం, ఉపాధ్యాయుల రెసిడెన్సీలు పెట్టడము వారికి వీరికి అవినాభావ సంబంధము వుండేట్లు చేయడము ఎంతైన అవసరము- కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తరువాత ఒకసారి మాత్రము ఉపాధ్యాయులకు యిల్లు కట్టుకోడానికి గ్రాంట్లు యిస్తామని చెప్పారు- ఏదో ఒకసారి కర్నూలులో గోపాలరెడ్డిగారి ప్రభుత్వములో sanction చేశారు- సంజీవరెడ్డిగారు వచ్చిన తరువాత దానిని renew చేశారు. కాని కట్టడము జరుగలేదు. ఒకసారి గవర్నగారి ప్రసంగములో ఈ గృహావసతి ఉపాధ్యాయులకు కలుగజేస్తామని ప్రభుత్వము గర్వంగా చెప్పుకుంది. కాని యింతవరకు ఒకటికూడా కట్టించలేకపోయారు. కాబట్టి యిప్పటికైనా ఉపాధ్యాయుల వసతి విద్యార్థుల వసతి ఒకేచోట వుండేట్లు ఏర్పాటు చేయవలసిన అవసరము ఎంతైన వుంది. దీనికి యింత డబ్బు అంత డబ్బు అని విలువ చేయడానికి వీలులేదు. ఎప్పుడైతే దేశానికి పనికివచ్చే మనుష్యులను తయారు చేయాలనుకున్నమో విద్యా విధానములో పిల్లలందరిని తయారుచేయాలి. Socialist pattern of society కావాలన్నా, Socialism కావాలన్నా మరి ఏమి కావాలని నిర్ణయించుకున్నప్పటికి విద్యావిధానములో మార్పు తీసుకువచ్చి, కావలసిన సదుపాయాలు పిల్లలకు కల్పిస్తే ఆ race అలా తయారు అవుతుంది తప్ప వేరే మార్గములేదు. ఇప్పటివరకు ఎవరిమట్టుకువారు చదువుకోవడం అది ఎక్కడికి పరుగెడుతుందో ఎవరు ఏమి చెబుతున్నారో అర్థము లేకుండా పోతుంది.

(*Mr. Deputy Speaker in the Chair*)

అది ఒక పద్ధతి. రెండవది, సెకండరీ విద్యా విధానంలో యిప్పుడు గవర్నమెంటు పుస్తకాలు యెక్కువగా వస్తున్నవి. అనుభవమున్న వారు అందులో లేకపోవడం వల్ల చాలా పొరపాటులు జరుగుతున్నవి. ఇప్పటి I form తెలుగు పుస్తకాలు S.S.L.C, వారికి అర్థంకావు సరికదా, పండితులకు కూడా చెప్పడం కష్టంగావుంది. Teaching లో అనుభవమున్న సరైనటువంటి వారు పుస్తకాలు తయారుచేయవలసిన అవుసరం వున్నది. పాఠశాలలకు భవనాలు, పిల్లలు వుండడానికి residential school కు అనుకూలంగా, దీనికి కావలసిని యావత్తుకూడా ప్రత్యేకంగా ప్రభుత్వం భరించవలసివుంది. దీనికి ఏ పద్ధతి నడవాలో ముందు scheme చేయడానికి ఒక ప్రత్యేక కమిటీవేసి children education కు సంబంధించిన అన్ని విషయాలలోలోనూ శ్రద్ధ తీసుకోవాలి. ఈ రోజుల్లో schools కట్టడానికి స్థలాలు లేక వీధుల్లోనూ, రోడ్లమీద కట్టడం జరుగుతున్నది. Elementary విద్యకు secondary విద్యా విధానానికి special గా కమిటీవేసి డబ్బు యింత అని లేకుండా కూడా అవసరమైతే మనం అన్ని పనులు మానైనా విద్యావిధానాన్ని తరువాత electricity ని కూడా support చేసినట్లయితే దేశం దానంతటదే బాగుపడడానికి వీలుఅవుతుంది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు విద్యా విధానంలో ప్రత్యేక శ్రద్ధ

తీసుకుంటున్నారు. కాని భవనాలకు ఒక లక్ష రూపాయలు యేర్పాటు చేశారంటే ఆశ్చర్యంగావుంది. play grounds కు కావలసిన స్థలాలు లేవు. ఇవన్నీ విద్యా విధానంలో చేస్తే తప్ప, యెన్ని చేసినప్పటికి జాతి మరమ్మతుకాదు, దేశం బాగుపడదు. బ్రహ్మానంద రెడ్డిగారు విద్యను గురించి యెక్కువ శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రామస్వామి చౌదరి (వేమూరు) :—అధ్యక్షా, మన గవర్నరు గారి అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. వారు చెప్పిన దానిలో ముఖ్య విషయాలు అన్ని చెప్పారు. మిత్రులు అది యేదో మన నాయకులకు certificate అంటున్నారు. అలా అనడం మాత్రం న్యాయం కాదు. మన నాయకులకు పూరికే certificate కాదు, వారి సామర్థ్యాన్ని గురించి గవర్నరు గారు చెప్పారు. వారు రెండు, మూడు సంవత్సరాల నుంచి విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ గురించి ఆందోళన చేస్తున్నారు. ఇన్నాళ్ళు నుంచి దీనికి ఒక రూపంరాలేదు. ఆంగ్లో అమెరికన్ Experts report తయారు చేసి, విశాఖపట్టణం వద్ద, సేలం, హోస్పేట కంటే యెక్కువ వసతులు వున్నాయని, చౌకగా అవుతుందని, బైలదిల్ల రాతి గనులనుండి వచ్చేదానిలో యినుము యెక్కువ percentage వుందని report యిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వారు కూడా రిపోర్టు ప్రకారం చేస్తామని చెప్పారు. ఈ Experts report వచ్చి అప్పుడే 15, 20 రోజులయింది. ఇప్పటికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. Experts Committee యేమి చెప్పిందో కేంద్ర ప్రభుత్వం అదే చేస్తుందని చెప్పి మనకు అనేకమంది చెప్పారు. శాస్త్రిగారు యిక్కడికి వచ్చినప్పుడు, మన ముఖ్య మంత్రి, మన రాష్ట్రం చాలా వెనుకబడినదని స్పష్టం చేశారు. ఇక్కడ పరిశ్రమలు బొత్తిగాలేవు. మాది కొత్త రాష్ట్రం. మొన్నటి వరకు మేము మద్రాసులోవున్నాం. అప్పుడు మా ప్రాంతాల్ని వదలిపెట్టి యితర ప్రాంతాలు అభివృద్ధి చేసుకున్నారు. వెనుకబడిన అన్ని రాష్ట్రాలకు సమానంగా అవకాశం యివ్వాలని శాస్త్రిగారితో గట్టిగా చెప్పారు. విషయం నచ్చింది. శాస్త్రిగారు ఆలోచిస్తామన్నారు. తగిన వసతులు కల్పిస్తామన్నారు. ఈ నాడు విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ వస్తున్నదంటే ఆయన సంకల్పం, పట్టుదల, కార్యదక్షత దానిలో మనకు కనబడుతుంది. ఢిల్లీ వెళ్ళి చక్కగా నచ్చచెప్పి సాధించినందుకు వారి సేవను యెన్నడూ మనం మరచిపోలేం.

రైల్వే లైన్సు కూడా కావాలంటున్నారు. మన రాష్ట్రంలో అవి చాలా తక్కువ. మనం అరవదేశంలో కలిపివున్నప్పుడు చూస్తే అనేక వేలమైళ్ళు వేసున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో రైళ్ళు చూస్తే రెండు మార్గాలే. గుంతకల్ మీదుగా Bombay ది, కలకత్తాకు పోయేది. ఉత్తర ప్రదేశ్‌లో చూస్తే రైల్వే లైనులన్ని ఒక వలమార్ రీగా వుంటాయి. అద్భుతంగా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. అందుకు యింతవరకు మనం నోచుకోలేదు. అందువలన ఒంగోల్ నుండి నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాదు ఒక లైను యింకొకటి కొత్తగూడెం నుంచి భద్రాచలం మీదుగా కొవ్వూరుకు వేయమని ఒత్తిడి చేస్తున్నారు. ఇది ఆలోచిస్తామని కేంద్ర మంత్రి శ్రీ పాటిల్ చెప్పి వెళ్లారు. అలాగే దానికి కృషి చేస్తున్నారు.

అట్లాగే Railway Zone. దీనికొరకు బాదాపు 10 సం. ల నుంచి ఆందోళన చేస్తున్నారు. ఎంత ఆందోళన చేసినా మనకు అది రాలేదు. చక్కని దృష్టిగల మంత్రి పాటిల్‌గారు Railway మంత్రిగా వచ్చిన అనంతరం, మన సంకల్పం నెరవేరే రోజు వచ్చింది కనుక మనకు Railway Zone యిచ్చి న్యాయం చేశారు. మనకు సంబంధించిన గుంతకల్, వాల్తేరు sections యిందులో కలపకపోవడం చాలా విచారకరం. పాటిల్‌గారు యిక్కడికి వచ్చినపుడు, ఢిల్లీలోను అనేకమంది వారిని అడిగారు. అయితే మొదట యింతవరకు చేస్తారంటున్నారు దానివలన మనం నిరుత్సాహ పడవలసినపని లేదు. Railway Zone వచ్చిన అనంతరం యివి కూడా కలుస్తాయనే నమ్ముతున్నాం. గోదావరి వంతెన గురించి కేంద్ర మంత్రి గారితో దీనిని యివ్వాలని ముఖ్యమంత్రిగారు గట్టిగా చెప్పారు. చక్కని సేవచేసి దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి వారు చేస్తున్న కృషికి మనం వారిని అభినందించాలి.

ఈ సంవత్సరం బొత్తిగా వర్షాలు లేవు. కృష్ణాజిల్లాలో మాగాణి ప్రాంతం 15, 20 రోజులు పంటలు వెనుకబడిపోయినాయి. కాబట్టి ఎరువులు యెక్కువగా కావాలి. లేకపోతే పంటలు అభివృద్ధి చెందవు. వాటిని తొందరగా తెప్పించి సప్లై చేయాలని మన ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

విద్యావిషయంలో చక్కని యేర్పాట్లు చేస్తున్నారు. ప్రతి జిల్లాలో 40 స్కూళ్ళకు ఒక ఇన్స్పెక్టరును, జిల్లా అధికారాలను డైరెక్టరుగారికి యిచ్చి విద్యాభివృద్ధి చేస్తున్నందుకు చాలా సంతోషం. మామూలు విద్యనే కాకుండా Technical విద్యను అభ్యసించడానికి, ఆ schools కూడా యెక్కువ పెట్టి ఆంధ్ర ప్రదేశ్‌లో మన యువకులందరూ అద్భుతంగా Technical విద్య నేర్చుకునేట్లు చేసి, వారి జీవితాలకు తోడ్పడాలని కోరుతున్నాను.

Sri P. O. Satyanarayana Raju (Kosigi):— I am very thankful to the hon. Speaker for having given me 5 minutes time to give vent to the dire necessities of my constituency.

గవర్నరుగారు ఉభయశాసనసభలకు చేసినటువంటి ప్రసంగానికి కృతజ్ఞత తెల్పుతూ డాక్టరు చలపతిరావుగారు ప్రవేశపెట్టిన అభినందన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. అధ్యక్షా! మా నియోజకవర్గంలో మాధవరం దగ్గర తుంగభద్రానదిపై బ్రిడ్జి నిర్మాణంచేసే విషయమై నేను ఈ సభలో చాలా పర్యాయాలు మనవిచేసుకున్నాను. దానికి సంబంధించి నటువంటి మంత్రులు note చేసుకొన్నారో లేదో తెలియదు. లేనట్లయితే ఆ వెనుకబడిన ప్రాంతానికి చాలా ద్రోహం చేసినట్టు అవుతుంది. అచ్చట ఆ బ్రిడ్జి నిర్మాణం చాలా ముఖ్యమని తమద్వారా మనవిచేస్తున్నాను. అధ్యక్షా! కోసి పంచాయితీ సమితి 1955 లో యేర్పాటుచేయబడింది. అది చాలా వెనుకబడిన ప్రాంతం. అందువల్ల కోసి, ఎమ్మిగనూరు, ఆదోని సమితులను మళ్లీ delimit చేయవలసిందిగా ముఖ్యమంత్రిగార్ని కోరుకుంటున్నాను. తరువాత రాజోలి బండ ఆనకట్ట Right Bank Canal విషయం. ఆ వెనుకబడిన ప్రాంతానికి

తుంగభద్ర low level canal వున్నప్పటికి tail-end lands కు తగిన irrigation facilities లేనందువల్ల అచ్చటి రైతులు చాలా బాధపడుతున్నారు. అందువల్ల రాజోలిబండ right bank canal ను దాని ప్రాజెక్టును త్వరలో implement చేసేందుకు ప్రయత్నిస్తారని నేను ముఖ్యమంత్రిగార్ని కోరుతున్నాను. తరువాత మన N.G.O లకు మన మద్రాసు, మైసూరు రాష్ట్రాలు పెంచిన మాదిరిగా D.A. పెంచవలసిందిగా నేను ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నాను. తరువాత village Officers విషయంలో మన ముఖ్యమంత్రిగారు రెవిన్యూశాఖా మాత్యులు చాలా సుముఖంగా వున్నారని నా అభిప్రాయం. వారికి తగువిధంగా సహాయం చేస్తారని నా మనవి. తరువాత Anti-corruption Bureau యొక్క వ్యవహారాలు అంత effective గా వున్నవో లేవో అని ప్రజలలో ఒకవిధమైన అనుమానం కల్గుతోంది. అందువల్ల Anti-corruption Bureau ను మంచి పటిష్టంగా దానియొక్క efficiency ని పరిశీలించి దానికి తగిన instructions యివ్వ వలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా! మా నియోజకవర్గంలో fertilisers గురించి చాలా బాధగా వున్నది. రైతులు చాలా బాధపడుతున్నారు. దాదాపు 10 గ్రామాలలోని రైతులు fertilisers కు ఎమ్మిగనూరు సమితికి పోయి వచ్చుటకు చాలా కష్టంగా వుంది. కనుక ఆ సమితికి సంబంధించిన B.D.O గారికి తగిన instructions యిచ్చి కోసిలో కూడా ఆ fertilisers అమ్మే ఏర్పాటు చేస్తారని ముఖ్యమంత్రిగార్ని కోరుచున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):— అధ్యక్షా! మొదట శ్రీ సుందరయ్య గారిని వారికి యిష్టమువున్న చోటుకు వైద్యంకోసం వెళ్ళవచ్చునని permission యిచ్చినందుకు సంతోషం. వారి విడుదల సమస్యపై 5, 6 రోజులలో తీసికొనే టటువంటి నిర్ణయంకూడా సముచితంగా వుంటుందని చెప్పి ఆశిస్తున్నాం. ఈ గవర్నరుగారి ఉపన్యాసం సందర్భంలో జరిగిన చర్చ చాలా మూలమైనటు వంటి విధానాలమీదకూడా వివిధ పార్టీలు, పార్టీల నాయకులుకూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగారుకూడా ప్రతిపక్షాల నాయకులు మాట్లాడుతున్నప్పుడు మీ policy ఏమిటని చెప్పి ఒక ప్రశ్న వేశారు. అందువల్ల ప్రధానంగా యీవేళ దేశ పురోభివృద్ధికి మనం నిర్ణయించినటువంటి విధానాలమీదకూడా యీవేళ మన రాష్ట్రం ఎదుర్కొనే సమస్యలు ముడిపడి వున్నాయి. ఆ సందర్భంగా మన దేశం స్వాతంత్ర్యం వచ్చినతరువాత మన ముందు వున్నటువంటి విధానాలు ప్రధానంగా రెండే రెండు. మన దేశంలో వున్నటువంటి సామ్రాజ్యవాద అవశేషాలు feudal వ్యవస్థయొక్క అవశేషాలు యీవేళ నిచ్చెనవేసుకొని నిలువుగా పైకి ఎగబ్రాకుతున్నటువంటి దేశంలోని గుత్తవ్యాపార సంస్థలను అదుపులో పెట్టడం. వాటిని అదుపులో పెట్టి నిర్మూలించేటటువంటి విధానం ఒకటి అది దేశపురోభివృద్ధికి మార్గమని చెప్పి ప్రజాతంత్రశక్తులయొక్క ఆలోచన. రెండవది వాటిని సంరక్షించాలని చెప్పి వారితో కొంచెం మెతగ్గా వ్యవహరించాలనేటటువంటి ఆలోచన వాటిని సంరక్షించాలనేటటువంటి ఆలోచన రెండవది. ఏ పార్టీలో వున్నా ఈ రెండింటిమీద తీసికొనే నిర్ణయంమీద మన దేశ పురోభి వృద్ధి ఆధారపడివుందని చెప్పి నేను మనవిచేస్తున్నాను. ఈ రెండు విధానాలను

మనం balance చేస్తామనేటటువంటి విధానం మాత్రం చాలా అపకారమని అట్లా చేసే దేశాన్ని యిటువంటి దుస్థితికి తీసికొచ్చిందని నేను మొట్టమొదట మనవి చేసుకోవాలి. పండిట్ నెహ్రూ ఒకసారి చెప్పాడు దేశంలో మనం వేగంగా కనుక పోకపోయినట్లయితే దెబ్బతింటామని, ఆవేగం కనుక తప్పితే తప్పనిసరిగా లోపల విచ్ఛిన్న శక్తులు యింకా యితర శక్తులుకూడా మన పురోభివృద్ధిని అడ్డుకొనే పరిస్థితులు వస్తాయి కాబట్టి ఆ వేగాన్నిమాత్రం తగ్గించవద్దని చెప్పారు. వీటిని దృష్టిలో పెట్టుకొని మొత్తంమీద యిక్కడ వచ్చిన సమస్యలమీద కొంత చర్చించారు: యిప్పుడు ముఖ్యంగా ఈ చర్చ సందర్భంలో ఒకరు యిద్దరు మిత్రులు మన దేశం మనదేశంలో మనం ఎదుర్కొనేటటువంటి సమస్యలు ఏవేవో చర్చించే టప్పుడు సోవియట్ యూనియన్ యొక్క విషయాలుకూడా కొన్ని అక్కడ విధానాలను గురించి తీసికొనివచ్చారు. దానిమీద ఎక్కువగా సమాధానాలు చెప్పడానికి పూనుకోను. ఎందుకంటె మనం చెప్పవలసినటువంటి విషయాలు చాలా దేశాలకు పర్యటనకు వెళ్ళివచ్చిన మన మంత్రులు మన అధికారులు వచ్చి యిక్కడ చాలా విషయాలు చెబుతున్నారు, కాబట్టి పెద్దగా దాన్నిగురించి చెప్ప వలసిన అవుసరం లేదు. పండిట్ నెహ్రూ చెప్పాడు. The Soviet Union has given us many precious gifts. The most precious gift of those is friendship. కాబట్టి మనవైపునుంచి మాత్రం ఆ స్నేహానికి నష్టం కలిగించే ఉపన్యాసాలు చేయడం భావ్యంకాదు. గవర్నరుగారి ఉపన్యాసం చాలా మంది ముఖ్యులు చెప్పినట్లు దేశంలో అనేక పత్రికలు వ్రాసినట్లు యిది unrealistic speech. యిందులో లేని విషయాలు వున్నాయి అందువల్ల unreal అనికాదు. వున్నవిషయాలు అతి ప్రధానమైనవి. యీవేళ ధరల విషయంలో గవర్నరుగారి ఉపన్యాసం ఏమి చెప్పిందో నేను ఒక పేపర్లో చదివాను. ఆ వాక్యంలో ఆహార సమస్య దేశంలో ప్రతిచోట వున్నట్లే అనేక చిక్కులతో కూడుకొనివున్నది. అయినప్పటికి ప్రభుత్వానికి అందుకు చర్యలు తీసికొని ప్రజలకు ఆహార ధాన్యాలను సంతృప్తికరంగా పంపిణీ చేయగల్గుతున్నదని చెప్పడానికి నేను ఎంతో సంతో షిస్తున్నాను అని వుంది. ఈ ఉపన్యాసంమీద మాట్లాడిన congress benches గాని, opposition benches గాని, ఏ ఒక్కరు అయినా సంతృప్తికరంగా వున్నదని చెప్పినటువంటి Speaker ను చెప్పమనండి. ప్రభుత్వానికి ఈ రకమైనటు వంటి స్థితిలో కనుక రాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితులు అంచనా కనుక వున్న ట్లయితే రేపు తీసికొని steps లోకూడా చాలా ఊబిలో దిగుతారని, అది ఎట్లా పడ్డదో, అది పొరపాటున పడ్డదో, గ్రహపాటున పడ్డదో, deliberate గా పడ్డదో దాన్ని పరిశీలించి రాష్ట్ర పరిస్థితులను ఆలోచించమని చెప్పి నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మిగతా speech భాగంలో మాకు అంతా చిటికలు ఫలహారం పెట్టడానికి ప్రయత్నం చేశారు. ముద్దులు పందేరలు, చిటికలు ఫల హారాలతో కడుపు నిండుతాయాండి! దేశం బాగుపడుతుందా, ఈవేళ మనం ఎక్కడ వున్నామో ఎక్కడకుపోవాలో అనేటటువంటి విషయం చాలా ప్రయ త్నం చేయాలి. మిగతావి స్వంత విషయం చెప్పుకున్నారు. అందులో కొంత అహంభావ కవిత్వం వున్నది. అవన్ని వదలివేయండి. మనం ఈవేళ steel plant విషయంలో ఒక stage లో వున్నాం. Consortium యొక్క repor

మన విశాఖపట్టణానికి అనుకూలంగా వుందని వచ్చింది. కాని కేంద్రంలో వున్నటువంటివారు దాన్ని slow down చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఒకవైపు S. K. Patil గారు దేశంలో అక్కడక్కడ ఉపన్యాసాలుయిస్తూ Plan holidays అని ఒక కొత్తపద్ధతి మొదలుపెట్టారు. Tax holidays ఇదివరకు ఉంటె, ఇప్పుడు Plan holidays, నిన్న Planning Commission యొక్క ఏదో ఒక చిన్న సమావేశములో ఈ plan గురించి అప్పుడే కొంత ప్రారంభం జరుగుతూ వున్నది. దానికి కారణం అందులో చెప్పుతూ ఈ రకంగా జరుగుతున్నాయి. ఇవన్నీకూడా మనచుట్టూ ఆవరించి ఉన్నప్పుడు మనము ఊరికే ఏదో complicency లో ఉంటె ప్రమాదం ఉన్నది. ఆంధ్ర దేశముయొక్క ఈ సమస్యమీద అవసరమైతె మంత్రివర్గం రాజీనామా ఇవ్వడానికి సిద్ధం అయి దేశ ప్రజలయొక్క ఆందోళనకు సంసిద్ధం అయితేనే మనము అట్లాంటి పరిస్థితులలో జాగ్రత్తగా ఉంటేనే సాధ్యం అవుతుంది అనేటటువంటి విషయం మాత్రం చెప్పుతూ, తరువాత మిగతా విషయాలకు పోతాను. ఈ Railway Zone విషయం చాలామంది సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వ సభ్యులుకూడా ఈ trunkated Railway Zone దీనిని కాస్తా సమగ్రంగా చేయడానికి రెండు divisions Waltair and Guntur ను కలపడానికి మనము చేసే ప్రయత్నం అంతాకూడా మనము మరచిపోరాదు. ముఖ్యంగా గోదావరి విషయంలో అసలు mentioning లేదు. పెద్ద ఆందోళన ఉభయ గోదావరిలో జరుగుతున్నది. ఊళలు ఇదివరకు అంచనాకంటె, ఇప్పుడు హెచ్చుగా ఊళలు పడ్డాయి. ప్రమాదము ఇంకా దగ్గరకు వస్తూ ఉన్నదనేటటువంటిది ఉన్నది. వాటిని కొంచెము పరిశీలించి, దానివిషయం కూడా ప్రభుత్వము చెప్పకపోవడం సరిఅయినదికాదు. అదికూడా ముఖ్యంగా ప్రభుత్వము దృష్టిలో పెట్టకోవాలి. ఇక thermal hower విషయము, అసలు సహజంగా, planning pre-supposes elementary foresight, మనకు దాంట్లో చాలాచిక్కులు ఉన్నాయి. మొత్తం భారతదేశంలో అన్నిరాష్ట్రాలలోను industrial schemesలోమనము చాలాlatest entrants power దానికి అవసరమనికూడా ఇటీవలనే గమనించాము. ఇటీవల కొన్ని steps తీసుకొంటున్నాము. అయినప్పటికి మనయొక్క ప్రయత్నంమాత్రం చాలా పట్టుదలగా ఉండాలి. మనము శ్రీశైలం కట్టుకొందామంటె కేంద్రంనుంచి మనకు యిచ్చిన సలహా ఏమిటంటె finance శాఖ, మీకు బొగ్గు వున్నది కాబట్టి మీరు Thermal Stations కట్టుకోండి, అది వాస్తవమే. మనకు 4,000 మిలియన్ల టన్నుల బొగ్గు ఉన్నదని అనుకొనినతరువాత, power stations కు మనకు చాలా అవకాశాలు ఉన్నాయి. అయితే దానికి ప్రభుత్వము ఏమి ఆటంకము పెడుతున్నదంటె దానికి foreign exchange లేదని చెప్పుతున్నది. మొన్న కొత్తగూడెం factory కి foreign exchange లేదని చెప్పుతూనే ఎన్నారులో మట్టుకు వారుమాత్రం, in no time foreing exchange తెచ్చుకొని కట్టుకోగలిగినప్పుడు, మనము ఏ రకమైనటువంటి ప్రయత్నం చేయవలెను అనేటటువంటిది దృష్టిలో పెట్టుకోవాలి. K. L. Rao గారు Soviet కు వెళ్ళి 600 మేగావాట్లకు ఇప్పుడు మనకు machinery ఇస్తామని చెప్పారు. అలాంటి అవకాశాలు వినియోగ పెట్టుకోడానికి కె. యల్. రావుగారిని మన రాష్ట్రానికి సంబంధించి,

రాష్ట్రాభివృద్ధిగురించి ఇక్కడనుంచి ప్రతినిధిగా వెళ్ళినటువంటివారు కొంచెము జాగ్రత్త పెట్టుకొని పూర్తిగా దానివిషయంలో కూడా మనము పరిశీలించవలెనని నేను గట్టిగా మనవిచేస్తున్నాను. తరువాత ఇంకొకటిమాత్రం ప్రధానంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలెను. మనకు కేంద్రము ఏదైనా ప్రాజెక్టు కడుతూ ఉన్నదంటె, ఏదో వస్తూ ఉన్నదంటె, కళ్లు తెరచే అలవాటు సాధారణంగా ఉంటూవుంది. We wake up only after we are called for. చేతులుకాలిన తరువాత ఆకులు కట్టుకొంటే ప్రయోజనంలేదు. ఇదివరకు చాలానష్టపడినాము. Heavy Electricals విషయంలో, మొదటికి భోపాల్ పోయింది. రెండవది సగం లాగుకొని పోయారు, సగము మనకు వచ్చిందనుకోండి. అట్లాగే మైనర్ డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీ విషయమై మనము మాట్లాడితే Second Plan లో include చేస్తామని అన్నారు. దానికి ప్రయత్నం చేశారు. Proposals వచ్చినాయి. తరువాత ఏమో foreign exchange లేదన్నారు. దానిని ఆపివేశారు. మూడవ Plan లో 8 కోట్ల రూపాయలు దానిని కేటాయించారుగాని location నిర్ణయంకాలేదని అన్నారు. ఇప్పుడుమళ్ళీ చర్చలో ఉన్నది. మొన్న వైజాగ్ పట్టణంలో ships కడుతున్నప్పుడు ఆ ships కు ఈ propelling కావాలి కాబట్టి heavy engines తయారుచేయడానికి transport యొక్క ఇబ్బందులు కూడా తొలగిపోతాయి కాబట్టి మన claims మనము ముందే పెట్టి ఆ రకంగా సాధించుకొనే మార్గముమనముచేయాలి. ఇవన్నీ ముఖ్యంగా మనము చేయవలసినటువంటి ప్రయత్నాలు. తరువాత మన ఆంధ్ర ప్రదేశముయొక్క industrialisation లో ప్రధానంగా తీసుకోవలసిన steps మళ్లీమళ్లీ చెప్పుతున్నాము. ఈసారికూడాచెప్పుతున్నాము. Master plan వల్ల priorities to be fixed; industrial data to be kept uptodate for systematic and periodic review; Expert Body to advise State Government; to be alert and follow up, issue of licences; అనేవి జాగ్రత్తగాతీసుకోవలెను. రాజకీయంగా ముఠాలు పెంచుకొనే పద్ధతిలోకాకుండా మాత్రం చేయాలి. 1960 లో 5 licence cement కు ఇస్తే, వాళ్లకు 15 రోజులలో notice ఇవ్వవలసివచ్చింది, వాళ్లు కట్టకపోతే, 18 licences textiles కు ఇస్తే, 6 మాసాలలో అప్పుడే ఆరింటికి notices ఇవ్వవలసివస్తున్నది. అలాంటి పరిస్థితికాకుండా ఆంధ్రదేశ పారిశ్రామికాభివృద్ధికి ముందుకువచ్చి కట్టగలిగినటువంటి అవకాశము కలిగించాలి. 1965 లో production కు వస్తుందని అనుకొనేటటువంటి కోరమండలిగాని, కొత్తగూడెంగాని ఈవేళ రాకుండా, ఇప్పుడు కొత్తగూడెం దానికి land acquisition stage లో ఉన్నదంటే, వీటన్నింటికికూడా చాలా జాగ్రత్తగా issue of licences కూడా చేయాలి. State అవసరమైతే బాధ్యతవహించి అయినా దానిని తీసుకోవలసినటువంటి ప్రయత్నంచేయాలనేది ముఖ్యంగా చెప్పాలి. తరువాత, ఈ corporation విషయంలో, Finance Corporation, Mining Corporation, Small scale Industries Corporation. అలాగేIndustrial estates, వాటియొక్క డబ్బు వినియోగము అయేటటువంటి పద్ధతులమీద probe వేసి దాంట్లో ఉండేటటువంటి దుర్వినియోగమునుగాని,అక్రమపద్ధతినిగాని సరిచేసేటటువంటి ప్రయత్నంచేయాలి. మనకున్న ప్రతి ఒక పైసానుకూడా సక్రమంగా వినియోగపెట్టేటటువంటి పద్ధతిలో ఆలోచించడానికి ప్రభుత్వం పూనుకోవలెనని ముఖ్యంగా మీకు చెబుతున్నాను. తరువాత, ఎప్పుడుకూడా people

త్యాగాలుచేయాలి అంటారు. ఎప్పుడుకూడా intangible things కు మాత్రం త్యాగము చేయడానికి సిద్ధముకారు. దేశములో జీవిత ఆదాయము పెరుగుతుంది, దేశమంతాకూడా పొంగగొట్టాలు, factories తెస్తామని చెప్పేటటువంటివాళ్ళకు people sacrifice మాత్రం కావాలి, కాని వాళ్ళు material benefits కు ఉపయోగపడేటటువంటివి, ఈ growing national income నుంచి వచ్చేటటువంటి ప్రయత్నాలేమైనా మన plans లో ఉన్నాయా, వాళ్ళస్థితి బాగుపడుతుంది ఈ ప్రణాళికలవల్ల అని చెప్పేటటువంటివారు, ప్రజలకు ఏదైనా తగిలినప్పుడే సాధ్యం అవుతుంది. Socialistic pattern of society ఇవన్నీ ఎంతచెప్పినప్పటికినీ, మన ప్రణాళికలలో production తోపాటు ఈ distribution కూడా మనము proper గా ప్రయత్నంచేయాలి. ప్రధానంగా కొన్ని విషయాలు పరిశీలించాలి. కొన్ని ఉదహరిస్తాను. మన ముఖవర్చస్సు అద్దములో కన్పడేటట్లు కొన్ని కొన్ని విషయాలు ఉన్నాయి. "In the matter of availability of basic necessities of the average citizen, India is at the bottom of the ladder among 43 countries." Basic necessities లో at the bottom of the ladder ఉన్నామన్న మాట. ఇది ఎవరుచెప్పింది. గుత్తవ్యాపారి అతను ఉన్నదానిని కాస్త తగ్గించి కుదించిపెట్టేటటువంటి ఒక పెద్ద పారిశ్రామిక వేత్త క్రింద ఉండేటటువంటి "Eastern Economist" అనే పత్రిక ఏమిచెప్పింది అంటె, లాభాలనుగురించి, "The rate of profitability even, according to Eastern Economist, appears favourable even in most advanced countries." ఇంగ్లాండుకు, అమెరికాకు పోల్చిన తరువాత, profitability ఎక్కువ ఉన్నదన్నారు, National Council of Applied Economic Research వాళ్ళేమో మనము ఉన్నటువంటి ప్రజలయొక్క material conditions బాగా దిగజారుతున్నాయని చెప్పారు. "Bottom of the ladder among 43 countries" అని ఈ పరిస్థితులలో మొత్తము దేశంలో గుత్తవ్యాపార సంస్థలకు తమ లాభాలు పెరగడం, ప్రజలయొక్క స్థితిగతులు మాత్రం ladder లో క్రిందికి పోవడం ఈ దుస్థితికి మన విధానాలలో ఉన్నటువంటి లోసుగు ఎక్కడ కారణమని పరిశీలిస్తే — ఇది నేను చెప్పిందికాదు, కమ్యూనిస్టుపార్టీ చెప్పిందికాదు. ఇవన్నీ దాదాపు ప్రభుత్వంయొక్క సంస్థలలో దేశములో ఈ డబ్బు మొత్తం అంతా కూడా గుత్తచేసుకొన్నటువంటి పారిశ్రామిక వేత్తలు చెప్పినటువంటిది ఇది. ఇది మన ప్రభుత్వము గమనించాలని ముఖ్యంగా మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఏ party లో ఉన్నా, ఈ సమస్యలను పరిశీలించాలి. ఇప్పుడు రాష్ట్రంలో ప్రధాన సమస్యలను గురించి వస్తాను. ఆహార సమస్య ఉన్నది. ఇది ప్రాథమికమైనటువంటి ప్రజావసరము. దీని మీద ప్రభుత్వముయొక్క complacency ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. దేశంలో ఉన్న పరిస్థితులు report లో చూచి అంతా చెప్పారనుకొంటే, వరంగల్ తాలూకాలో, అంటే తెలంగాణా ప్రాంతంలో, కాట్రవల్లిలో ఇరువురు కొండూరులో ఒకరు 23-6-65 తేదిన తిండిలేక ఆత్మహత్య చేసుకొన్నారు. తరువాత Food situation in Vizag has become very a cute, rice not being available for anything less than Re. 1.25 per kilo. ఇక రాయలసీమలో District Congress Committee President కూడా, గవర్నమెంటుకు అధికారులు ఇచ్చినటువంటి

reports దగ్గరిపోర్టులు. ఇక్కడ ప్రజలు ఆకులు అలము గడ్డి తింటున్నారు అని వారు చెప్పారు. ఇక circars districts కు వచ్చేటప్పటికి, పరిస్థితి ఆలోచించినట్లయితే రాజగోపాలనాయుడుగారు చెప్పుతున్నారు. ప్రభుత్వ విధానాలు ఎందుకు పెద్ద వ్యాపారంలో లేవని వారియొక్క ఆలోచన. వ్యాపారముది ఎట్లా ఉన్నదో చెప్పుతాను. ప్రభుత్వ విధానం వ్యాపారస్తులు చేసే దుర్మార్గానికి, దొంగతనానికి దోహదం చేస్తున్నది తప్పితే దానిని అదుపులో పెట్టడంలేదు. ఈ అన్యాయాలను, అక్రమాలను అదుపులో పెట్టేదానికి ప్రభుత్వము ఆలోచించాలి. దీనికి కారకులు మాత్రం వ్యాపారస్థులు, నిల్వ వ్యాపారస్థులు అని మాత్రం చెప్పాలి. మూగసన్నాలు విజయవాడలో 62 రూపాయలు ఉంటే, అక్కడికి 7 మైళ్లు దూరములో ఉన్న మంగళగిరిలో 70-50 న. పై. ఉన్నది. ఒక్క 7 మైళ్ల దూరములోనే అంత తేడా కన్పిస్తున్నది. దీనికి ఏది కారణము. ప్రభుత్వ విధానము కారణము. ధాన్యాన్ని కొని, దాచి, surplus ఉన్నప్పుడు కూడా రాష్ట్రంలో market లోకి రాకుండా బిగపెట్టే దొంగవ్యాపారస్తులు crisis ను create చేస్తూఉంటే, వాళ్లను అదుపులో పెట్టడానికి ప్రభుత్వము అసమర్థతతో ఉంటే ఇలాంటివి జరుగుతున్నాయనే విషయం మరచిపోకూడదు.

ఒక చిన్న ఉదాహరణ. కందులు గుంటూరులో 13 వేల బస్తాలు కొని— మద్రాసులో 56 రూపాయలకు కొనేవి—80,90, చివరకు 120 దాకా పోతే, ఇక్కడనుంచి రోజుకు నాలుగు లారీలు ఎగుమతి చేశారు. చెక్ పోస్ట్సు ఉన్నాయి. పకడ్ బందీగా సిబ్బందిని పెట్టారు. అయినప్పటికీ 13 వేల సరుకు పోయినది అంటే ప్రభుత్వంయొక్క అసమర్థతకు యింతకంటే వేరే ఉదాహరణ అక్కరలేదు. ఈయవనుచూచి తెనాలిలో యింకొకాయన 5 వేల బస్తాలు కొన్నాడు. ఇలా కళ్లముందు చేస్తున్నారు. బెంగుళూరునుంచి కెమికల్ మెన్యూర్సు, ప్రొద్దుటూరులో లారీస్ బుక్ చేసుకుని తెనాలికి తెచ్చి 115 రూపాయలకు అమ్మారు. ఇది ప్రభుత్వం కళ్లముందు జరిగింది 2 సంవత్సరాల క్రితం. ఇవన్నీ జరగడానికి కారణం—దొంగవ్యాపారులను, ప్రజలకు అవసరమైన వస్తువులను కొని దాచే వారిని అదుపులో పెట్టగలిగిన ప్రభుత్వ విధానాలు లేకపోవడమే. ప్రభుత్వ విధానాల లొసగులవల్ల జరిగే యీ దొంగవ్యాపారం కొనసాగటం సరైనది కాదు. వారిని అదుపులో పెట్టే విధానం ప్రభుత్వం సత్వరం అమలుచేయాలి. మన వద్ద 61 రూపాయలున్న మినుములు రైలుమీద ఎక్కిస్తే 74 రూపాయలు యిస్తున్నారు. పైకి ఎగుమతి చేసుకుంటే దాదాపు రు. 100 వరకు మద్రాసులో ధర ఉన్నది. ఈ కారణాలు దేనికంటే ప్రభుత్వం సిస్టమేటిక్‌గా పంపిణీ చేసి అదుపులో పెట్టే విధానం అనుసరించాలి. లేనిచో యీ హాఫ్-హార్టెడ్ మేజర్సు వల్ల వీక్ నీడ్ పాలసీస్ వల్ల ప్రభుత్వానికి చాల నష్టం కలుగుతోంది. డిటర్మిన్డ్‌గా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం బోల్డ్‌గా ముందుకు రావాలి. చాల మెలికలతోకూడిన ఆలోచనలు ప్రభుత్వంముందున్నవి. వాటిని మార్చుకోవాలి. హోర్డర్సు ఎక్కడనుంచి తెస్తున్నారు, వారికి ఎవరు యిస్తున్నారు ? హోల్ సేల్ ట్రేడ్ అంతా, ఆహారధాన్యాలకు సంబంధించి, ప్రభుత్వం తీసుకోవాలంటే మెషినరీ లేదంటారు. మెషినరీ కావాలంటే ప్యూపుల్స్ కమిటీస్ వేయండి.

కావలసినంత మెషినరీ వస్తుంది. లంచగొండి అధికారులమీద ఆధారపడి ప్రయత్నాలు చేస్తే ప్రయోజనం లేకుండా ఉంది. మీ చెక్‌పోస్టులు ఏమి పని చేస్తున్నాయి ? వలంటీర్ కోర్ పెట్టి ప్యూపుల్స్ ఫుడ్ కమిటీస్ వేయండి ; వారికి వప్పజెప్పండి. ఎక్కడ దొంగ మార్కెటు జరుగుతుందో అక్కడ అదుపులో పెట్టమనండి. అలాంటి కమిటీస్‌లో కాంగ్రెసునుంచి వేయండి, కమ్యూనిస్టును వేయండి, ప్రతిపక్షాలనుంచి వేయండి. అటువంటి ప్రయత్నం వదలిపెట్టి లంచగొండి ఉద్యోగస్తులను ఎంతమందిని వేసినప్పటికీ అది లంచాలకే దారితీస్తుంది గాని మరొకటికాదు. సరుకు కొని స్టాకుచేయడానికి బ్యాంక్ క్రెడిట్ ఒక ప్రధాన కారణం. 136 కోట్లరూపాయల ఆహార పదార్థాలుకొని నిలవచేయడానికి బ్యాంక్ క్రెడిట్ ఇచ్చి సహాయపడుతున్నాయి. ఆ డబ్బు ప్రభుత్వం తీసుకొని స్టాక్సుకొని ప్రభుత్వ అధీనంలో పెట్టుకొని హోల్ సేల్ ట్రేడ్ స్వాధీనం చేసుకుంటే తరువాత రేషనింగ్ అనండి, డిస్ట్రిబ్యూషన్ అనండి, ఏదైన చేయగలుగుతారు. లేకపోతే అసమర్థులక్రింద బయటపడి, దేశంలో రేషనింగ్ అంటే రోతపుట్టి, స్టేట్ ట్రేడింగ్ అంటే రోతపుట్టి నేషనల్ పాలసీస్ అంటే ప్రజలలో అసంతృప్తి బయలుదేరే పరిస్థితికి మీరు బాధ్యులవుతారు. అలాంటి విధానానికి తావుయివ్వకుండ కావలసిన డబ్బు బ్యాంకులనుంచి తీసుకొని హోల్ సేల్ ట్రేడింగ్ ప్రభుత్వ అధీనంలో పెట్టుకొని ప్రజలకు సప్లయిచేయడానికి బాధ్యతతీసుకుంటే సరిగా జరుగుతుందిగాని లేకపోతేలేదు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేపరులో డి. ఆర్. గాడ్గిల్ అనే అయన వ్రాసిన విషయాలుచూడండి—మీ సప్లయిస్ మళ్లీ హోల్ సేలర్సు నుంచి యివ్వమని అడిగితే మీరు దగాపడతారు, మోసపోతారు, మీరు అసమర్థుల క్రింద తేల్తారు—అని వ్రాశారు. కనుక ప్రభుత్వ విధానాలలోని లోపాలు సరిచేసుకొనకపోతే, దానివల్ల జరిగే నష్టాన్ని ఆధారం చేసుకొని, యీ ప్లానింగు కంట్రోల్సు అంతా తప్పు అని, అంతా స్వేచ్ఛా వ్యాపారానికి వదిలివేయండి వారే మంచివారనే విధంగా రాజగోపాల్ నాయుడుగారు బలంగా చెబుతున్నారంటే దానికి ప్రభుత్వంయొక్క వీక్ నీడ్ పాలసీస్, అసమర్థత్వం, కారణమని చెప్పదలచుకొన్నాను.

దేశంలో దొంగడబ్బు పెరుగుతోంది, ఇన్‌ఫ్లేషన్ పెరుగుతోంది, కారణం ఏమిటంటే—జి. సి. కొండయ్యగారు చెప్పారు—ఇన్‌ఫ్లేషన్ తప్పనిసరి డెవలపింగ్ ఎకానమీలో అన్నారు. అయితే మన డెవలప్‌మెంట్ అన్నిటికంటె తక్కువ స్థాయిలో ఉందని యు.యస్. రిపోర్టు. మన దేశంయొక్క రేట్ ఆఫ్ గ్రోత్ ఎంత పెరిగింది ? మనకంటె డబుల్ ది రేట్ ఆఫ్ గ్రోత్ ఉన్న దేశాలు లేవా ? కనుక వారు చెప్పినట్లు అది తప్పనిసరిగా రావాలనే సూత్రానికి రావద్దు. దానికి కారణం వేరేవుంది. గుత్త వ్యాపార సంస్థలు దొంగలాభాలు ఆర్జించి పన్నులు ఎగవేస్తుంటే దానిని అదుపులో పెట్టలేని స్థితిలో, ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్టు ట్రేడ్ మొనాపలిని అదుపులో పెట్టలేని స్థితిలో దొంగ డబ్బు పెరుగుతోంది ; ఇన్‌ఫ్లేషన్ పెరుగుతోంది. డెఫినిట్ ఎకానమీలో ఇవి తప్పనిసరిగా వస్తాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రాపర్ ఎకనామిక్ పాలసీస్‌ను అవలంబించాలి. డెఫిసిట్ ఎకానమీని కమ్యూనిస్టుపాలసీ బలపరచిందని రాజగోపాల్ నాయుడుగారన్నారు. మేము డెఫిసిట్ ఎకానమీకి వ్యతిరేకం.

దేశంలో పన్నులు వేయాల్సినదే. పన్నులు వేయకుండ పురోభివృద్ధి ఎట్లా? పారిశ్రామీకరణ ఎట్లా? పన్నులు వేయాలంటే మా విధానం స్పష్టంగా చెబుతూనే ఉన్నాము. అధిక లాభాలు ఆర్జించేవారి మీద పన్నులు వేసి సామాన్య ప్రజలమీద పన్నులు తగ్గించాలి. స్వదేశీ సంస్థానాధిపతులకు యిచ్చే రాజభరణాలు ఆపండి; అది దేశంలో ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించమనండి. గాయత్రిదేవిగారికి వచ్చే 25 లక్షల భరణం ఆపివేయమనండి. క్రితం బడ్జెటులో మన రాష్ట్రంలో 143 లక్షలు ఇచ్చాము. అదితగ్గించి వారిమీద పన్నులు వేయమనండి. అధిక లాభార్జన పరులు ఎక్కువ భూమి ఉండి వ్యవసాయంమీద ఎక్కువ ఆర్జించేవారు, ద్రాక్షతోటలు పెట్టి కోట్ల రూపాయలు ఆర్జించేవారిమీద, పన్నులు వేయమనండి; సామాన్య రైతులమీద పన్నులు తగ్గించమనండి. అందరూ ఒకటే; సమానమూ, స్వేచ్ఛ అంటే పులికి మేకకూ స్వేచ్ఛయే? కనుక దేశానికి నష్టం కలిగించే వర్గాలను అదుపులో పెట్టాలి; మిగతా ప్రజలకు సౌకర్యాలు కలిగించాలి. పన్నులు వేసే విధానంలో మా వైఖరి ఉన్నది. ఆ వైఖరి స్పష్టంగా దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. ఇవాళ్ల ఉన్న ఆహార సమస్య గురించి ముఖ్యమంత్రిగారు ఏమి సమాధానం చెప్పినా, రేషనింగు హైదరాబాదులో పెట్టాలా, లేదా అనేది మేము చెప్పాలంటే, మొత్తం ఆహార పదార్థాల హోల్ సేల్ ట్రేడ్, ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బ్యాంకుల్లో డబ్బు వినియోగించుకొని ధాన్యం సర్ ప్లస్ స్టాక్ పెట్టుకొనగలిగితే స్టాట్యుటరీ రేషనింగ్ పెట్టినా సాధ్యమవుతుంది. ఈ విధానం అనుసరించుటకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు ఫుడ్ అడ్వైజరీ కమిటీల లోనూ అక్కడా యీ స్టాండ్ తీసుకొని బలపరచమని కోరుతున్నాను.

కిరసిన్ విషయంగురించి చెబుతూ బలరామరెడ్డిగారు, ట్రాన్స్పోర్టు అవకాశాలు లేక ఇబ్బందివచ్చిందని అన్నారు. మన దేశానికి 3 లక్షల టన్నులు ఏట్లా దిగుమతి చేసుకుంటున్నాము. కిరసన్ గాని పెట్రోలుగాని. 40 కోట్ల రూపాయలు ఫారిన్ ఎక్స్చేంజ్ దీనిక్రింద నష్టపడుతున్నాము, అది ఇతరత్రా డెవలప్ మెంటు కార్యక్రమాలకు వినియోగించుకొనుటకు ఉపయోగపడేటటువంటిది. దీనిని కేంద్ర ప్రభుత్వం సరిచేసుకోవాలని రూపీ ఎక్స్చేంజ్ మీద ఇచ్చేటటువంటి సోవియట్ యూనియన్‌తో 1965-66 సం. లో 20 కోట్లు ఫారిన్ ఎక్స్చేంజ్ మిగిలేట్లు డెఫిసిట్ షార్టేజి ఉన్నవాటిని దిగుమతి చేసుకొనుటకు ఒడంబడిక చేసుకొన్నది. ఆ అయిల్‌ను డిస్ట్రిబ్యూట్ చేయమని ఫారిన్ అయిల్ మొనావలిస్టులను అడిగితే చేయము అని నిరాకరించారు. వారికి తెలుసు డిస్ట్రిబ్యూషన్ మెకానిజమ్, స్టోరేజ్ ఫెసిలిటీస్ గవర్నమెంటుకు లేవని. మన అసమర్థత, అశక్తత ఆధారంచేసుకొని వారు రెఫ్యూజ్ చేశారు. బొంబాయిలోని 50, 60 పర్సెంట్ స్టోరేజ్ ఫెసిలిటీస్ యీ రోజున ఐడిల్‌గా పడి ఉన్నాయి అని ప్రెస్ న్యూస్. ఆ అయిల్ మొనావలిస్టులను దేశంలో ఉంచినంతకాలం యీ బాధ తప్పదు. ఏడాదికి 50 కోట్లు మూట కట్టుకు పోతున్నారు. మనం కూడ ఆ మూటను నెత్తిన పెట్టి వారిని ఆశీర్వచనతో పంపిస్తూంటే మనకు నూనె మాత్రం దొరకదు. ఒక కంపెనీ సర్క్యులర్సుకూడ పంపించిందట—50 పర్సెంట్ రికవరీస్ వాయిదా వేసుకోండి అని. ఇటువంటి ఫిఫ్త్ కాలమిస్టుల దేశంలో

అంబుల్ క్రైసిస్ తెచ్చి 8 రూపాయలుండే డబ్బా 15 రూపాయలకు అమ్మే పరిస్థితి తెచ్చి చివరకు మనను అసమర్థులను చేసినటువంటి ఫారిన్ మొనాపలిస్టులను కోరలుపీకి అదుపులో పెట్టకపోతే మనము చేయగల్గింది ఏమీ ఉండదు. కాబట్టి ఆ అవశేషాలు యింకా ఉన్నాయి, వాటిని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. కెమికల్ మెన్యూర్స్, ఎరువులు లేవంటే ఉత్తరాలు వ్రాస్తున్నామంటారు. అసలు మన స్థితి ఎంత? మనము అసలు ఎక్కడ ఉన్నాము? ఆంధ్ర దేశంలో మనకు ఉత్పత్తిఅయ్యేటటువంటి సరుకు 20 పర్సెంట్ ఆఫ్ అవర్ రిక్వైయిర్‌మెంట్. మనం 4 ఎరువులు ఫ్యాక్టరీలు అడిగితే రెండు ఇచ్చారు. 2 ఇంకా ఇవ్వలేదు. ఇచ్చిన రెండుకూడ ఇంకా ప్రొడక్షన్‌లోకి రాలేదు. 1935 కు వస్తాయన్నారు. ఇంకా ఎప్పటికి వస్తుందో తెలియదు. ఇంకా లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్‌లోనే ఉంది. ఇవాళ ఉన్నవాటిని ఎంతవరకు పనిచేస్తున్నాము? ఫ్యారీ కంపినీ "మాకు రా మెటీరియల్ లేదు, రాక్‌ఫాస్ఫేట్ ఇతర దేశాలనుండి దిగుమతి కావాలి; మాకు ఇవ్వలేదు కాబట్టి కంపినీ మూసేస్తాము" అన్నారు. ప్రొడక్షన్ ఆపివేశారు. వారు నిరుద్యోగులు దేశంలో ఎరువులు లేవు. నిన్ననో మొన్ననో యూరియా, కెమికల్స్ కొంత సరుకు బందరుకు దిగుమతి అయినది. అది ప్రొడ్యూసర్స్‌కు ఉన్నటువంటి ఫ్యాక్టరీలకు సప్లయిచేయాలని అడిగారు. కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి మార్కెటింగ్ సొసైటీకి సప్లయి చేయమన్నారు. ఈ రెండూ మార్చేసి, ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీకి, చల్లపల్లి జమిందారుగారి చెరుకు తోటలకు ఇవ్వమన్నారు 800 టన్నులు. దేశంలో ఆహార పదార్థాల కొరత తీరాలంటే మీరు చేయవలసిన పని ఏమిటి? ఆగిపోయిన ఫ్యాక్టరీకి ఇవ్వవలసిఉంది. ఇక్కడ హైదరాబాద్‌లో హైదరాబాద్ ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ వారు రిప్రజెంట్ చేశారు. "ఇది మాకు ఇవ్వండి, మేము ఇంకా దీనితో మిక్శ్చర్స్ తయారుచేసి ఎక్కువచేసి, సప్లయిచేస్తామని" అంటే, దానిని ఉపయోగపెట్టకుండా ఎవరు పాలసీ అవలంభిస్తున్నారు? రాజగోపాలనాయుడుగారు గట్టిగా చెప్పాలి-చల్లపల్లి జమిందారుగారికి ఇవవద్దు; తప్పనిసరిగా యీ ప్రొడ్యూస్ చేసి ఎరువులు రైతులకు సప్లచేసే కంపెనీలకు ఇవ్వాలి అని చెప్పాలి. జమిందార్లకు వ్యతిరేకంగా, ఆ జమిందారీ వర్గానికి ప్రభుత్వం అనుసరించే అనుకూల విధానాలకు వ్యతిరేకంగా నిలబడి ఆ విధానాలను బలపరచే ప్రభుత్వాన్ని మాతోబాటుకలిసి యీ వైపు లాగమనండి. ప్రభుత్వమే తన విధానాలతో ఎరువుల కొరతను కలుగజేస్తున్నది. మేము కో-ఆపరేటివ్ సొసైటీలకు నామినేట్ చేస్తున్నాము అన్నారు. నిన్న స్పీకర్ గారు కూడ అన్నారు; ముందు పెద్దమనుష్యులు అనుకొని నామినేట్ చేస్తే తరువాత దొంగలు అవుతున్నారని. ఈ నామినేషన్స్ ప్యూర్‌లీ పొలిటికల్. ఊళ్లో తమ గ్రూపును బలపరుస్తారు అనుకొనే వాడిని కో-ఆపరేటివ్ సొసైటీకి ప్రెసిడెంట్‌గా చేయడమనే పద్ధతి అనుసరిస్తున్నారు. గుంటూరులో మార్కెటింగ్ సొసైటీ ఉంది. అక్కడ ఎరువులను ఏ స్థితికి తీసుకువెడుతున్నారంటే వారు అందరి అనుమతితో అక్కడికక్కడే మొత్తం ఎరువులు అమ్ముకొంటున్నారు. ఇవాళ వాటి దొంగ మార్కెట్ విపరీతంగా పెరుగుతున్నది. అమోనియమ్ సల్ఫేటు 87 న్నర కంట్రోలు రేటు ఉంటే 1964 జులైలో 48 రు.లు వారం రోజుల

క్రిందట 75 రు.లు ఇవాళ 80 రు.లు అయినది. యూరియా 32 న్నర కంట్రోలు రేటు. 64 జులైలో 37 రు.లు, వారం రోజుల క్రిందట 45 రు.లు ఇప్పుడు 50 రు. కాల్షియమ్ నైట్రేట్ ఇదివరకు 16 రు. నిరుడు 18 రు. వారం రోజుల క్రిందట 25 రు. ఇవాళ 30 రు. సర్ప్లస్ ఉన్న ధాన్యాన్ని దొంగ మార్కెట్ చేయగలుగుతుంటే దాని, కొరతగా ఉన్న ఎరువులు దొంగ మార్కెట్లో అమ్ముకొనే దుస్థితి యీనాడు ఉన్నది. వీటిని సక్రమంగా సప్లయి చేయటానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరుతున్నాను.

ప్రభుత్వ ఉద్యోగస్థులు వారియొక్క కోర్కెలు—ఎన్. జి. ఒ. ల ఆందోళన దేనికి ? అని ఎవరి మీదనో నిందవేస్తే ప్రయోజనంలేదు. ఆ ఆందోళనచేసే వారి మీదనో, ఇప్పుడు అపోజిషన్లో ఉన్న కమ్యూనిస్టు పార్టీమీదనో మీరు రెచ్చ గొడుతున్నారని నిందవేస్తే అది పొరపాటు. ఫుడ్ ప్రయిజెస్ 1963 మార్చి నుండి 1965 జనవరి 23 నాటికి పెరిగిన పర్సెంట్ 35 పర్సెంట్. హోల్ సేల్ ప్రెయిస్ ఇండక్స్ గత మూడు మాసాల్లో ఇప్పటికి 24 పర్సెంట్ పెరిగింది. ఈ నాలుగైదు మాసాలనుండి నెలకు రెండు పర్సెంట్ చొప్పున పెరుగుతున్నది. 63 సంవత్సరిక సగటు 134 పాయింట్ ఉంటే. 65 జనవరికి వచ్చేటప్పటికి 165 పాయింట్కు పెరిగింది. 63 లో సమ్మెలవల్ల మేన్ డేస్ లాస్ట్ 3.3 మిలియన్స్ అయితే, 64 లో సమ్మెవల్ల మెన్ డేస్ లాస్ట్ 7.3 మిలియన్స్, ఈ రెంటికి సంబంధం ఉన్నది. ఆకలికి ఆగ్రహానికి చుట్టరికం ఉంది, ఎవరో రెచ్చగొడు కరిగేదికాదు. దేశంలో పరిస్థితులు దిగజారటానికి ఎవరు కారణమో, ధరలు పెరగటానికి ఎవరి విధానాలు తోడ్పడుతున్నవో, ఏవైతే దేశంలో ఉన్నటు వంటి ప్రజలయొక్క అసంతృప్తికి కారణమవుతున్నవో, అవే దేశంయొక్క ఆందోళనకు కారణమవుతున్నది. ప్రభుత్వఉద్యోగస్థులయొక్క కోర్కెలను మాత్రం ప్రభుత్వం చాలా జాగ్రతగా పరిశీలించమని కోరుతున్నాను. 1957 లో ట్రయిపార్టేట్ కాన్ఫరెన్స్, 15 వ లేబర్ కాన్ఫరెన్స్ జరిగింది. దానిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్థులు ఉన్నారు. మన అన్ని రాష్ట్రప్రభుత్వముల ప్రతినిధులు ఉన్నారు. అందులో యజమానుల ప్రతినిధులు ఉన్నారు, కార్మికుల ప్రతినిధులు ఉన్నారు. వారందరు కలసి ఒక నిర్ణయానికి వచ్చారు. అందులో సంతకం పెట్టారు. వారువచ్చిన నిర్ణయం ఏమిటంటే—కార్మికులు ఉద్యోగస్తులయొక్క కనీస వేతనాన్ని నీడ్ బేసిస్ వేజ్గా నిర్ణయించాలి; వారి అవసరాలు దృష్టిలో పెట్టుకొని నిర్ణయించాలి అని, దానితోనే ఫుల్ న్యూట్రలైజేషన్ ఉండేటట్లుగా రెయిజింగ్ ప్రెయిసెస్కు అనుగుణ్యంగా, ప్రోగ్రసివ్గా వెళ్లేటట్లుగా తప్పనిసరిగా జీతాలు పెంచాలని చెప్పే విషయం—అందులో అందరూ అంగీకరించి చెప్పినటు వంటి విషయం. రాష్ట్రప్రభుత్వాలుకూడ అవి అంగీకరించాయి. మనకు చెప్పిన వాగ్దానాన్ని మరచిపోయి, ఇవాళ పెరిగే ధరలకు అనుగుణ్యంగా, కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్కు అనుగుణ్యంగా వారికి డి. ఎ. పెంచకపోతే, దానికి బాధ్యులు ఎవరంటే—చెప్పిన వాగ్దానాన్ని మరచిపోయి, వాటిని ఖాతరుచేయ కుండా నమ్మించి దగా చేసినటువంటి ప్రభుత్వమే కారణం గాని, ఆ బాధకు గురిఅయినటువంటి వాళ్లు కారణం కాదు. మీ విధానాలలోనే మీ వాగ్దా

నాలను అమలుపరచేపద్ధతి అనుసరించటం ప్రధానమని ముఖ్యమని మనవి చేస్తున్నాను. అదిచాలా అవసరం. కోడ్ ఆఫ్ డిసిప్లెన్-వీటన్నింటి విషయంలో కార్మికులమీద పెద్దనిందలు వేస్తూఉంటారు. ఈ మధ్య గవర్నమెంట్ లేబర్ డిపార్టుమెంటును అడిగింది. లేబర్ ఎడ్వయిజరీబోర్డు మీటింగ్‌లో ఎవరెవరు కారణమో పరిశీలించమంటే, లేబర్ కమీషనర్ అంతా స్క్రూటినీవేసి చెప్పారు. 1964 లో 62 కేసులలో 58 కేసుల విషయంలో మేనేజ్‌మెంట్ ఆర్బిట్రేషన్‌కు రెఫ్యూజ్ చేశారు. ఒకటి మాత్రం యూనియన్ రెఫ్యూజ్ చేసింది. అది నెల్లిమర్లలో ఉన్నటువంటి ఐ. ఎన్. టి. యు. సి. యూనియన్. 2 కేసులలో మాత్రం ఇద్దరు అంగీకరించలేదు. ఒక కేసులో లేబర్ ఆఫీసర్ ఆ పార్టీయొక్క అభిప్రాయాలు అడగటానికి ఖాతరు చేయలేదని చెప్పారు. దానికి ఎవరుకారణం అన్నది పరిశీలించినట్లయితే, ప్రభుత్వం యొక్క బాధ్యత. యజమానులయొక్క బాధ్యత ఎంతయున్నదో? తమకువచ్చే బాధలనుకూడ భరిస్తూ దేశము యొక్క అవసరాలను గమనించి కార్మికవర్గం ఎంతో జాగ్రతగా ఉంటున్నది. ఎంతో అత్యవసర పరిస్థితి వచ్చి, తప్పనిసరి అయినపుడే ఇట్లాంటి విషయాలలో పాల్గొంటారనీ విషయం ప్రభుత్వం గమనంలో ఉంచుకోవాలని చెబుతున్నాను. వ్యవసాయ కార్మికులకు మినియమ్ వేజెస్—ఇదివరకు మినిమమ్ వేజెస్‌కమిటీ వేస్తే, 1959 లో వారు రిపోర్టు ఇచ్చారు. దానిలో వ్యవసాయ కార్మికుల ప్రతినిధులకు ముగ్గురిని కాంగ్రెస్ వారిని రిపోర్టు ఇచ్చారు. మినిమమ్ వేజెస్ కమిటీ రిపోర్టు తప్పులు అని వారు డిసెంట్‌నోట్ ఇచ్చారు. 59 లో వేసిన మినిమమ్ వేజెస్ రివైజ్ వేయాలంటే "ఇది కుక్కలు తిన్నకూడు" అని ఇదివరకు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి సంజీవయ్యగారు రిప్రజెంటేషన్ వెళ్లినపుడు చెప్పారు. ఆ కుక్కలు తిన్నకూడుకు సరిపోయే వేజెస్ నిర్ణయించినపుడు దానిని మారుస్తామని చెబుతూ, అప్పటినుండి-59 నుండి 65 దాకా వచ్చినా, రివైజ్ చేయకుండా, 1959 లో ఉన్నట్లు 1965 లో అట్లే పెడదామంటే అప్పటికి ఇప్పటికి ధరల తేడా గమనించడం చాలా అవసరము. దానిని గురించి ప్రభుత్వం పరిశీలించాలి. ఇట్లాంటి ప్రాథమిక విషయాలలో ప్రభుత్వం బాధ్యత వహించకుండా ఎవరిమీదనో నెపం వేసే ప్రయత్నం మంచిదికాదని మనవిచేస్తున్నాను. దీనికి డబ్బు ఎక్కడుంది అని అడుగుతున్నారు. ఇందాక విశ్వేశ్వరరావుగారు చెప్పారు. ప్రొహిబిషను ఇంకా మీరు ప్రతిష్టకోసం పట్టుకు వేలాడుతున్నారు. ఇప్పుడు ఎమెండింగ్ బిల్లు తీసుకువస్తున్నారు. ఆంధ్రజిల్లాలలో తాళ్లకు కల్లు గీసి ఆ కల్లు అంతా తీసుకువచ్చి తెలంగాణాలో అమ్ముతారట; ఇక్కడ హెడ్‌క్వార్టర్స్ కల్లు తక్కువ అయిందని, అక్కడ కల్లు గీసి ఇక్కడ అమ్మటం, నీరాషాపులు ఇచ్చి కల్లు అమ్మించటం—ఈ విధానం ఏమిటి? నీరా షాపులు ఇచ్చి కల్లు అమ్మించటం యీ పనులు చేసి-14 వేల రూ॥లు నెలకు ఒక ఆఫీసర్‌కు గుంటూరులో వస్తుంది. ప్రతి నెలా ఒకటవ తారీకు వచ్చేటప్పటికి ముడుపు చెల్లించాలి. లంచగొంటితనం పెరిగిపోయింది. ప్రొహిబిషన్ విఫలమైనదని తెలుసుకొనికూడ ప్రతిష్టకోసం పెనగులాడకుండా దానిని తీసివేసి ఆ వచ్చే డబ్బుతో మన కార్మికులను, ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను, గ్రామ ఉద్యోగులను సంతృప్తిపరచే పద్ధతులలో మీరుదానిని చేయటం అవసరమని చెబుతున్నాను. మన ఎడ్మినిస్ట్రేషన్‌లో

ఉన్న వేస్టేజిని మనం దృష్టిలో పెట్టుకోవాలి. చాలా దారుణమైన విషయాలు ఉన్నవి. ఇక్క ఎర్రం పల్లి అనే గ్రామ పంచాయితీ ఉన్నటువంటి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఊర చెరువుకు 5 వేల రూ॥ ఇస్తే, 4,300 రు॥కు బిల్స్ ఇచ్చారు. దానిని తరువాత తనిఖీ చేస్తే, 869 రు॥ల వర్క్ అక్కడ జరిగింది. రామిడి చెరువులో 10 వేల రు॥ ఇస్తే, 4041 రు॥లకు బిల్లులు ఇచ్చారు. జరిగినపనికి తరువాత అజ్మాయిషీ చేసి దానిని తనిఖీ చేస్తే, అక్కడ 1134 రు॥పని మాత్రమే జరిగినట్లు తెలిసింది. ఎర్రచెరువులో 6230 రు॥ ఇస్తే, 3393 రు॥లకు బిల్స్ ఇచ్చారు. దానిని తనిఖీ చేస్తే 714 రు॥ వర్క్ తేలింది. అలా 3 వేలరు॥ వర్క్ ఇస్తే, 2,764 రు॥ డబ్బు ఇస్తే 170 రు॥ పని అక్కడ జరిగిందట. కొత్తచెరువులో 1300 రు॥లకు పనియిస్తే 1100 రూ॥లకు 180రు॥ల పనిమాత్రమే జరిగిందట.

Mr. Speaker :—The Chief Minister may not be able to answer all these things now.

Sri V. Srikrishna :—He can note them down and furnish the information later.

Mr. Speaker :—Later on you may send notice under Rule 74. I shall ask the concerned Minister to make a full statement. As it is he may not be able to tell you.

శ్రీ వి. శ్రీకృష్ణ :— R. D. Os, కలెక్టర్లు, వాళ్ళు యిచ్చిన reports మీద చెపుతున్నాను, ఇలాంటివన్నీ సరిచేసి economy wastage లేకుండా చూసి, చాల వరకు adjust చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయి. మన ప్రణాళికలుకూడ జయప్రదం చేసుకోడానికి పద్ధతులు ఉన్నాయి. Law and order. చాల విషయాలు వస్తున్నాయి అనుకోండి. కేసులో ఉన్న విషయాలలోకి పోను. వరంగల్ జిల్లాలో చంద్రగుండ గ్రామంలో కొంపలు తగులబెట్టి, భీతావహంతో జనం పారిపోతే, ఎక్కడో నీళ్ళకోసం జనం అంతాపోతే అక్కడ ఉన్నటువంటి ఏడేళ్ళ కుఱ్ఱవాడిని మంటలలో తగలబెట్టారు. నేను పేర్లు ఎవరు—ఏమి చెప్పను. ఇంకోచోట Elections అయిన తరవాత దారులు యివ్వకుండా అడ్డం కొడుతున్నారు. D. S. P దగ్గరకు వెళ్ళి చెపితే యిక్కడ కమ్యూనిస్టు పార్టీ అయినా ఉండాలి, లేక నేను అయినా ఉండాలి. నేను ఉన్నంత కాలం మీకు రక్షణలేదు అని బాహాటంగా చెప్పాడు. ఇవన్నీ ఐ.జి. గారి నోటీసుకు వచ్చినాయి. ఇలాంటి వాటి విషయంలో శ్రద్ధ వహించాలి. పత్రికలలో ఉన్నది. మాలకొండారెడ్డిగారు నిన్న కౌన్సిల్ లో చెప్పిన విషయాలు కొన్ని ఉన్నాయి. Corruption fight చేస్తాము, corruption ను మేము ఎదుర్కొంటాము అని అన్నప్పుడు, ఆయన చాల కాలంనుంచి యిక్కడి I. G. గారి మీద కొన్ని charges పెట్టినట్లు ఉన్నది. ఇంకా మంత్రులమీద పెట్టినట్లు centre కు పంపించారు అని ఉన్నది. వారి దగ్గరనుంచి ఉత్తరాలువచ్చినాయి, మేము State Governmentకు refer చేస్తున్నాము అని జనవరిలో వచ్చినాయి. కాని యిప్పటివరకు ఎందుకు చర్య తీసుకోలేదు అని ఒక ప్రశ్న వేశారు. మేము పత్రికలలో చూస్తున్నాము. ఇలాంటి వాటిలో దీర్ఘకాలం లేకుండా మా దృష్టికి తీసుకరండి. మేము వెంటనే చర్య తీసుకుంటాము అని ముఖ్యమంత్రిగారు చెపుతూ ఉంటారు. ఆయన

threatened చేస్తున్నాడట ఉత్తరాలు వ్రాస్తూ, నన్ను పిలిచి harass చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని భయంకూడ ఆయన వ్యక్తం చేస్తున్నప్పుడు, యిలాంటివి ప్రభుత్వం వెంటనే పరిశీలించి వాటిమీద తగిన చర్యలు తీసుకోవాలి. వారికి సంతృప్తి కలిగే పద్ధతులలో వాటి enquiry పెట్టాలి. డిటెన్యూలను వెంటనే విడుదల చేయండి. Emergency లో arrest చేశారు. Emergency ఈనాడు లేదు. Emergency powers ఈ నాడు ఉంచుకోనక్కరలేదు. 25 వేల మందిని వాళ్ళ హక్కుల కోసం పోట్లాడే కార్మికులను యితరులనుకూడ Emergency క్రింద D. I. R. క్రింద కేసులుపెట్టే పని చేస్తున్నారు. దొంగమార్కెట్‌లో అమ్మే వాళ్ళను, దేశంయొక్క ఆర్థిక విధానాన్ని తలక్రిందులు చేసేవాళ్ళమీద, ఎంత మందిమీద కేసులు పెట్టారు? ఈ powers ప్రజలు తమ హక్కులకోసం పోరాడే టటువంటి సందర్భాలలో ప్రయోగం అవుతున్నాయి. ప్రజానాయకులమీద ప్రయోగం అవుతున్నాయి. ఎవరైనా సరే అట్లాంటి వాళ్ళను విచారణలేకుండా arrest చేసిన వాళ్ళను విడుదలచేసి ఎవరు దేశంయొక్క ఆర్థిక పురోగతికి, మన దేశానికి నష్టం కలిగిస్తున్నారో వాళ్ళమీద ప్రయోగించడం అవసరం. ఉపయోగ పడుతుందని చెప్తూ నేను యింతటితో శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం (వుయ్యూరు) :— వుయ్యూరు sugar factory కి ఎరువులు యిచ్చారు అన్నారు. 20 వేల ఎకరాల చెరకు వేస్తే sugar factory ద్వారా ఎరువులు supply చేయాలనే ఒక order ఉన్నది దానిప్రకారంగా రైతులకు ఎరువులు supply చేయకూడదా? 400 టన్నులు యిచ్చారు. గవర్నమెంటు మెంబరుగారు దానిని mention చేశారు. అవి యివ్వకూడదేమో, శెలవు యివ్వమని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు గవర్నరుగారి ప్రసంగంపైన విమర్శలు చేసినారు. అభినందనలు చెప్పినారు. ఇంకా మన economy లో ఉండే లోట్లను గురించికూడ చెప్పినారు. రాష్ట్రంలో కొన్ని కార్యక్రమాలను మనం జయప్రదంగా సాగించుకోడానికి ప్రయత్నంచేసినాము. దానిని గురించి అభినందనలు తెలిపినందుకు గౌరవసభ్యులకు ప్రత్యేకంగా నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను. ఇంకా కొన్ని విషయాలగురించి వారివారి పార్టీలయొక్క, policies గురించి, పార్టీయొక్క దృక్పథాలను గురించి సహజంగా మాట్లాడినారు. ఏమి ఉన్నప్పటికీ మనం ఉన్నటువంటి పరిస్థితులను అవగాహన చేసుకోవాలి. Society యొక్క పరిస్థితులనుకూడ తెలుసుకోవాలి. మనం ఏర్పరచుకొన్నటువంటి policies ను గాని programmes ను గాని దాని కనుగుణ్యంగానే రూపొందించుకోవాలి. చాలమంది సభ్యులు ఈ గవర్నగారి అడ్రస్‌లో 'అది లేదు' 'యిది లేదు' అంటూ చెప్పినారు. అవన్నీకూడ చెపితే యిది administration report అంటారు. చెపితే ఒక చావు, చెప్పకపోతే ఇంకొకచావు. అందుకని కొన్ని విషయాలపైన Governer's Address లో చెప్పపోవడం తటస్థించింది. మొత్తం administration గురించి అన్ని విషయాలు దానిలో కూర్చడం సాధ్యపడదు. Food policy గురించి మీకు తెలుసు. పోయిన సంవత్సరం మనం ఎంతగానో తంటాలుపడినాము. States Zones ఉండాలనేది మన గౌరవసభ్యుల అందరియొక్క అభిప్రాయం. ఇది

అంత సులభంగా మనం చెప్పినంతమాత్రాన సాధ్యపడేటటువంటిది కాదు. National level లో Chief Ministers' conference అనుకోండి, యింకో conference అనుకోండి—ఏదైనా చర్చకు వచ్చినప్పుడు ఏవైతే రాష్ట్రాలు deficit ఉన్నాయో—అందులో ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, కేరళ, రాజస్థాన్ చాల వున్నాయి deficit States ఎక్కువ ఉన్న సంగతి మీకు తెలియక పోలేదు. ఈ State zones ను నిలుపుకోవాలనే ప్రయత్నానికి బ్రహ్మాండమైన కృషి ప్రయత్నం జరగవలసివస్తున్నది. ప్రతిసారికూడ. మన రాష్ట్రంతోపాటు యింకా కొన్ని ఉన్నాయి. మధ్య ప్రదేశ్, పంజాబ్, ఒరిస్సా యిటువంటివి ఉన్నాయి. వీటన్నిటికీకూడ ప్రత్యేకించి States zones ఉండాలని పట్టుదల పట్టడం జరిగింది. పోయిన సంవత్సరానికి State zones ఒక policy గా పెట్టుకున్నారు. State Zones policy లేకపోతే surplus States కూడ చాల ప్రమాదకరమైన పరిస్థితులు వస్తాయని మీకు తెలియకపోలేదు. 4 రాష్ట్రాలు కలుపుకొని food zone చేసినాము. మిత్రులు చెప్పినట్లు 66, 67 check posts పెట్టినాము. కొన్ని flying squads పెట్టినాము. అన్నీ పెట్టి యిన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కొంత substantial గానే ప్రక్కన ఉన్న మద్రాసు రాష్ట్రానికి, బెంగుళూరు రాష్ట్రానికి, మహారాష్ట్రానికి పోతున్నాయనేటటువంటి సంగతి నిర్వివాదం. కేవలం ఉద్యోగులను ముఖ్యపెట్టో, లేక తృణమో, పణమో పెట్టి పోనడమో అనేది కొంతవుండవచ్చును లేదని నేను అనను. మన రాష్ట్రంలో కూడా, బోర్డరు ఏరియాస్‌లో ఒక గ్రామం అటూ, ఒక గ్రామం యిటూ వున్నప్పుడు అనేక విధాలైన కన్వేయన్స్ ద్వారా కొంత పోతున్న సంగతి మీకు తెలుసు. ఇదే యిట్లా వుంటే, యింక సదరన్ జోన్ అని నేషన్ మొత్తంమీద ఫ్రీ జోన్‌గా చేస్తే యింక పరిస్థితి ఎలావుంటుందో ఆలోచించండి. రైతులకు నాలుగయిదు రూపాయలు ఎక్కువ దొరికితే దొరకవచ్చునేమోగాని ధాన్యమేమీ యిక్కడ వుండదు అని గమనించాలి. అందుకనే యీ స్టేట్ జోన్ వుండితీరాలని మనం అంటున్నాం. దేవునిదయవలన, ఎన్ని భేదాభిప్రాయాలు వున్నప్పటికి, చీఫ్ మినిస్టర్సుతో కూడిన కమిటీ మెయిన్ కమిటీకి స్టేట్ జోన్సు రిటెన్ చేయాలని సిఫార్సు చేయడం జరిగింది. ఇది చాలా సంతోషకరమైన విషయమని మనవిచేస్తున్నాను. నేను ఇంతకుముందు చెప్పినట్లుగా, దేశంలో అహార ధాన్యాలకొరత కొంత వుండవచ్చు; కాని అసలు ప్రొడక్షన్ కొరతకంటే-పంపకంలో కొంత దేశంమొత్తంమీద లోపం ఉండడంవలన మనకు కొంతఅధివిపరీతంగా అపుపడుతున్నది—నేను యిప్పుడు ఆ స్టాటిస్టిక్స్ యిచ్చి బాధపెట్టదలచుకోలేదు. మనదేశం మొత్తం మీద సుమారు 385 లక్షల టన్నుల రైస్ ఉత్పత్తి అయింది. 112 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తి అయింది 255 టన్నులు యితర సీరియల్స్ ఉత్పత్తి అయినవి. ఇందులో పన్నెండున్నరపర్సెంట్ సీడుకు, తరుగులకు తీసివేసినప్పటికి, నికరం—ఏ ధాన్యం అయినప్పటికి—660 లక్షల టన్నులు వుండితీరాలి. 45 కోట్ల ప్రజలకు యిది పంచినట్లయితే 14 ఔన్సులకు ఎవరికి తక్కువ రావడానికి వీలులేదు; లెక్కలప్రకారంగా మనం చూపినట్లయితే, మన డిస్ట్రిబ్యూషన్‌లో వుండే లోట్లవలన యిది సక్రమంగా ప్రతి ఒక్కరికి 14 ఔన్సులు వస్తుందని మనం చెప్పుకోడానికి అవకాశంలేదు. తమకు తెలుసు—అక్కడ చాలా పలుకుబడిగల రాష్ట్రాలు నేషను అంతా ఒకే జోనుగా వుండాలని, కన్యాకుమారినుండి కాశ్మీర్ దాకా ఒకే జోను వుండాలని ఫ్రీ మూమెంటువుండాలని, ఏ రకమైన నిర్బంధం

వుండకూడదని ఒక గట్టివాదం వున్నదనే సంగతి మీరు మరచిపోకూడదు. ఈ సమయంలో కొంత మన పరిస్థితి చూసుకుని, మనకు యిబ్బందిలేకుండా చూసుకోవాలనుకున్నప్పుడు, మిగులుగావున్న ప్రాంతాలు కాస్త జాగ్రత్త పరచుకోవాలని, ఇబ్బంది లేకుండా చూసుకోవాలనుకున్నప్పుడు యీ స్టేట్ జోన్ అనేది తాత్కాలికంగా తీసుకున్న నిర్ణయం అనుకోండి—బహుశా రేపుకూడా ఒప్పుకుంటారనే ఆశ నాకువున్నది. ఈసందర్భంలోనే ధరలు కొంచెం పెరుగుతున్న సంగతి మీకు తెలుసు. ఇది ఎందువలనజరుగుతున్నది? హోర్డింగ్ వుండడం లేకపోవడం అట్లావుండనివ్వండి. కొంత ప్రెషర్ పాకెట్స్ వున్నవి. బొంబె సిటీని తీసుకోండి రైస్ గనుక యిస్తే ఏ ధర అయినాసరే తీసుకుపోవడానికి సిద్ధంగా వున్నారు. అలాగే చాలా పట్టణాలువున్నాయి. అందువలన స్టాట్యుటరీ రేషనింగు ద్వారా దీనిని కొంతవరకు కోర్డన్ ఆఫ్ చేయవచ్చునని, తద్వారా కొంత ధరలను తగ్గించడానికి యెంత అవకాశముంటుందని అనుకోనడం జరిగింది. ఈ రకంగా తాత్కాలికమైన సిఫార్సు చేయడం జరిగింది. దేశంమొత్తంమీద ప్రభుత్వమే అంతా స్వాధీనం చేసుకుని పంచవచ్చునని చెప్పవచ్చును. సిద్ధాంతరీత్యా అది బాగానే కనబడుతుంది కూడా. నేనూ అయిదునిమిషాల్లో లెక్కలు తీసుకుని ప్లాన్‌ను వర్కవుట్ చేయగలను. కాని, ఆచరణరీత్యా అది ఎంతవరకు సాధ్యమో ఆలోచించండి. దేశంలోవున్న జనాభాప్రకారం, ప్రొడక్షన్‌తో భాగిస్తే చాలా సులభంగానే చెప్పవచ్చు. కాని, ఆచరణలోయిది సాధ్యమా; మనమెదుర్కొంటున్న పరిస్థితులదృష్ట్యా యీ విషయాన్ని ఆలోచించవలసి వున్నది. మొనాపలీ పర్చేజస్ విషయంలో అవి కమ్యూనిస్టులు చెప్పడమేగాదు, కొంత మంది కాంగ్రెసు వాదుల్లో కూడా ఆ అభిప్రాయం వుండవచ్చు, లేదని చెప్పడం లేదు. థియరీగా యిది ఆకర్షణీయంగానే కనబడుతుంది. నేను కూడా ప్లీడ్ చేయగలను. కాని, ఆచరణలో యిది ఎంతవరకు అసలు జరుగుతుందనేది గమనించండి. ఎన్నిలక్షలమంది రైతులనుండి, ఎన్నిరకాలైన ధాన్యాన్ని సేకరించాలి—ఒక్క పాడి విషయంలోనే—దీనికెంత ఆర్గనైజేషన్ కావాలి; మిల్లింగ్ కెపాసిటీ ఎంత వుండాలి; ఇందులో అవినీతికరమైన పరిస్థితులను ఎట్లా ఎదుర్కోవాలి అనేది మనం ఆలోచించాలి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌నే తీసుకోండి. ఇక్కడ పాడీ ఎన్ని లక్షల టన్నులు వుంటుందో, దానినేవిధంగా సేకరించాలో; దానికెంత ఆర్గనైజేషన్ కావాల్లో ఆలోచించండి. డిస్ట్రిబ్యూషన్ ఏవిధంగా చేయాలో ఆలోచించండి. ఇది అనుకున్నంత సులభం కాదు. ఊరికే మాటలు చెప్పడం సులభమే. సిద్ధాంతరీత్యా ఆకర్షణీయంగా కనబడవచ్చు. ఆచరణలోకి వచ్చేటప్పటికి చాలా బాధలు వున్నాయి. నేను యీ సందర్భంలో ఒక్క విషయం మనవిజేస్తాను. మన యన్. జి. ఓస్ వున్నారు. ఫైనాన్స్‌మినిస్టర్ గారు, యింకా మా కాబినెట్ అంతా కూడా, వారు బాధపడుతున్నారు మనం ఏదో ఒక నిర్ణీతమైన ధరకు యీ సరుకులు, రైస్, పల్సెస్ యింకా మూడునాలుగు కమోడిటీస్ డిస్ట్రిక్టుహెడ్ క్వార్టర్సులోగాని, తాలూకా హెడ్ క్వార్టర్సులోగాని, బ్లాక్ హెడ్ క్వార్టర్సులోగాని ఎక్కడికయినాసరే సప్లయ్ చేస్తాం, మీరు డిస్ట్రిబ్యూట్ చేసుకోండి, ఆ బాధ్యత

మా[త్రం మాపై పెట్టవద్దు' అని అంటే అందుకు మా[త్రం ఎవరూ తయారుగాలేరు. అందువలన, యీ పంపకం విధానంలో ఏటువంటి సాంకేతిక బాధకాలు వున్నవో గమనించాలి. స్టాట్యుటరీ రేషనింగ్ అనుకున్నాం. ముందు రోజుల్లో ఏమి జరుగుతున్నదో నేను చెప్పలేను; యీ అబ్జార్బింగ్ పాకెట్స్, [డెఫిసిట్ పాకెట్స్, మనీ సర్క్యులేషన్ బాగావున్న [ప్రాంతాలనుండి వచ్చే పరిస్థితిని కోర్డన్ ఆఫ్ చేయడం కోసం యీ పద్ధతి అనుకున్నాం. అయితే యిదివరకు మనకు అనుభవంలో కొన్ని పరిస్థితులు వున్నాయి. 1949–50, 52 సంవత్సరాలలో వచ్చిన యిబ్బందులు, ఆ పరిస్థితులు మళ్లీ రావాలని శ్రీకృష్ణగారు కోరుతున్నారేమో నాకు తెలియదు. అయితే, నేను ఒకటి చెప్పగలను. ఆంధ్రరాష్ట్రం యీ ఫుడ్ డిస్ట్రిబ్యూషన్‌లో మెరుగ్గా వున్నదనే సంగతిని నిస్సందేహంగా చెప్పవచ్చును. అక్కడక్కడా కొరత కొంత వచ్చి వుండవచ్చును. నేనూ ఒప్పుకుంటున్నాను. లేదు అనడంలేదు. కాని, పరిస్థితులు కొంత సంతృప్తికరంగా వున్నవని అనడంలో నేను ఏమీ అతిగా చెప్పడంలేదని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలోమనకు కొంత నిలవలు వున్నవి. ఇదివరకు లక్ష టన్నులపై చిల్లర పెట్టుకున్నాం. కొంత పూర్తి అయినప్పటికి, యీ రోజున 70, 80 వేల టన్నులవరకు మనవద్ద వున్నవి. ఇంకా కొద్ది రోజుల్లో కేంద్ర [ప్రభుత్వానికి యిచ్చింది గాక, యింకా కొంత వస్తుంది.

కేంద్ర [ప్రభుత్వానికి యిచ్చినవి కాక 5 లక్షల పై చిల్లర వుంది. ఇక్కడ చెప్పుకుంటే కష్టంగా వుంటుంది కాని అసలు ఆంధ్రరాష్ట్రం మాకు సప్లయిచేయడం లేదనే నిందలు కూడ పత్రికలలో చూస్తున్నాము, నిందలుకూడ మనం భరించవలసి వుంటోంది. ఈనాడు పాలసీలో హావ్స్ అండ్ హావ్ నాట్స్ క్రింద వచ్చింది. హావ్ నాట్స్ ఎక్కువ అయిపోయారు. [ప్రతిసారి ఈ హావ్స్‌పైన అనుకున్న [ప్రకారం సప్లయి చేయడం లేదని నిందలు వేస్తున్నారు. అవి సహేతుకం కాదనుకోండి. అప్పుడప్పుడు కొంచెం స్మాల్ డిస్టార్షన్స్ వస్తూ వుంటాయి, ఇన్ని వేల టన్నులు మేము యిస్తామంటే యివ్వలేకపోవచ్చు. మన లోపం కొంతవుంటే వుండవచ్చుకాని ముఖ్యంగా రైల్ ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీస్ [ప్రొవైడ్ చేయకుండా వుండడం వల్ల అటువంటివి జరగవచ్చు. హోల్ సేల్ [ప్రైస్ ఇండెక్స్, రిటెయిల్ [ప్రైస్ ఇండెక్స్ మనవి [ప్రక్క రాష్ట్రాలవి పోల్చి చూచుకుంటే— హోల్ సెల్ పైనగాని, రిటెయిల్ [ప్రైస్ పైనగాని పర్ క్వింటాల్ 2 రూపాయలు తేడా వుంది. రూలింగ్ [ప్రైస్ నేను మనవిచేస్తున్నాను కంట్రోలు [ప్రైస్ అట్లావుంచి— రెండు రూపాయలకంటె ఎక్కువ వ్యత్యాసం లేదు. బెంగళూరుకు వెళ్ళిచూస్తే 7–8 రూపాయల దగ్గరనుంచి పదిరూపాయల వరకు, మదరాసులో 20–25 రూపాయల వరకు డిఫరెన్స్ వుంది. ఇది కంట్రోలు [ప్రైసుకూ రూలింగ్ [ప్రైసుకూ— అంటే మార్కెటులో దొరికేది. ఇవి నేను వేసిన అంకెలుకావు, సెంట్రల్ గవర్నమెంటువారు యిచ్చే లెక్కలే నేను చెబుతున్నాను, పొజిషన్ మనది [బ్రహ్మాండగా వుంది, ఏమీ యిబ్బంది లేదని నేను చెప్పడం లేదు. అనేకమైన యిబ్బందులు వస్తున్నాయి. అనేక డిస్టార్షన్స్ వస్తున్నాయి. ఎంట్రెంచ్డ్ ఇన్ ది ట్రేడ్— వారుచేసే [ప్రయత్నాలు వారుచేస్తుంటారు, వాటిని ఎదుర్కొవలసిన పరిస్థితులు వస్తున్నాయి. శ్రీకృష్ణగారు

చెప్పినట్లు ప్రయివేటు ట్రేడ్ లేకుండాచేస్తే అది వేరు విషయం. సిద్ధాంతరీత్యా సమర్థించవచ్చు. ఆచరణరీత్యా యిబ్బందులు పడవచ్చు. ఏమైనా, అది వేరు విషయం. కాబట్టి, ఉన్నటువంటి పరిస్థితులను అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. తరువాత, కేసులు పెట్టడం లేదు అన్నారు. మేము కంట్రోల్ ఆర్డరు క్రింద లాంచ్ చేసిన ప్రాసిక్యూషన్స్ 2209. అందులో 1048 కేసులలో కన్విక్షన్స్‌కూడ జరిగాయి. ఎంత శిక్ష వేశారనేది వేరు. 2 నెలలనుంచి— 500 రూపాయల జుర్మానా నుంచి 20 రూపాయిల జుర్మానా వరకు వేశారు. నేను యిప్పుడు ఎవరినీ నిందించడంలేదు— కోర్టులనుగాని, ఇంకొకరినిగాని. అనేక సందర్భాలలో కేసుపెట్టితే 5 రూపాయలు యిచ్చి పొమ్మన్నవారు లేక పోలేదు. అరెస్ట్ చేయడం గురించి 185 మందిని అరెస్ట్‌చేసి జైలులో వేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— గుంటూరులో కేసులుపెట్టినవి త్రవ్వేడు, మానెడు అమ్మినవారిసేగాని పెద్దవారిని ముట్టుకోలేదుకదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అట్లా అని వారంటారు. ఫాక్ట్స్ ఎట్లావున్నా, ఫిగర్స్ ఎట్లావున్నా వారివాదం మాత్రం ఒక్కటే. ఒక చిన్న కుర్రవాడు పిస్టన్‌గురించి తెలుసుకున్నాడట. పరీక్షలలో పేపరులలో ఏమివున్నా సరే అతనికి తెలిసిన పిస్టనుగురించే "let me tell you something about the piston" అని అదే వ్రాశేవాడట........

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారుకూడ ఎంత డెవలప్ అయినా అక్కడే వున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మంచిదే, సంతోషం. ప్రభుత్వం పట్టుకున్నా కాని లీనియంట్‌గా పోవాలనికాదు. అరెస్టుచేసి కేసులు పెట్టుతున్నాము. మనదేశంలో ఎంత పనిష్‌మెంట్ యివ్వాలో ఏమిటో? It is a matter for the Court. It is not for Government.

శ్రీ పిల్లమర్రి వెంకటేశ్వర్లు :— చిత్తూరులో పోలీసువారు లారీలు సీజ్‌చేసి కేసులు పెట్టితే జిల్లా కలెక్టరు విత్‌డ్రాచేశారు కోర్టులోంచి అది ఎందువల్ల జరిగింది ? జిల్లా కలెక్టరుమీద యాక్షను తీసుకున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అడగండి చెబుతాను. కాని ఇట్లా ఎందుకు? ప్రశ్న వెయవచ్చు, 74 క్రింద అడగవచ్చు. ఫైలుతెప్పించి చెబుతాను. అంతేగాని శ్రీకాకుళంలోనో, గన్నవరంలోనో ఏదో జరిగిందంటే ఎట్లా ? All right, let him put a question I will answer it. What is there? It is a very small point. తరువాత. క్రిందటి సంవత్సరం మంచి సంవత్సరం అనుకున్నాము. ఈ సంవత్సరం సీజనల్ కండిషన్స్ అంత బాగాలేవని తెలుస్తోంది. లేట్ ప్లాంటేషన్ మాత్రమేకాదు— అస్యూర్డ్ సప్లయ్‌వున్న గోదావరి, కృష్ణా మున్నగు ప్రాంతాలలోకూడ లేట్ ప్లాంటేషనే. అంతేకాదు అనంతపురంవంటి ప్రాంతాలలో వర్షాలు సరిగా లేని ప్రాంతాలుకూడా వున్నాయి. మూలిగే నక్కమీద తాటికాయ పడిందన్నట్లు ఫర్టిలైజర్స్ షార్టేజ్ ఒకటి వచ్చిపడింది. ఏమి చేయమంటారునన్ను ? నేనేకాదు ప్రతి రాష్ట్రం నుంచి కూడా ఫర్టిలైజర్స్ కోసం గొడవపెట్టిని ముఖ్యమంత్రిగాని ఆహార మంత్రిగాని లేవేలేరు. మనదేశంలో 3.5 లక్షల టన్నుల నైట్రోజన్ ప్రొడ్యూస్ చేస్తున్నాము, మూడులక్షల చిల్లర టన్నులు ఇంపోర్టుచేసుకోవాలి.

ప్రజంట్ సీడ్స్‌మిట్ కావాలంటే, దానికి సారెప్ ఎక్స్చేంజ్ స్ట్రాటజీ రావడం, ఇతర యిబ్బందులు కలగడం వల్ల యింపోర్టు సరిగా లేకపోయింది. సెంట్రలు గవర్నమెంటువారు ఉన్నదాంట్లో కొంతవరకు యిచ్చారు. ఇప్పటికి 81 వేల టన్నులు మాత్రమే యిచ్చారు. నేను ఫుడ్ మినిస్టరుగారితో మాట్లాడాను. ఫుడ్ సెక్రటరీ శివరామన్‌గారు, జాయింట్ సెక్రటరీ — మన ఆఫీసరు — ఐ. జె. నాయుడుగారు కలిసి మాట్లాడారు. సాధ్యమైనంతవరకు చేస్తున్నాము అన్నారు. కాని క్రితం సంవత్సరం వున్నంత సప్లయి యీ సంవత్సరం వుండదు. అది అసాధ్యం. కాని, ఇన్ ది బెస్ట్ మానర్ పాసిబుల్ యీ సంవత్సరం వున్నదాంట్లో మీకు ఎక్కువ సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. కాబట్టి, ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చూడవలసి వుంటుందని మనవిచేస్తున్నాను. శ్రీకృష్ణగారు ఇందాక ఒక విషయం చెప్పారు. చిన్నవిషయమేగాని—పల్సెస్ ఎవరో స్టోర్ చేశారు. ఇంకొక చోటకు పంపించారు అన్నారు. పల్సెస్‌కు ఇండియాలో ఫ్రీ మూవ్‌మెంటువున్నది. Pulses have free movement in India. Coarse grains are free; any man can buy any where and send it to any place. They are free. Therefore, Government or any body cannot do any think. No check post can do anything. They have free movement. శ్రీకృష్ణగారు చెప్పినది జరిగితే జరిగిందేమో కాని కందులకే ఆగతి జరిగితే రేపొద్దున్న ఫ్రీ మూవ్‌మెంట్ ఆఫ్ రైస్ అని పెట్టితే ఏమి జరుగుతుంది? As you know, the per capita income in Andhra Pradesh is very lowas compared with other States. మనకు పెద్ద పర్చేజింగ్ పవర్ లేదు. ధాన్యమంతా కొని నిలువచేసే శక్తి లేదు. అది మీకు తెలియనిదికాదు. ఫ్రీ జోన్ వున్నప్పుడు కేరళకు ఎంత ధాన్యం మూవ్ కాలేదు? ఈనాడు దొంగతనంగా మదరాసుకు, బెంగుళూరుకు, మహారాష్ట్రకు ఎంత మూవ్ అవుతోంది? ఒకనాడు బలరామిరెడ్డిగారు సమాధానం చెబుతున్నారు. నిజామాబాద్ వెడితే క్రితం సంవత్సరం 2 లక్షల 50 వేల క్వింటల్స్ ఒక పర్టిక్యులర్ మార్కెటులోకి వస్తే యీ సంవత్సరం సుమారు 30 వేల క్వింటల్స్‌కంటె ఎక్కువ మార్కెటులోకి రాలేదు. అయితే, మిగతా సరుకంతా ఎక్కడకు పోయినట్లు? కొంత మన రాష్ట్రంలోకే వచ్చి వుండవచ్చు కాని, ప్రక్కకు పోతున్నట్లేకదా. మన రాష్ట్రంనుంచి బయటకు పోతున్నదనే భయం లేకపోతే మన రాష్ట్రంలో రెస్ట్రిక్షన్స్ పెట్టుకోవలసిన అవసరంకూడాలేదు. నిజామాబాద్ రైస్ హైదరాబాదుగుండా, మహబూబ్‌నగర్‌గుండా మదరాసుకు పోయిన సంఘటనలు మాకు తెలుసు. అందుకనే మహబూబ్‌నగర్ రోడ్డున మరొక చెక్‌పోస్ట్ పెట్టుకోవలసివచ్చింది. మనం ఒప్పుకున్నది బైటకుపోయి మిగిలినది పోకపోతే మన జిల్లాలలో restriction ఉండవలసిన అవసరం లేదు. తమకు తెలుసు—మేము మొదట announce చేసినపుడు Central Zone ను ఒక pocket గా పెట్టుకోవాలని, మిగిలింది ఒకటిగా పెట్టుకోవాలని అనుకున్నాము. ఈ అనుభవంవల్ల smuggling వల్ల అనేకమైన restrictions అక్కడక్కడ పెట్టుకోవలసి వచ్చింది. కేంద్రప్రభుత్వం వారికి మనం ఎంతఅయితే ఇస్తామో అందులో bulk of it. కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి రావాలి. నిజామాబాదునుంచి కాని, గుంటూరునుంచి

కాని, నెల్లూరునుంచికాని రావచ్చును. కాని the bulk of it — రెండు లక్షల టన్నులు కావాలంటే పశ్చిమ గోదావరినుంచి రావాలి; ఒక లక్ష టన్నులు కావాలంటే కృష్ణాజిల్లానుంచి రావాలి, లేకపోతే East గోదావరినుంచి రావాలి. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. Steel Plant విషయంలో మీకు తెలుసు — చాలా సంతోషం. Anglo-American Consortium వారు చూచి కావలిసిన power, water, site, educational facilities, transport facilities అన్నీ సమగ్రంగా ఆలోచించి వారు సిఫార్సు చేశారు. నేను ఈ సందర్భంలో సహాయపడిన స్పెషల్ ఆఫీసర్ గారికి, కలెక్టరుగారికి, ఇతర ఉద్యోగులకు ధన్యవాదాలు చెప్పవలసి ఉంది. మనకు ఉన్నది default గా పోకుండా, exaggeration లేదు, మన పరిస్థితులలో ఇది ఇట్లా ఉన్నది, అని సమగ్రంగా వారి దృష్టికి తెచ్చి కావాలన్నపుడు site వద్దకు తీసుకువెళ్ళి చూపించి వారిని convince చేసినందుకు నిజంగా ధన్యవాదాలు చెప్పాలి. They deserve that praise. ప్రజలందరు support చేస్తున్నారనేదినిస్సందేహమైన మాట. Legislative is a reflection of the people. దానికి వ్యతిరేకంగా చెప్పినవారు లేరు. గట్టిగా మనకు Steel Plant on meri s of the case as well as to cure the imblances కావాలని అన్నారు, సంతోషం. ఆ రిపోర్టు అధికారరీత్యా మాకు ఇవ్వలేదు అనుకోండి. They made out a very clinching case. Sir. రిపోర్టు వచ్చినపుడు, మా చేతికి వస్తే మీ అందరికి మనవిచేస్తాను. మాలాంటి financial agercies ముందుకు రావడానికి చాలా అనుగుణంగా ఉంటుంది, export విషయంలోకాని import విషయంలోకాని finished product బైటకు పంపడానికికాని qualifications ఉన్నాయని వారు చెప్పి మంచి రిపోర్టు వ్రాసారు. సరే ఇది కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవాలి. సెక్రటరీలు వగైరాలు చూస్తున్నారు. చూడనివ్వండి; ఇబ్బంది లేదు. So far as the location is concerned, విశాఖపట్నం కాదని హోస్పేటకాని మరొకచోటుకాని అనడానికి అసాధ్యం అని నేను అనుకుంటున్నాను. Merits of the case మీద Consortium వారు సిఫార్సు చేసిన తరువాత, అనేకమైన కారణాలు ఉన్న తరువాత, రాష్ట్రానికి అన్యాయం జరగనివ్వకుండా ఉండడానికి ఈ శాఖ అధిపతిగా సంజీవరెడ్డిగారు అక్కడ ఉన్న తరువాత అటువంటిది జరుగుతుందని నేను అనుకోను, అటువంటిదేదైనా లోలోపల ఎక్కడైనా జరిగితే మనం ప్రతిఘటించాలి. After all life is a struggle, either for an individual, or for a State or for the entire country. ఏదో కళ్లు మూసుకుని ఊరుకుంటామని కాదు. మెలుకువతో ఉండవలసినదే, ఎక్కడెక్కడ ఇటువంటివి వస్తున్నాయో ఎదుర్కోవలసిందే, న్యాయం జయించవలసిందే, It is a continuons stuggle, Sir. మీరు చెప్పినదానికంటెకూడా ప్రమాదం కలుగుతుందేమో అని నామనస్సులో పదే పదే ఒకటి వస్తున్నది, అది ఏమంటే ప్లాన్ size తగ్గించాలనేది. It is a very dangerous thing. I want this Assembly to shout in one voice that the Plan cannot be cut. రూ. 22500 కోట్లను రూ. 21000 కోట్లగా మారిస్తే, the axe is likely to fall on power and industry. ఏ సెక్టరులో అయితే ఆంధ్ర ప్రదేశ్ చాలా deficit గా ఉందో ఆ industry and power sector లోనే తగ్గుతుంది, రేపు ప్రొద్దుట అంటారు-అగ్రికల్చరు తగ్గడానికి లేదు; ఎక్కువగా ఉత్పత్తి కావాలి.

We are already short of production. అవి తగ్గడానికి లేదు. Social Services మూడవ ప్లాన్‌లో suffer అయినవి కాబట్టి తగ్గడానికి లేదు. ఇంక మిగిలేవి ఇవే, ఏ సందర్భంలోనైనా ప్లాన్ 2250 కోట్లకు దేశంలో అమలు పరచాలన్నప్పుడు- it requires some sacrifices by the people. There is no doubt about it. నిన్న విశ్వనాథంగారు మాట్లాడుతూ additional taxation సందిగ్ధంగా ఉందని చెప్పారు, సందిగ్ధం ఏమీలేదు, కొంతవరకు additional taxation తీసుకోవలసిందే. We cannot escape from it. అయితే ఏ సెక్టరులో వేసుకోవాలనేది ఆలోచించవలసిన విషయం, కేంద్రప్రభుత్వం చేయవలసిందే; అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేయవలసిందే, But how do you get the plan of this size? If we do not get the plan of this size, what will happen especially from the point of view of the Andhra Pradesh ? I want the Hon'ble Members to consider. నేను ఏమైనా సరే, రేపుకూడా Prime Minister గారిని meet అయినప్పుడుకాని మరొకప్పుడుకాని, I do not want the Plan to be cut. As we have to make-sacrifices we have got to fight, అంతేతప్ప ఏమాత్రం దానిలో కొంత lukewarm attitude కాని కొంత మంది చెప్పినట్లు, holiday కాని పనికిరాదు, ఏమిటి holiday? There is no point in a holiday. If the plan stops once, it stops once for all. నిన్న విశ్వనాథంగారు చెప్పారు. ఈ రోజు శ్రీ కృష్ణగారు చెప్పారు, అనేక మంది స్నేహితులు చెప్పారు. Implementation సరిగ్గా చూచుకోవలసిందే, That is necessary. Implementation సరిగా లేకుండా ఇంతడబ్బు ఖర్చుచేసేటప్పుడు inflationary tendencies పెరుగుతాయనడంలో అనుమానించవలసిన అవసరంలేదు. ఏ సెక్షనులోనైనా implementation, ఎంత benifits వస్తాయనుకున్నామో అంతా full benifits వచ్చేటట్లు చూడవలసిందే, నేను ఏమీ claim చేయడంలేదు. ఈ రాష్ట్రం implementation లో 100 % బాగా ఉందని అనుకోడంలేదు, కొంతవరకు మెరుగ్గా ఉందని మనవి చేస్తున్నాను. అంతా perfect అనడంలేదు, It is dependent on the attitude of the lakhs of people—apart from people, generally lakhs of our employees, our Officers and so many others. Implementation సరిగ్గా ఉండడానికి మనపూర్తి effort కావలసిందే, అయితే ఇందులో పొరపాటు ఉన్నది. కాబట్టి ఇంక plan చేయలేము అనుకోడం—that will be cowardice. After all, Sir, what we do in the next 10 years is a most crucial thing for Indian economy. ఆ విధమైన apprehension నా మనస్సులో ఉంది. నేను మీ కందరికి వ్యక్తపరుస్తున్నాను. దీనిని మనం ప్రతిఘటించాలి, ఏ source నుంచి వచ్చినా ఎక్కడకో తీసుకువెళ్ళడం సాధ్యపడుతుందని అనుకోను, ప్రయత్నంఉంటే దానిని నిరోధించవలసిందే, struggle చేయవలసిందే, succeed కావలసిందే, ఇటువంటి circuitious method రావడం మంచిదికాదని, దానిని ప్రధానంగా చూసుకోవాలని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, దీని సందర్భంలో నే మెరీన్ డీసెల్ ఇంజన్ ఫాక్టరీ వగైరా వగైరా చెప్పారనుకోండి. They can be taken care of. I do not want to touch them during this discussion.

Sir, the next is about N.G.Os. నేను అనుకుంటున్నాను, నేను వాదంలోకి దిగదలచుకోలేదు. ఏదో వాదించినటువంటి స్నేహితులు అన్ని పక్షాలనుంచి నాకంటె తెలివిగలవారని నేను ఒప్పుకొంటాను. కాని, హృదయము వాళ్లకంటె

నాకు ఎక్కువ ఉందని మనవి చేస్తున్నాను. నేను అందుకని వారు చెప్పినటు వంటి ఆర్గ్యుమెంట్సును మళ్ళా ప్లీడరులాగ ఇంకొక ఆర్గ్యుమెంటు చెప్పి దానిలో ఉన్న బలాన్ని గాని న్యాయాన్నిగాని నేను తగ్గించదలచుకోలేదు. సానుభూతి ఉన్నది. నిరూపించినాము. సానుభూతి ఉందని, ఇప్పటికీ ఉంది అని నా ఒక్కడితరఫున మా అందరి సభ్యులతరఫున మొత్తం శాసనసభ్యుల తరఫున కూడా మనవిచేస్తున్నాను. ఏమీ తక్కువ చేయలేదు. ఫైనాన్సుమినిస్టరుగారు మాట్లాడుతూ 1958 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరానికి 22 కోట్ల రూపాయలు అదనంగా మనం యిచ్చినామని చెప్పిన లెక్కలు చూస్తున్నాం. ఊరికే ఉపన్యాసములు చెబితే అయ్యేదికాదు. కొన్ని accounts లోనే ఉన్నటువంటివి from 1953 to 1965, Sir. అంటే కొన్ని రాష్ట్రాలవారు ఎవరూ ఇవ్వలేదనినేను మనవి చేయడంలేదు. From 1958 to 1965 up to the latest date, the yearly increaseis more than 22 crores per year. సాధారణంగా గౌరవసభ్యులు చెబుతూ ఉంటారు. మీరు ప్లానులో taxation వేసినారు. మూడవప్లానులో taxation 46 కోట్లు అని. మొత్తం ప్లాను పీరియడుకి, అయిదు సంవత్సరాలకి, సంవత్సరానికి కాదు. సెకెండు ప్లానును ఘనంగా చేసినారను కుంటున్నాము, అది 36, 37 crores కంటె మించలేదు. అంతా 84 crores కంటె మించలేదు. గత పది సంవత్సరాలలో వేసిన పన్నులో దానికి తగిన ఆదాయము.

శ్రీ వి. శ్రీకృష్ణ:—1958 నుంచి 1965 వరకు yearly increase Rs. 22 crores అన్నారు. Details యిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—టైములేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అది ఏమిటో వివరాలు చెప్పండి.

Sri K. Brahmananda Reddy :—1958 Revision of scales of pay to Government employees. 4.03 crores; Revision of scales of pay to certain other employees not covered by th Pay Committee is 3.50 crores. Merger of D.A. with scales in the revision of salaries to Village Officers is 80 lakhs. Increase in D.A. from 1-4-64—1 crore 84 lakhs ; Compensatory Allowance for those working at Taluk headquarters—9 lakhs. Two-man Committee recommendations. 37 lakhs. Merger with basic pay and grant of additional D.A. from 1-4-65-1 crore 84 lakhs. Additional D.A. from 1-10-1964—2.69 crores. Increase in D.A. from 1-7-65 —6.8 crores.

Sri V. Sri Krishna :—It is the total but not the yearly increase.

Sri K. Brahmananda Reddy :—What does this mean ?

Sri Pillalamarri Venkateswarlu :—For all these eight years 22 crores is the increase.

Sri K. Brahmananda Reddy :—That is what I am telling.

శ్రీ వి. శ్రీకృష్ణ :—Yearly అంటే 6 × 20 = 120 కావాలి.

Sri K. Brahmananda Reddy :—What is this. He is confusing Sir, పన్ని yearly increase. 1958 నుంచి 1965 వరకు మనం చేసిన దాని యొక్క

ఫలితం ఏమిటంటే, ఈ రోజున సంవత్సరానికి 22 కోట్ల రూపాయలు అదనం. అదే నేను మనవిచేశాను. కాబట్టి మనకు ఇంకో విషయంకూడా ఉంది, అధ్యక్షా.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—Chief Minister గారు క్లియరుగా 1957 తో పోల్చి కొన్ని figures ఈ రోజుతో compare చేసి చెబుతున్నారు. 1957 లో pay చేసినటువంటి దానిని ఈ రోజున వచ్చినటువంటి figure కి పోల్చి చెబుతున్నారు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—అదేనండి. 1958 లో మన pay packet...

శ్రీ వి. శ్రీకృష్ణ:—"Percentage of the total pay to the administrative expenses" పెరిగిందా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—అవి వేరే figures ఉన్నాయి. ఫైనాన్సు మినిస్టరుగారు తరువాత చెబుతారు; అడగండి. This is the pay from 1958. ఎంతయితే total గా యిస్తున్నటువంటిది ఉందో ఈ రోజున ఉండే difference చూస్తే 22 కోట్లు అదనం ప్రతి సంవత్సరానికి. కాబట్టి.....

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మేము చూసిన లెక్కలు ప్రకారంగా Establishment అన్నదానికి 19 కోట్ల రూపాయలున్నా — ఆఫీసర్సుకి establishment కి కలిపి 5 కోట్ల రూపాయల చిల్లర బడ్జెటులో యిచ్చిన అంకెలున్నాయి. వాటికి వీటికి ఎక్కడా coordination లేదు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:— అధ్యక్షా, దీనికి నేను మనవిచేశాను. So many times from 1958 onwards we have done some thing. ఈ increases దానివల్ల వచ్చినవి. అంతా ఏమయినప్పటికీ, అధ్యక్షా. నేను మనవిచేసేది...

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—మొత్తం ఎన్ని లక్షల employees కి రు. 22 కోట్లు పెరిగిందో చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—మూడు లక్షల పైచిల్లర.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—కాదు, మూడు లక్షలు కాదు. N.G.Os village officers, contingent establishment, local boards యివన్ని కలిపితే దాదాపు 7–8 లక్షలవుతుంది.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—అవి వారి లెక్కలు, ప్రభుత్వం దగ్గరకంటె మంచి లెక్కలు వారిదగ్గర ఉంటాయి. ఏమిచేస్తాం ? దురదృష్టం అది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—కాదు, 3,58,000 N.G.Os ఉన్నారు. ఒక లక్ష వారున్నారు. లక్షన్నర village officers ఉన్నారు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—అది కూడా చెబుతున్నాను. Let not the hon. Member unnecessarily interupt. He has no information. I do not want to enter into argumentations నాకు తెలుసు. His is half information, mine is full information.

Sri Pillamarri Venkateshwarlu:—Please give it.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Whatever it is— మనకు కొన్ని పరిస్థితులున్నాయి. మీరు బడ్జెటు ప్రసంగం చూసినారు. తరువాత వచ్చినటువంటివి కూడా చూసినారు, వీటన్నిటిని మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఏమయినప్పటికీ నేను మనవిచేసేది Finance Commission కి అన్నీ చెప్పినాము. ఎంత అవుతుంది మన మదరాసు, మైసూరు సెంట్రల్ గవర్నమెంటు ఎంప్లాయీస్‌తో పాటు మేము యివ్వాలి, ఇవ్వవలసి వచ్చినప్పుడు ఎంత భారం, ఇంత భారం వచ్చినప్పుడు రివిన్యూ అక్కౌంటులో deficit వస్తుంది, ఇది మీరు make up చేయవలసిన బాధ్యత ఉందనే వాదన చెప్పినాము. ఉత్తరాలు వ్రాసినాము. Finance Commission Chairman గారికి వ్రాసినాము నిన్న ఢిల్లీ వెళ్ళినప్పుడు చైర్మనుగారితో మాట్లాడాను, శక్రటరీతో మాట్లాడాను. ఏమయినప్పటికి నేను మనవిచేసేది-there are some limiting factors in Andhra Pradesh, అనేటటువంటిది నేను plain గా చెబుతున్నాను. ఏమి ఉన్నా, అధ్యక్షా, నేను యితర కారణాలలోకి పోను. కొంతమంది ఆ సభలోగాని ఈ సభలోగాని చెప్పిన కారణాలలోకి పోకుండా—Finance Commission's Report is likely to be received by the Central Government by about 14th or 15th August at the latest and the Central Government will take a decision soon thereof. Then Sir, it is time for us to consider afresh.

రైల్వే జోను గురించి చెప్పినారు. వచ్చింది అనుకోండి. దానిని truncated zone అనడం నాకేమీ యిష్టంలేదు. ఏమి truncated zone ఆంధ్ర రాష్ట్ర సరిహద్దులతో సరిపోయే zone కావాలంటారా? ఏమిటి ఆ దృష్టి? అట్లా పెట్టడం వల్ల నష్టపోతున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అట్లా వారు పెట్టలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అట్లా పెట్టకపోతే కోపంగావుంది! For instance హుబ్లీ జోను ఉంది. హుబ్లీ ఆంధ్ర రాష్ట్రంలో ఉందా? షోలాపూర్ వుంది. షోలాపూర్ ఆంధ్ర రాష్ట్రంలో వుందా? It is not that వారు operational needs ను బట్టి పెట్టుకున్నారు. All right. మనం అనుకుంటున్నాము గుంతకల్ అయినా ఉండాలని. All right. Let the zone come. Let it start functioning. Let us get it. Let us try for it. అంతే తప్ప ప్రతిసారీ ఏదో truncated zone, ఇంకో జోను అంటే ఏమి ప్రయోజనం లేదు. It does not cut ice with anybody. On the other hand, the reason why this has been delayed probably is because of the feeling that we always wanted 'Andhra zone', 'Andhra zone'. It is not a question of Andhra region. We are in one country. Operational needs ను బట్టి కావాలనుకున్నాం; వచ్చితీరాలి. దేవుని దయవల్ల వచ్చింది. Inner secret చెప్పాలంటే షోలాపూర్ మహారాష్ట్ర Western Division లో ఉండాలని బొంబాయివారు ఎంత pressure తీసుకు వచ్చారో వారికి తెలుసును. "Sholapur must be in western zone, it

cannot go to south central zone" అని పార్లమెంటు సభ్యులదగ్గరనుంచి— అంటే let us take it in a different light—వచ్చినది, ఇంకా కావాలని కోరుతున్నాము. That is a different matter. Truncated zone అనుకొనడము మంచిది కాదు. కొత్త రైల్వే లైనులు ఎక్కువగా press చేయలేదు. ఉపయోగములేదు. కార్యము సాధించుకోవాలంటే ఊరికే 50 చెబితే చేస్తాములే అంటారు. అది ఏమీ ప్రయోజనములేని మాట. మనము 50 చెబితే మైసూరువారు 60 చెబుతారు. అధికారమంతా మద్రాసువారి చేతులలో వుంది. వారు 70 చెబుతారు. అందుకని అట్లా ప్రయోజనంలేదు. నేను, P.W.D. మంత్రిగారు, ఇంకా స్నేహితులను ఏమి press చేయాలని ఆలోచించుకొని ఒంగోలునుంచి హైదరాబాదు కావాలని అన్నాము. I must congratulate Mr. Patil for catching the point immediately ఒంగోలు నుంచి హైదరాబాదు వయా బెజవాడ రావడానికి, ఒంగోలు నుంచి హైదరాబాదు direct route అయితే more than 80, 90 miles difference వుంది—even 100 మైళ్లు. అదే కాదు. The additional reason and weighty reason is we are going to have more than 20 lakhs or 25 lakhs of acres under irrigation. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కానివ్వండి, మైనరు ఇర్రిగేషన్ స్కీములు రానివ్వండి, all the food grains have got to be moved out. Then he felt attracted. Investigate చేయించమని, సర్వే చేయించమని అన్నారు. బైలడిల్లా—కొత్తగూడెం ఇదివరకే ఒప్పుకొన్నారు. సర్వే చేస్తున్నారు. It must go upto Kovvur అని చెప్పాము. Iron ore తీసుకొనిపోవడానికే కాదు. రేపు జపానుతో 4 మిలియను టన్నులు కాదు, ఇంకొక మిలియను టన్నులు యిస్తామన్నప్పటికి— there need not be any difficulty either for the Steel plant or for export of ore whichever you may consider necessary. అందుకని ఈ రెండు press చేశాము. ఇక్కడనుంచి మద్రాసుకు రైలు కావాలన్నాము. ఇవన్నీ చిన్నవి అనుకోండి. They will come in due course. They have got to come. నాగార్జునసాగర్ ప్రాజక్టు తమకు తెలుసు. కేంద్ర ఆర్థికమంత్రిగారు ఇక్కడకు వచ్చారు; మన ఉద్యోగులను, ఇంజనీర్లను పిలిచారు. charts చూశారు, progress చూశారు. Canals progress అంతా verify చేసి తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఫస్టుస్టేజి 1966 జూన్ నాటికి పూర్తి కావాలన్నారు. నాగార్జునసాగర్ కి ఎన్నికోట్లు రూపాయలిస్తే ఎన్నిలక్షల ఎకరాలకు నీరు 1966 జూన్ నాటికి ఇవ్వవచ్చు అని అడిగారు. వారు రావడమే కాకుండా వారి అధికారులు, ఇంజనీర్లు, C.W.P.C. వారు వచ్చారు. నాగార్జునసాగర్ పోయి లెక్కలువేశారు. రు 4 కోట్లు అదనముగా తుంగభద్ర హైలెవెల్ కెనాలుకు, 13 కోట్లు నాగార్జునసాగర్ కి ఇచ్చేటట్లు వుంటే అక్కడ లక్ష ఎకరాలు constant drought affected area లో, ఇక్కడ 5.06 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని చెప్పాము. ఆవిధంగా పోయిన సంవత్సరము ఇచ్చారు. రు. 125 లక్షలు తుంగభద్ర హైలెవెల్ కెనాలుకు, రు. 4 కోట్లు నాగార్జునసాగర్ ప్రాజక్టుకు ఇచ్చారు. ఈ సంవత్సరము పేచీలోపడినది. ఇంతవరకు మాకు ఉత్తర్వులు రాలేదు. ఉత్తరాలు వ్రాశాము, పోయాము. మొన్నకూడ పైనాన్సు మినిష్టరుగారు

